తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

27-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 54 పేజీలు: 10+4 వెల: 6.50






బుధవారం న్యూఢిల్లీలో లివర్‌హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్రమంత్రి నడ్డా

# భద్రాచలంలో కూలిపడిన ఐదంతస్తుల భవనం

## ఆరుగురు కార్మికులు గల్లంతు!

## మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు

## శిథిలాలను తొలగిస్తున్న 'రెస్క్యూ'టీం

## నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం

**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగేసేందుకు ముస్తాబవుతున్న వేళ రాష్ట్ర ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడేలా పెనువిషాదం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ... బుధవారం దేవస్థానానికి కూతవేటు దూరంలో గల సూపర్ బజార్ వద్ద గల నెహ్రూ ప్రెస్ రోడ్డులో శ్రీవిజయకనకదుర్గా భవాని దేవస్థానం-భద్రాద్రి భవాని, శ్రీశ్రీశ్రీపతి నేషనల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీపతి శ్రీనివాస్ అనే వ్యక్తి తన భార్య అయిన శ్రీనివాసం శ్రీరామ స్వాతి పేరు మీద నిర్మిస్తున్న 5 అంతస్తుల భవనం ఒక్కసారిగా కూలీంది. భవనం నిర్మాణంలో సుమారు ఆరుగురు వర్కర్‌లు పనిచేస్తున్నట్లు, భవనం కూలీన అనంతరం అరగంట వరకు వారి ఆర్థానాధాలు వినపడినట్లు చుట్టుపక్కల వారు పేర్కొన్నారు.కాగా విషయం దావాళంలా పాకడంతో సంఘటన స్థలానికి భద్రాద్రి వాసులు గుమి కూడారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, ఆర్డీవో దామోదర్‌రావు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని శిథిలాల్లో ఇరుకునే వారిని బయటకు తీయడానికి శ్రమించారు. రంగంలోకి సింగరేణి రిస్క్యూటీంలను దింపి సహాయక చర్యలను ముమ్మరం చేశారు. పడిశాల ఉపేందర్, చల్లా కామేష్ అనే ఇద్దరు మేస్త్రీలు ఉదయం నిర్మాణం కొరకు పనిచేయడానికి వచ్చారని, వారి ఫోన్‌లు పనిచేయడం లేదని, బహుషా శిథిలాల్లో ఇరుక్కుపోయుంటారని కుటుంబ సభ్యుల రోధించారు. అదేవిధంగా పలు ప్రజా,ఆదివాసీ సంఘాల నాయకులు ఒక్కసారిగా భగ్గుమ న్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని అనుసరించి జీ+2 భవనాలు నిర్మించడానికి మాత్రమే అనుమతి ఉందని, కానీ అక్రమంగా ట్రస్ట్‌పేరుతో నిర్మాణం చేస్తున్నా .. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించారని, ఈ విషయం పక్కన పెడితే గత 35 యేండ్ల క్రితం నిర్మించిన ఇండ్లుపై 9-9 అంగుళాల పిల్లర్‌తో, 5 స్లాబ్‌లు పోసి నాసిరకంగా నిర్మాణం చేపడుతున్నారని అనేకసార్లు ఫిర్యాదులు చేసిన నామమాత్రపు నోటీసులు ఇచ్చారు కానీ పూర్తి స్థాయిలో ఆపడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని, వెంటనే వారిని పోస్టుల నుంచి తీసేసి జైలుకు పంపాలని, అక్రమ నిర్మాణం చేయిస్తున్న యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరసన సెగలు రేగాయి. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని శిథిలాలను తొలగించి, ఇరుక్కున్న వారిని బయటకు తీయడానికి సహకరించాలని కోరడంతో నిరసనను విరమించారు. కాగా శిథిలాలను తొలగిస్తున్న క్రమంలో ఆర్థానాలు వినిపించడంతో అధికారులు వెంటనే ఆక్సిజన్‌ను పంపించారు. స్వరంలా తవ్వి క్షతగాత్రులను బయటకు తీసేందుకు నిమగ్నమయ్యారు.



నిర్మాణంలో భవనం (ఫైల్)



కూలిన భవనం

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల:** భద్రాచలం పట్టణంలో చోటుచేసుకుంటున్న సంఘటనపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి ఘటనకు గల కారణాలను ఆరా తీశారు. శిథిలాల కింద ఇరుకున్న వారిని త్వరిత గతిన బయటకు తీసి అత్యవసర వైద్యసేవలు అందించాలని, ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి దర్యాప్తు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశించారు.

# జిల్లాల సమగ్రాభివృద్ధి లక్ష్యం

>> విధంగా అవకాశం కల్పించేందుకై ప్రతి గృహానికి బ్రాడ్‌బ్యాండ్ నెట్వర్క్ సౌకర్యాన్ని కల్పించాలిటెంపుల్ టూరిజనికి విస్తృత స్థాయిలో ఈ జోన్ లో అవకాశం వుంది, ఈ జోన్ లో టెంపుల్ టూరిజం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి.

**తలసరి ఆదాయంలో విశాఖ ఫస్ట్.. శ్రీకాకుళం లాస్ట్:** రాష్ట్రంలో అన్ని జిల్లాల తలసరిఆదాయం పెంచాలన్నారు.ఒక నిర్దిష్ట లక్ష్యం పెట్టుకుని సంకల్పిస్తే ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రతి అంశంలోను సమగ్ర అవగాహనతో దృష్టి పెడితే జిల్లాలను ఆర్థికంగా పరిపుష్టం చేసుకోవచ్చునన్నారు. ఆదాయంలో విశాఖ జిల్లాలో రాష్ట్రంలోనే తొలి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. రాష్ట్ర సగటు కన్నా విశాఖ ఎక్కువ తలసరి ఆదాయం సాధిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. విశాఖ తర్వాత అనకాపల్లి, అల్లూరి జిల్లాలు నిలుస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా తలసరి ఆదాయంలో బాగా వెనకబడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.వీఎంఆర్డీఏలో రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌వచ్చే ఏడాదిలోగా నియోజకవర్గానికి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిచంద్రబాబు కలెక్టర్లకు సూచించారు. లక్షమంది పారిశ్రామికవేత్తలు,వన్ ఫ్యామిలివన్ ఎంటర్ ప్రెన్యూర్ అనే ఉద్దేశాలతో ప్రభుత్వంపనిచేస్తోందని సీఎం వెల్లడించారు.

**విశాఖలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్:** విశాఖలో ఏర్పాటు చేయనున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఇందుకోసం వీఎంఆర్డీఏ భవనాలను సిద్ధం చేసినట్లు విశాఖ జిల్లా కలెక్టర్ చెప్పడంతో వచ్చేనెలలో ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విశాఖ నగరానికి కావాల్సి న కూరగాయలు అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి పంపేలా కలెక్టర్లు ప్రణాళిక రచించాలని సీఎం సూచించారు. అదేవిధంగా అల్లూరి జిల్లాలో ఆదివాసీలకు సమస్యగా మారిన ఆధార్ కార్డులను త్వరలో పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లక్ష మంది గిరిజనులు, 35 వేల మంది పిల్లలకు ఆధార్ కార్డులు లేని విషయాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు వెంటనే వారికి ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృద్ధి ప్రణాళికల పై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నాము పేదరికి నిర్మూలనకు సంపదను సృష్టించే టూరిజం తదితర అంశాలకే భవిష్యత్తు అంతా ప్రధాన్యత నిస్తుందని, నేను చెప్పేదంతా జిల్లా కలెక్టర్లు అందరూ అర్థం చేస్తుకుని క్షేత్ర స్థాయిలో రియల్ టైమ్ లో అమలు పరిస్తే మంచి ఫలితాలు ఉంటాయి. మన రాష్ట్రంలో ఐదు జోన్ లు ఉన్నాయి. జోన్1 లో విశాఖపట్నం, జోన్2 లో రాజమండ్రి, జోన్3 లో రాజదాని అమరావతి, జోన్4 లో తిరుపతి మరియు జోన్ 5లో అనంతపురం పవర్ హబ్ లుగా ఉన్నాయి. ఆ పవర్ హబ్ల ఆధారంగా ఆయా జోన్లలోని అన్ని జిల్లాలను అభివృద్ధి పర్చే విధంగా జిల్లా కలెక్టర్లు జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు పరిస్తే రాష్ట్ర భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుంది.ప్రతి జోన్కు ఒక సీనియర్ అధికారిని ఇన్ చార్జిగా ఉంచాము, ప్రతి జిల్లాకు ఇన్ చార్జి మంత్రి కూడా ఉన్నాడు. వీరందరూ కలిసి ఆయన జిల్లాలను, ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధ పర్చాలో సమగ్రంగా చర్చించి క్షేత్ర స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.గ్రామాల్లోని వాస్తవ విషయాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే విధంగా మరియు గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని వాటిని రియల్ టైమ్ లో పరిష్కరించేందుకై వచ్చే మాసం నుండి సీనియర్ అధికారులు అంతా గ్రామాల్లో మూడు నాలుగు రోజులు వ్యటించాలని నేడు ప్రకటించనున్నాము.

ఉమ్మడి జిల్లాలలోని అధికారులతో సంబంధం లేకుండా కొత్త జిల్లాలో జిల్లా అధికార్లకు పూర్తి స్థాయిలో పవర్స్ డెలిగేట్ చేయండి. ఆయా జిల్లాలోని అధికారులు స్వేచ్ఛగా వారి విధులను నిర్వహించుకునే అవకాశం కల్పించండి.ఇది సంబంధించిన ఆదేశాలను హెచ్ ఓ డి లు రెండు రోజుల్లో జారీ చేయాలి .కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు చేపట్టాలి. పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలి. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ లోను ప్రత్యేకించి కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లో కనీసం మూడు హోటల్స్ ఉండేలా చూడాలన్నారు.

**ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం:** రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఉండేలా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి కుటుంబానికి రెండు లేదా మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్దేశించామన్ని దీన్ని సాధించే దిశగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన డేటా అందుబాటులో ఉందని, ఒక కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని జిల్లా కలెక్టర్లు నిజంగా ఇల్లు, ఇంటి స్థలం లేని కుటుంబాలు ఏవి అనేవి గుర్తించి నిజమైన అర్హులకు ఇంటి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఎవ్వరికీ కూడా ఇల్లు లేదనే సమస్యే లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇప్పటికే పురపాలక శాఖ పట్టణాల్లో ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీరు అందించే లక్ష్యాన్ని నిర్దేశించుకుందని, గ్రామాల్లో కూడా ఐదు దశల్లో ఈ కార్యక్రమం పూర్తి చేయాలని సంకల్పించామన్నారు. దీని కోసం రూ.55వేల కోట్లు అవసరమని అది సాధించేలాకూడా 64 ప్రాజెక్టులు రూపొందించామన్నారు. జిల్లాల్లో జరుగుతున్న అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించారు. అది ఎలాంటి ప్రాజెక్ట్ అయినా సరే అది పెండింగులో పడకుండా పూర్తి చేయాలన్నారు.

**ప్రతి ఇంటికీ ఇంటర్నెట్‌సదుపాయం:** రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఫైబర్‌నెట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతికుటుంబానికి కనెక్టివిటీ సదుపాయం ఉండేలా చూడాలన్నారు. ప్రతి గ్రామానికి పల్లెకు కూడా రహదారి సదుపాయం, కనెక్టివిటీ తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదని ఈ దిశగా అధికారులు దృష్టి సారించాలన్నారు. వడ్డెరలకు క్వారీలురాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గాలకు క్వారీలు ఇవ్వాలని సంకల్పించామని సీఎం తెలిపారు. అది వాళ్ల కుల వృత్తి కాబట్టి ఆ సామాజిక వర్గానికి క్వారీలు ఇస్తే వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించామని, అవి సక్రమంగా అమలవుతున్నాయో లేదో అధికారులు పర్యవేక్షించాలన్నారు. అలాగే మత్స్య కారులకు చెరువుల్లో చేపలు పెంచుకునే సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకుని వారి జీవన ప్రమాణాలు పెరిగేందుకు దోహదపడతామన్నారు. చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇచ్చామని అది వారికి ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మైనార్టీల సంక్షేమానికి కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. చేతివృత్తులు, హస్తకళలను ప్రోత్సహిస్తు న్నామన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 27-03-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి రా. 11.05
శతభిష రా. 12.33
వర్జ్యం ఉ. 9.06-10.34
దు.ఉ.10.19-11.08, 2) మ. 3.12-4.01
శుభసమయం : ఉ.7.45-8.15, సా.5.30-6.30
రాహుకాలం - మ. 1.30-3.00

### వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పనులలో విజయం సాధిస్తారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నూతన విద్యావకాశాలు పొందుతారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు. జీవితభాగస్వామి సలహాలు తీసుకోండి.

**సింహం:** పనులలో ఆటంకాలు ఎదురై నిదానంగా పూర్తి చేస్తారు. సోదరుల నుండి సాయం అందిస్తారు.

**కన్య :** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వివాదాలకు, తగాదాలకు దూరంగా వుండండి.

**తుల :** కుటుంబ సభ్యులతో తగాదాలు ఏర్పడిన పరిష్కరించుకుంటారు. తండ్రి నుండి ధనలాభం.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. శుభకార్యాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. సన్నిహితుల నుండి సాయం అందుకుంటారు.

**మీనం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 'దారి'తప్పిన బోటు 'షికారు'!

>> లేకుండా, టిటిడి ఉన్నతాధికారులు(టిటిడి ఇఒ,అదనపు ఇఒ)కు కూడా సమాచారం తెలియనీయకుండా ఏకంగా మంగళవారం మధ్యాహ్నం మూడు బోట్లను పాపవినాశనమ్ జలాశయంలోకి దించడం, ట్రయల్‌రన్‌లో బోటు నడిపిన వ్యక్తులు ఎవరనేది ఇప్పుడు సంచలనంగా మారింది. అటవీశాఖ సిబ్బందినా లేక పర్యాటకశాఖ సిబ్బందిని దించారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తిరుమల చరిత్రలోనే ఇంతవరకు కనీవినీ ఎరుగని రీతిలో పుణ్యక్షేత్రంలో తాగునీటి జలాశయమైన పాపవి నాశనమ్ డ్యామ్ విహార యాత్రగా మార్చడం వెనుక కథ నడిపిం చెవరనేది అటు టిటిడి వర్గాలు ఇటు రాజకీయపార్టీలు ప్రశ్నిస్తు న్నాయి. అస లు తిరుమలలో ఇలాంటి సంఘటన చోటుచేసుకోవడం పైగా మూడు బోట్లు డ్యామ్‌లోకి దింపి షికారు చేయడం టిటిడి ఇఒకుగానీ, అదనపు ఇఒకుగానీ, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ అధికా రులకుగానీ సమాచారం లేకపోవడం భద్రత డొల్లతనం తేటతెల్లం చేసింది. జలాశయం లోతు పూర్తిస్థాయి 697మీటర్ల నీటిమట్టంలో బోట్లు దింపి షికారుచేసి 35గంటలుపైగానే గడుస్తున్నా అటు టిటిడి పాలకమండలి పెద్దలుగానీ, టిటిడి ఉన్నతాధికారులుగానీ కనీసం నోరుమెదపకపోవడం వెనుక అనుమానాలు లేకపోలేదు. తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం మీదుగా ఈ బోట్లను భద్రత సిబ్బంది ఎలా అనుమతించారనేది భక్తుల్లో వినిపిస్తున్న విమర్శలు. భక్తులు తెలియకుండా అగ్గిపెట్టలు(మ్యాచ్‌బాక్స్),ప్లాస్టిక్ నీళ్ళసీసాలు, చివరకు ఆకువక్కసున్నం పెట్టుకుని ఉంటేనే లాగిపడేసే తనిఖీ కేంద్రం సిబ్బంది ఎవరి అనుమతితో బోట్లను కొండకు పంపారనేది సంచలనంగా మారింది. సిఎం చంద్రబాబు నాయుడే స్వయంగా తిరుమల పవిత్రతకు భంగం కలిగించబోమని, ఏడుకొండలు స్వామివారివేనని ప్రకటన చేసిన వారంరోజులకే ప్రభుత్వ అటవీశాఖ వన్యప్రాణి విభాగం అధికారి స్వయంగా నిర్ణయం తీసుకుని అత్యుత్సాహంతో టిటిడి నిబంధనలను బేఖాతర్ చేయడం పై చర్యలు తీసుకుంటారా?లేక సాధారణమేనని పరిగణించి చేతులు దులుపేసుకుంటారా అనేది శ్రీవారి భక్తుల్లో, టిటిడి ఉద్యోగుల్లో చర్చ మొదలైంది.

**ట్రయల్‌రన్‌పేరుతో షికారు...చట్టవ్యతిరేక కార్యకలాపాలంటూ హుషారు!:** తిరుమల హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం...ఇక్కడ గోవింద నామం తప్ప మరొకటి వినిపించకూడదని, ఆలయాలకు నిలయంగా ఉండటం తప్ప విహారయాత్రకాదనేది టిటిడి చరిత్ర చెబుతోంది. అలాంటిది ఏకంగా తిరుమలలోని పాపవినాశనమ్ మంచినీటి జలాశయంలో అటవీశాఖ వన్యప్రాణి విభాగం అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి బోట్లతో షికారు చేయడం పెద్ద దుమారం రేపుతోంది. ఏకంగా మూడు బోట్లను టిటిడి అధికారుల అనుమతిలేకుండానే దించి నడపడం ఒక ఎత్తయితే....బోటింగ్ ట్రయల్‌రన్ అంటూ ఉత్సాహం చూపారు. ఏకంగా రెండు గంటలపైగా మంగళవారం మధ్యాహ్నం షికారు చేశారు. బోట్లను నడిపిన వ్యక్తులెవరనేది ఇప్పుడు సంచలనంగా మారింది. తిరుమల చరిత్రలోనే ఇలాంటి ఘటనలు, విహార యాత్రలు జరగలేదని, తాగునీటిఅవసరాల జలాశయంలో టిటిడి ఉన్నతాధికారుల అనుమతిలేకుండానే జిల్లా అటవీఅధికారి వివేక్ తన ఇష్టానుసారంగా ఎలా బోట్లను తీసుకురాగలిగారనేది భక్తుల్లో వ్యక్తమవుతున్న ఆందోళన. ఆధ్యాత్మికక్షేత్రాన్ని విహారకేంద్రంగా మారుస్తారా అనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పుణ్యక్షేత్రం పవిత్రత కాపాడటానికి టిటిడి తొలినుండి అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. పైగా తిరుమలలోని గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార,పసుపుధార జలాశయాలు(డ్యామ్‌లు)టిటిడి ఆధీనంలోనే ఉన్నాయి.ఇక్కడ బయటి వ్యక్తులు ఎవరూ కూడా ప్రవేశించడానికి అనుమతిలేదు. భక్తులు ఈ జలాశయాలను సందర్శించాలన్నా టిటిడి అధికారుల, విజిలెన్స్ అధికారుల అనుమతి అవసరం. అలాంటిది పాపవినాశనమ్ తీర్థంను ప్రతిరోజూ భక్తులు సందర్శించి పుణ్యస్నానాలాచరిస్తున్నారు. మంచినీటి డ్యామ్‌ను అపవిత్రంచేసి, కలుషితం చేస్తారా? అనేది అటవీశాఖ అధికారులే సమాధానం చెప్పాలి. అసలు ఈ డ్యామ్‌లో బోటింగ్‌కు ఎవరు అనుమతినిచ్చారు?ఏకంగా ఉపముఖ్యమంత్రిచేత ప్రారంభిస్తామని వాగడం ఏమిటీ?!ఆ అటవీఅధికారి అత్యుత్సాహంపై టిటిడి ఉన్నతాధికారులు 24గంటలు గడుస్తున్నా ఎందుకు పోలీసు కేసు నమోదు చేయలేదు అనే ప్రశ్నలు అనుమానాలకు తావిస్తోంది.మీడియాద్వారా సమాచారం అందుకున్న టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి వాటర్ వర్క్స విభాగం అధికారులు, అటవీశాఖ సిపిఎఫ్ ఆగమేఘాలపై మంగళవారంరాత్రి సమాచారం తెప్పించారు.దీంతో ఒక్కసారిగా ప్రభుత్వ అటవీఅధికారుల గుండెల్లో గుబులు పట్టుకుంది. ఇప్పుడు బోట్లతో షికారు చేయడం ఎక్కడకు దారితీస్తుందనేది చూడాల్సిందే..

**-డ్యామ్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాలట!:** టిటిడి అధికారులకు తెలియకుండా,వారి అనుమతులు లేకుండా పాపవినాశనమ్ జలాశయంలో ఏకంగా మూడు బోట్లను దించి షికారు చేయడమే తప్పయితే,పైగా శేషాచలం బయోస్ఫియర్ రిజర్వులోని పాపవినాశనం డ్యామ్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ చేయడానికి పడవలను ఉపయోగించామని వన్యప్రాణి విభాగం జిల్లా అటవీఅధికారి పి.వివేక్ వివరణ ఇవ్వడం మరింత దుమారం రేపింది. అంతేగాక తనిఖీలకు వినియోగించిన సంబంధిత పడవలను మంగళవారం రాత్రి వెనక్కు తీసుకున్నామని తెలియజేయడం కొసమెరుపు.



బుధవారం విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ సిఎం జగన్

# ఇఫ్తార్ విందుకు హాజరైన మాజీ సిఎం వైఎస్ జగన్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో జరిగిన ఇఫ్తార్ విందుకు ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అంటూ ఉర్దూలో రంజాన్ ముందస్తు శుభాకాంక్షలుతెలుపుతూ జగన్ ఈ కార్యక్రమంలోకి అడుగుపెట్టారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. విజయవాడ ఎన్‌ఏసీ కల్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అంటూ ఉర్దూలో ముందస్తు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. అందరి ప్రార్ధనలు సఫలం కావాలని ఆకాంక్షించారు. అల్లాహ్ చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలని ఆయన కోరుకున్నారు. టోపీ, కండువా ధరించి నమాజ్ ఇక ముస్లిం సంప్రదాయం ప్రకారం టోపీ, పవిత్ర కండువా ధరించిన వైయస్ జగన్ ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేశారు. అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులతో పాటు పలువురు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# గుంటూరులో 'చిల్లీ కాంక్లేవ్'

## సెప్టెంబర్‌లో నిర్వహణ: కలెక్టర్ నాగలక్ష్మి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** వచ్చే సెప్టెంబరులో గుంటూరులో చిల్లీ కాంక్లేవ్ పేరిట ఒక పెద్ద సదస్సు నిర్వహించనున్నామని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆమె తమ జిల్లా ప్రగతికి సంబంధించి ప్రజెంటేషన్ ఇచ్చారు. గుంటూరులో మిర్చి సాగు విస్తారంగా చేస్తారని, ప్రస్తుతం జిల్లాలోని శీతల గోదాముల్లో 40 లక్షల బస్తాల మిర్చి ఉందన్నారు. ఎగుమతి మార్కెట్ ప్రస్తుతం ఆశాజనకంగా లేకపోవడంతో మంచి ధరల కోసం రైతులు తమ పంటను గోదాముల్లో భద్రపరచుకున్నారని తెలిపారు. గుంటూరు నగరంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం దీర్ఘకాలిక సమస్యగా ఉందని ఈ పథకం నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహకారం అవసరమన్నారు. గుంటూరు ఛానెల్ ను రూ. 625 కోట్లతో ఆధునికీకరించాలనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేశామని వెల్లడించారు. మల్లాయపాలెం, చిన్నకాకాని వద్ద ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయడానికి ఇప్పటికే బడ్జెట్ ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

# నిరంతరాయంగా ఊట నీరు పంపింగ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 26 ప్రభాతవార్త:** బుధవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సహాయక చర్యల పర్యవేక్షణ కొరకు నియమించబడిన ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి,(ఐఎఎస్) ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో జరిగిన ప్రమాదంలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకోగా, ఇద్దరి మృతదేహాలను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు, మిగిలిన ఆరుగురి కోసం సహాయక చర్యలను వేగవంతం చేయడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల సహాయక బృందాలు నిరంతరం పూర్తి స్థాయిలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు, 4 ఎస్కేవేటర్ లతో మట్టి తవ్వకాలు కొనసాగిస్తు, మట్టిని కన్వేయర్ బెల్టు ద్వారా బయటికి తరలిస్తున్నట్లు, మట్టి తవ్వకాలకు అడ్డుపడుతున్న టీబీఎం భాగాలను తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.

# ఎంపి మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఊరట



**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ పెదిరెడ్డి మిథున్‌రెడ్డికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది,మద్యం కేసులో ఏప్రిల్ 3 వరకు మిథున్‌రెడ్డిపై తొందరపాటు చర్యలు తీసుకో వద్దంటూ సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు తదుపరి విచారణ ఎల్లుండికి వాయిదా వేసింది.రాజంపేట ఎంపీ మిథన్‌రెడ్డి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆయనపై ఇప్పటికే సీఐడీ పలు ఆరోపణలు చేసింది.దీంతో ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టి ధర్మాసనం వచ్చే నెల 3 వరకు ఎంపీ మిథున్ రెడ్డిపై తొందరపాటు చర్యలు తీసుకోవ ద్దంటూ సిఐడికి ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఎల్లుండికి వాయిదా వేసింది.

# సిఎం చంద్రబాబుతో జపాన్ రాయబారి భేటీ

>> శ్రీ సిటీ సమీ పంలో ఒక ప్రత్యేక ఎస్ఎంఇ పార్క్‌ను స్థాపించడానికి ప్రఖ్యాత జపనీస్ డెవలపర్‌లతో సహకరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తోందని చంద్రబాబు వారికి వివరిం చారు. జపనీస్ పెట్టుబడులకు ఏపీ అందిస్తున్న సహకారం అందిస్తున్నందుకు జపాన్ రాయబారి కీచి ఓనో సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

# 'భోగాపురం'70 శాతం పూర్తి


>> పర్యాటకరంగంలోనూ జిల్లాలో ఆదాయం పెంచుతామన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గిరిజన విశ్వవిద్యాలయంలో జూన్ నెల నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని చెప్పారు.

# పోలీసు వ్యవస్థను నమ్మలేక పోతున్నాం

>> విలన్‌నూ అరెస్టు చేయాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది. జడ్జీలు కోర్టు హాల్లోనే ఉంటారు. వీధుల్లో పెట్టిన ప్రేమ్‌కుమార్ అనే వ్యక్తిని బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారనే సెక్షన్ చేర్చిన కర్నూలు మూడో పట్టణ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సెక్షన్ చేర్చి హాజరుపరిస్తే నిందితుణ్ని మేజిస్ట్రేట్ రిమాండ్‌కు పంపడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని పేర్కొంది. ఫిర్యాదు అందిన వెంటనే కర్నూలు నుంచి వచ్చి గుంటూరులో ఉన్న ప్రేమ్‌కుమార్‌ను తెల్లవారుజామున అదుపులోకి తీసుకోవడంపై కర్నూలు మూడో పట్టణ సీఐని నిలదీసింది. అవసరమైతే ఈ కేసు దర్యాప్తు బాధ్యతల నుంచి సీఐని తొలగించి మరొకరికి అప్పగిస్తామని తేల్చిచెప్పింది. కేసు రికార్డులను తమ ముందుంచాలని సీఐ, సంబంధిత మేజిస్ట్రేట్‌ను ఆదేశించింది. తాజా వివరాలతో కౌంటర్ వేయాలని సీఐడీని ఆదేశిస్తూ విచారణను ఏప్రిల్ 8కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్. రఘునందన్‌రావు, జస్టిస్ కె.మన్మథరావుతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. గుంటూరుకు చెందిన వైకాపా నేత కొరిటిపాటి ప్రేమ్‌కుమార్ గుంతలు పూడ్చాలంటే ఊరూరా టోల్‌గేట్ కట్టాల్సిందే అంటూ వాహనదారుల నుంచి కూటమి ప్రభుత్వం డబ్బు వసూలు చేస్తున్నట్లు ఓ వీడియోను సామాజిక మాధ్యమంలో పోస్టు చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ మంత్రి లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై కర్నూలు ఐటీడీపీ అధ్యక్షులు తిలక్ ఫిర్యాదుతో పోలీసులు ప్రేమ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. ప్రేమ్‌కుమార్‌ను పోలీసులు అక్రమంగా నిర్భంధించారంటూ ఆయన కుమారుడు అబినవ్ వేసిన హెబియస్ కార్పరస్ పిటిషన్‌పై ఇటీవల హైకోర్టు విచారణ జరిపింది. ధర్మాసనం ఆదేశాలతో కర్నూలు మూడో పట్టణ సీఐ మంగళవారం సీఐ కోర్టుకు హాజరయ్యారు.

# ఎసిబి వలలో అవినీతి చేప

**పార్వతీపురం (మన్యం జిల్లా) మార్చి 26 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయారు. అరవై వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మత్స్యశాఖాధికారి కార్యాలయంలో ఏసీబీ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో ఈ రైడ్‌జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం గ్రామానికి చెందిన కోట దుర్గ చేప పిల్లలసప్లై చేసే కాంట్రాక్టర్.మత్స్యశాఖ నుంచి ఇటీవల ఆమెకుఅరవై లక్షలరూపాయలు బిల్లు చేశారు. ఆ బిల్లు చేసినందుకు గాను అరవై లక్షల్లో ఒక పర్సెంట్ అంటే అరవై వేలు ఇవ్వాలని తిరుపతయ్య డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఈమేరకు ఏసీబీ అధికారులు బుధవారం కార్యాలయంపై దాడిచేసి లంచం తీసుకుంటుండగా తిరుపతయ్యను పట్టుకున్నారు. ఈమేరకు ఆయనపై కేసు నమోదు చేసి విశాఖపట్నం కోర్టుకు తరలిస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు. ఈ దాడిలో డీఎస్పీతో పాటు,ఏసీబీ సిఐలు మహేష్, భాస్కరరావు సిబ్బంది కూడా పాల్గొన్నారు.



ఎసిబికి చిక్కిన తిరుపతయ్య

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

27-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 54 పేజీలు: 10+4 వెల: 6.50

గుంటూరులో 'చిల్లీ కాంక్లేవ్'

2లో

ఎంపి మిథున్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

# జిల్లాల సమగ్రాభివృద్ధి లక్ష్యం

విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యాటక అభివృద్ధిపై దృష్టి

అనంతపురం, నంద్యాల, సత్యసాయి, కర్నూలు జిల్లాల్లో ఉద్యానపంటల అభివృద్ధి

తలసరి ఆదాయంలో విశాఖఫస్ట్, శ్రీకాకుళం లాస్ట్

రెండో రోజు కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు



బుధవారం జిల్లా కలెక్టర్ల రెండవరోజు సదస్సులో సీఎం చంద్రబాబు, మంత్రులు మనోహర్, అచ్చెన్నాయుడు, లోకేష్, సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర,, నారాయణ

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి జిల్లా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. బుధవారంరెండోరోజు కలెక్టర్ల సదస్సులో జోన్‌ల వారిగా అన్ని జిల్లాలపై సీఎం సమీక్షించారు. కలెక్టర్ల నుంచి 2025-26 యాక్షన్ ప్లాన్ ను సీఎం చంద్రబాబు తీసుకున్నారు.జ. జిల్లాస్థాయిలో పాలనపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా టూరిజం రంగంపై ఎక్కువ దృష్టి పెట్టాలని సీఎం కోరారు. ఉత్తరాంధ్రలో ముఖ్యంగా విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో పర్యటకాభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఉత్తరాంధ్రతోపాటు రాష్ట్రంలో కాస్మో పాలిటిన్ సిటీగా వృద్ధి చెందుతున్న విశాఖలో కనీసం ఐదు వేల హోటల్ గదులు అందుబాటులో ఉండాలని సీఎం సూచించారు. అదేవిధంగా అనకాపల్లి, అరకుప్రాంతాల్లో కూడా అధునాతన వసతులతో పర్యాటకులకు ఆతిథ్యం కల్పించాలని కలెక్టర్లకు నిర్దేశించారు.కొత్తగా ఏర్పడిన అనకాపల్లి, అల్లూరి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కలెక్టరేట్లతోపాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని తెలిపారు. పాత జిల్లా కేంద్రాలతో సమానంగా కొత్త జిల్లా కేంద్రాలు, జిల్లాలు అభివృద్ధి చెందాలని సీఎం సూచించారు. అల్లూరి జిల్లాను పూర్తిగా సేంద్రియ సేద్యం దిశగా ప్రోత్సహించాలని, విశాఖ, అనకాపల్లి జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేలా కలెక్టర్లు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలన్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లాకు భారీ పరిశ్రమలు వస్తున్నాయని, ఈ పరిశ్రమల్లో పనిచేసేవారికి వసతి సమస్య రాకుండా ఇళ్ల నిర్మాణాలను కూడా ప్రోత్సహించాలని సీఎం సూచించారు. ఉద్యానవన పంటల సాగు విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో మన రాష్ట్రం ఉంది. ప్రత్యేకించి జోన్ 5లోని అనంతపురం, నంద్యాల, శ్రీ సత్య సాయి, కర్నూలు మరియు వైఎస్ఆర్ కడప తదితర ఐదు జిల్లాల్లో ఉద్యాన పంటలను విస్తృత స్థాయిలో సాగు చేయడం జరుగుతున్నది.ఈ పంటల సాగు విషయంలో ప్రి హార్వెస్టింగ్ , హార్వెస్టింగ్, పోస్ట్ హార్వెస్టింగ్ లో ఉత్తమ విధానాలను అమల్లోకి తెచ్చే అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి.ఉద్యానవన ఉత్పత్తులకు తగిన ధరలు వచ్చేంతవరకు రైతులు నిలువ చేసుకునే విధంగా కోల్డ్ చైన్ లింకేజీ సౌకర్యాలను పెంచడమే కాకుండా మార్కెటింగ్ సౌకర్యాలను విస్తృత పరచాలిఈ జోన్‌లోని ఐదు జిల్లాల్లో పారిశ్రామిక అభివృద్ధికి కూడా ఎక్కువ అవకాశాలు ఉన్నాయి, ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది వర్క్ ఫ్రంహోం విధానం ద్వారా పనిచేసే

>>2



## పోలీసు వ్యవస్థను నమ్మలేక పోతున్నాం

హైకోర్టు ఘాటు వ్యాఖ్య

**విజయవాడ మార్చి 26 ప్రభాతవార్త ప్రతినిధి:** కేసుల నమోదు విషయంలో కొందరు పోలీసుల తీరుపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.పోలీసుల తీరుపై ఆగ్రహం కలుగుతున్నా నియంత్రించుకుంటున్నామంది. కొందరు పోలీసుల వ్యవహారశైలితో ఆ వ్యవస్థను నమ్మే పరిస్థితి లేకుండా పోతోందని ఘాటుగా వ్యాఖ్యానించింది. తప్పును కప్పిపుచ్చుకునేందుకు మరిన్ని తప్పులు చేస్తున్నారని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను నాటకీయంగా,వ్యంగ్యంగా విమర్శిస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టినవారిని అరెస్ట్‌చేసే పనైతే అలాంటివి చేసినప్రతి సినిమా హీరో,

>>2

## సిఎం చంద్రబాబుతో జపాన్ రాయబారి భేటీ

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జపాన్ రాయబారి కీచి ఓనో నేతృత్వంలోని ప్రతినిధి బృందం బేటీ అయింది. ఈ సమావేశంలో, ముఖ్యమంత్రి జపాన్‌తో రాష్ట్రానికి గతంలో ఉన్న సమర్ధవంతమైన సంబంధాల చరిత్రను ప్రస్తావించారు.జపాన్ సంస్థలనుంచి పెటుబడులకు అనుగుణంగా తమ ప్రభుత్వం అందించే సహకారాన్ని వివరించారు.జపాన్ పెట్టుబడుల ద్వారా శ్రీసిటీలో పారిశ్రామిక పెట్టుబడుల పట్ల వారికి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి పర్యావరణ వ్యవస్థ పరంగా జపనీస్ అందిస్తున్న సహకాకం ప్రాధాన్యతను సమావేశంలో ప్రస్తావించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చే పారిశ్రామీక వర్గాలను వారికి అర్థమయ్యే విధంగా ప్రజంటేషన్ చేశారు. సీఎంతో జపాన్ బృంద చర్చల్లో షిప్‌బిల్డింగ్, ఎలక్ట్రానిక్స్, కెమికల్స్, ఆటోమొబైల్స్, ఆటో కాంపోనెంట్స్ విద్య తదితరంశాలపై కీలక రంగాలపై కేంద్రీకరించారు.

>>2

తొలి ఉచిత గ్యాస్ సిలిండర్‌కు

## ఈ నెలాఖరు వరకే అవకాశం

మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** దీపం- 2.0పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్‌కు మార్చి 31 వరకే అవకాశం ఉందని ఆహారం పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇప్పటివరకు గ్యాస్ సిలెండరు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.ఆయన మీడియాకు విడుదల చేసిన సమాచారంలో ఈ విషయం స్పష్టం చేసారు.ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారుజ దీపం2.0పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు వరకే గడువు ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఈ సదుపాయం కోసం వెంటనే బుక్ చేసుకోవాలన్నారు ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ వివరించారు.ఏపీలో సూపర్ సిక్స్ హామీ కూటమి సర్కార్ నిలబెట్టుకుం టున్నదన్నారు. 1నవంబర్ 2024ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా దీపం 2.0 పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. దీపం 2.0 పథకంతో ప్రతి పేద వాడి ఇంట్లో దీపపు కాంతులు విరాజిల్లుతున్నాయికుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా దీపం2.0 పథకం రూపొందించడం జరిగింది.దీపం2.0 పథకానికి రూ.2,684 కోట్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఉచిత సిలిండర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ ఇస్తారు.ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారుఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కల్పించారు.ప్రతి ఏడాది ఏప్రిల్ - జూలై 1, ఆగష్టు -నవంబర్ 1. డిసెంబర్ -మార్చి 1 మధ్య ఉచిత గ్యాస్ సిలెండర్ బుక్ చేసుకోవచ్చు. ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడానికి అర్హతలు ఎల్.పి.జి. కనెక్షన్ కలిగి ఉండటం, ఆధార్ కార్డుతో రైస్ కార్డుతో అనుసంధానం అయి ఉండాలి. ఎటువంటి సమాచారం లోపం ఉన్న టోల్ ఫ్రీ నెం.1967 కు ఫోన్ చేసి ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చునన్నారు.

# గోదావరి పుష్కరాలకు సన్నాహాలు

ప్రత్యేకాధికారిగా వీరపాండ్యన్, అదనపు అధికారిగా విజయరామరాజు నియామకం

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** గోదావరి పుష్కరాలకు సన్నాహక చర్యలు మొదలు పెట్టాలని సీఎం అధికారులకు ఆదేశించారు. దీనికోసం వెంటనే ఇద్దరు ప్రత్యేకాధికారులను నియమిస్తున్నామన్నారు. ఐఏఎస్ అధికారులు వీరపాండ్యన్‌ను ప్రత్యేకాధికారిగా, విజయరామరాజును అదనపు అధికారిగా నియమిస్తున్న సీఎం తెలిపారు. పామాయిల్ సాగులో ప్రగతి సాధించాలిదేశంలో పామాయిల్ సాగులో మన రాష్ట్రం దేశంలోనే నెంబర్ ఒన్‌గా ఉందన్నారు. దేశంలో 60 శాతం పామాయిల్ సాగు మన రాష్ట్రంలోనే జరుగుతోందన్నారు. మరింత ఎక్కువగా రైతులు పామాయిల్ సాగువైపు ప్రోత్సహించాలన్నారు. జాతీయ రహదారుల వెంబడి కూడా ఖాళీ స్థలల్లో పామాయిల్ చెట్లు పెంచే అవకాశాలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పరిశీలించాలన్నారు. తద్వారా రహదారులవెంబడి పచ్చదనం పెంచడమే కాకుండా రహదారులు శోభాయమానంగా కనిపిస్తాయన్నారు. రాష్ట్రాభివృద్ధికి పర్యాటక రంగం గేమ్ ఛేంజర్ కాబోతోందని, అన్ని జిల్లాల కలెక్టర్లు తమ జిల్లాల్లో పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన గోదావరి జిల్లాలపై కలెక్టర్లు ఇచ్చిన ప్రజంటేషన్‌లపైన స్పందిస్తూ మాట్లాడారు. పర్యాటక రంగం వృద్ధి రేటు పెంపొందించుకోవడానికి గ్రోత్ ఇంజిన్‌లా పనిచేస్తుందని, అధికారులు ఈ రంగంలో ఏపీ అవకాశాలను అందిపుచ్చుకునేలా పనిచేయాలన్నారు. కనీసం ఈ రంగంలో 20 శాతం వృద్ధి సాధించడమే గమ్యంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేకత ఉందని, అక్కడ సుందర ప్రదేశాలు, ఆలయాలు సందర్శించేలా దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేలా జిల్లాలో ప్రణాళికలు రూపొందించి పనిచేయాలన్నారు. పర్యాటకులు రావడమే కాదు, వారికి తగిన సదుపాయాలు కూడా అక్కడ కల్పించాలన్నారు. రాజమండ్రిలో 5వేల గదులు లభ్యత కలిగేలా హోటళ్ల నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కేవలం రాజమండ్రి మాత్రమే కాకుండా విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, అమరావతి, అనంతపురంలో ఒక్కో ప్రాంతంలో 5వేల గదులు లభ్యత ఉండేలా హోటళ్ల నిర్మాణానికి కలెక్టర్లు ప్రోత్సాహం అందించాలన్నారు.


**కడియం నర్సరీలో నరేగా పనులు:** కడియం నర్సరీలో నరేగా పథకం కింద పనులు చేయాలని దీనికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం కోరారు. ఆక్వారంగం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆక్వా వ్యర్థాలు వృథాగా పోకుండా వాటి ద్వారా ప్రొటీన్ ఉత్పత్తులు తయారచేసే పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు. డెల్టాలో మూడు పంటలు కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల్లో రైతులు మూడు పంటలు సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దానికున్న సాధ్యసాధ్యాలను అంచనా వేసి రైతులు మూడు పంటలు పండించేలా ప్రోత్సహించాలన్నారు. వరి తర్వాత రెండు డ్రై క్రాప్స్ పండిచడానికి వీలు కల్పించాలన్నారు. గోదావరి జిల్లాలు పురోగమించాలిగోదావరి జిల్లాలు పురోగమిస్తూ ప్రగతిపథంలో ముందుకెళ్లాలని, ఆ దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కోనసీమ జిల్లా తలసరి ఆదాయం తక్కువగా ఉందని కారణాలు ఏంటీ అనేది అధికారులు విశ్లేషించుకోవాలన్నారు. కోనసీమ జిల్లాలు పురోగతిలో ముందుండేవి ఇప్పుడు కాస్తంత వెనుకబడుతున్నాయని, ఇది మంచిది కాదని ఈ జిల్లాల అధికారులు వెంటనే దీనిపై దృష్టి సారించాలన్నారు. మెట్ట ప్రాంతమైన ఏలూరు తలసరి ఆదాయంలో ముందుంటే సారవంతమైన భూములున్న కోనసీమ జిల్లా వెనుకబడిపోవడం సరికాదని దీనిపైన అధికారులు కృషి చేయాలన్నారు. తమ తమ జిల్లాల్లో వృద్ధి రేటు పెంపొందించుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జోన్ 2లోని తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ జిల్లాల కార్యాచరణ ప్రణాళికలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రెజెంటేషన్ చేశారు. అభివృద్ధి రావాలంటే ప్రతి జోన్ లో అనగా విశాఖపట్నం, కాకినాడ,రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, కర్నూల్ తదితర నగరాల్లో కనీసం 5వేలు వంతున హోటల్ రూమ్‌లు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది.ఆయా నగరాల్లో తగిన భూమిని గుర్తించి అందుబాటులో ఉంచుకుంటే హోటళ్ళ ఏర్పాటుకు ముందుకు వచ్చే వారితో మాట్లాడదామన్నారు .రాజమండ్రిలో హెవలాక్ బ్రిడ్జి, పిచ్చుక లింక్,కడియం నర్సరీలు,పోలవరం కలుపుతూ ఒక పర్యాటక సర్క్యూట్ గా అభివృద్ధి చేయాలి. హేవ్ లాక్ బ్రిడ్జి పర్యాటక ప్రాజెక్టుగా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 12.50 కోట్ల రూపాయలు రైల్వేకు చెల్లించడం జరిగిందికావున దీని అభివృద్ధికి కేంద్రంనుండి నిధులురాబట్టేందుకు కృషి చేయాలన్నారు.

## 'భోగాపురం'70 శాతం పూర్తి

ప్రతి పోలీసు స్టేషన్‌కు డ్రోన్ ఏర్పాటు: కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు దాదాపు 70 శాతం పూర్తి అయ్యాయని విజయనగరంజిల్లా కలెక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన తన జిల్లా ప్రగతి గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. జిల్లాను మ్యాంగో క్లస్టర్ జోన్ ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. బోగాపురం విమానాశ్రయం నిర్మాణపనుల కారణంగా జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరముందని ఈ డిమాండుకు తగ్గట్టు జిల్లాలో ఇసుక లభ్యతకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బోగాపురం విమానాశ్రయానికి దగ్గర్లో ఒక ఫైవ్‌స్టార్ హోటల్ కూడా రాబోతోందన్నారు. బోగాపురం విమానాశ్రయం పూర్తయిన తర్వాత విమానాశ్రయానికి రోజుకు 5ఎంఎల్డీ నీళ్ల సరఫరా చేయాల్సి ఉంటుందని, దీనికోసం తారకరామా ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన అవసరముందని, ఆ దిశగా కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ప్రతి పోలీసు స్టేషన్లో ఒక డ్రోన్ ఏర్పాటు చేస్తున్నాం. విజయనగరం ప్రభుత్వాసుపత్రిలో ఒక డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. జిల్లాలో పైడితల్లి ఆలయం, రామతీర్థంలు పర్యాటక ఆధ్యాత్మిక క్షేత్రాలుగా అభివృద్ధి చేసి

>>2



## 'దారి'తప్పిన బోటు 'షికారు'!

ప్రభుత్వఅటవీశాఖకు అధికారమిచ్చిందెవరో!?

పాపవినాశనం జలాశయంలోకి ఎలా ప్రవేశించారు?

టిటిడి అధికారులకు లేని సమాచారం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల పుణ్యక్షేత్రాన్ని పవిత్రంగా పరిరక్షించుకోవడమేగాక ఏడుకొండలకు ఆనుకుని ఉన్న భూభాగంలో ఎక్కడా కూడా వ్యాపారకార్యకలాపాలు జరగకుండా చట్టం తీసుకువస్తామని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయం విదితమే. తిరుమల పూర్తిగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామిదేనని ,ఇక్కడ ఎలాంటి ప్రైవేటు కార్యకలాపాలకు,ప్రైవేటు వ్యక్తులకు అవకాశం లేదనే విషయాన్ని సిఎం స్పష్టత చేశారు. ఇప్పుడు సిఎం మాటలకు విలువలేకుండా ప్రభుత్వ అటవీశాఖ వన్యప్రాణి విభా గం జిల్లా అటవీఅధికారి అత్యుత్సాహంతో తిరుమలలోని పాపావినాశనమ్ జలాశయంలో బోటుషికారుకు వ్యూహం రచించాడు. టిటిడి పరిధిలోని జలాశయాల్లో జొరబడటానికి ఎక్కడా ఎలాంటి ముందస్తు అనుమతులు

>>2

## విజయవాడలో నేడు ప్రభుత్వ 'ఇఫ్తార్'

ముఖ్యఅతిథిగా సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఇఫ్తార్ నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.బుధవారం ఇఫ్తార్ వేదిక ఏ ప్లస్ కన్వెన్షన్ వద్ద మైనారిటీ సంక్షేమ శాఖ సీఈఓ శ్రీధర్ , ఎన్టీఆర్ కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులతో రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు సంబంధించి ఏర్పాట్ల విషయంపై మంత్రి ఫరూక్ సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని,ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 27వ తేదీన గురువారం విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఇఫ్తార్‌ని అన్ని ముఖ్య శాఖల సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగి విజయవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు ముఖ్యఅతిథిగా రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని మంత్రి ఫరూక్ వెల్లడించారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. ముస్లిం మైనార్టీలకు సంబంధించి గత ప్రభుత్వం నిలిపివేసిన ఇమాములు, మోజన్ల గౌరవ వేతనంను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. క్రిస్టియన్ మైనార్టీలకు సంబంధించి కూడా పాస్టర్ల వేతనాలకు ప్రభుత్వం ఇటీవల నిధులు విడుదల చేసిందన్నారు. అన్ని ప్రభుత్వశాఖల సమన్వయంతో రాష్ట్రస్థాయి ఇఫ్తార్‌తో పాటు అన్ని జిల్లాల్లో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి ఉన్నతస్థాయి నుంచి క్షేత్రస్థాయిలోని సిబ్బంది వరకు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ సూచించారు.

## రాష్ట్రంలో మండుతున్న ఎండలు

ఈ వేసవిలో వడగాడ్పులు ఎక్కువే

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ ఏడాది వేసవి ఎండలు అధికంగానే ఉంటాయనే విషయాన్ని ఐఎండీ స్పష్టం చేసింది. ఈ సంస్థ దేశ వ్యాప్తంగా వేసవి పరిస్థితులపై ఒక స్పష్టమైన ప్రకటన చేసింది.కీలకంగా తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుంది.ఇప్పటికే ఏపీలో రోజు వారి సగటు ఉష్ణోగ్రతలు 38-41 డిగ్రీల వరకు చేరుకున్న పరిస్థితులున్నాయి. దాదాపు 160 మండలాల్లో బుధవారం వడగాలులు వీచాయి. గురువారం ఇదే పరిస్థితి ఉంటుందన్నారు.

ఈ నేపథ్యంలో ఈ ఏడాది ప్రజలు సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే వేసవికి సిద్ధం కావాల్సిందేనని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించింది. వాయువ్య భారతదేశమంతటా ఈ ఏడాది వేసవిలో రెట్టింపు వడగాల్పులు ఉండవచ్చని ఐఎండి అంచనా వేసింది. సాధారణంగా ఈ ప్రాంతంలో వేసవి కాలంలో ఐదు నుండి ఆరు రోజులు అత్యంత వడగాల్పులు ఉంటాయని, కానీ ఈ ఏడాది 10 నుండి 12 రోజులు ఉండే అవకాశం ఉందని, ఇది సాధారణం కన్నా రెట్టింపు అని ఐఎండి శాస్త్రవేత్త సోమాసేన్ రారు స్పష్టం చేశారు. ఇది అంచనా మాత్రమేనని అయితే ఈ సీజన్‌లో అన్ని రోజులు సాధా రణం కంటే అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని దీని అర్థం కాదని అన్నారు. వేసవి సీజన్‌ను అనుసరించి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా అధికంగా ఉంటాయని అంచనా సూచిస్తున్నప్పటికీ.. మరింత ఖచ్చితమైన, స్థానిక పరిస్థితులను అనుసరించి దీర్ఘశ్రేణి , రోజువారీ అంచనాలను ఐఎండి అందిస్తుందని అన్నారు.

భారతదేశంలో 2024 రికార్డు స్థాయిలో అత్యంత వేడిగా ఉన్న సంవత్సరంగా నమోదైన సంగతి తెలిసిందే. గత ఏడాది భారత్‌లో 554 అత్యంత వడగాల్పుల రోజులు నమోదయ్యాయి.

ఎర్రకాలువ ముంపుతో నష్టపోయిన రైతులకు

## త్వరలో ఇన్‌ఫుట్ సబ్సిడీ

మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** నిడదవోలు ఎర్రకాలువ ముంపు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదలకు లైన్ క్లియరయింది.త్వరలోనే సంబంధిత రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదల చేస్తామని పర్యాటక శాఖా మంత్రి,నిడదవోలు ఎంఎల్ఏ కందుల దుర్గేష్ తెలిపారు.ఆ మేరకు కలెక్టర్ల సదస్సులో ఆర్థికశాఖ అధికారులకు ఆదేశాలు సీఎం చంద్రబాబునాయుడు జారీ చేసారు.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్‌కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.ఇదే విషయానికి సంబంధించి మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు కేబినెట్ దృష్టికి ఇన్ ఫుట్ సబ్సిడీ సమస్యను తీసుకువచ్చిన మంత్రి దుర్గేష్‌ఎట్టకేలకు నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదల చేసే దిశగా అడుగులునిడదవోలు ఎర్రకాలువ ముంపు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇన్ ఫుట్ సబ్సిడీ విడుదలకు లైన్ క్లియర్ అయిందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం వెలగపూడి సెక్రటేరియట్ 5వ బ్లాక్ లో రెండవ రోజు జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో భాగంగా సంబంధిత సమస్యను మంత్రి కందుల దుర్గేష్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆర్థిక శాఖ అధికారులను పిలిచి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే రెండు మూడు పర్యాయాలు మంత్రి దుర్గేష్ కేబినెట్ దృష్టికి ఇన్ ఫుట్ సబ్సిడీ అంశం తీసుకెళ్లగా సీఎం సుముఖత వ్యక్తం చేశారని, వివిధ కారణాల వల్ల ఆర్థిక శాఖలో సంబంధిత ఫైల్ క్లియరెన్స్ కు జాప్యం జరిగిందన్నారు. అయినప్పటికీ నేడు కలెక్టర్ల సదస్సులో సంబంధిత అంశాన్ని మంత్రి కందుల దుర్గేష్ మరోసారి ఈ అంశం ప్రస్తావించగా సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే సమస్యకు చెక్ పెట్టారని తెలిపారు. 2024 జులై నెలలో సంభవించిన భారీ వర్షాలు, విపత్తు వల్ల నష్టపోయిన రైతాంగానికి ఇప్పటికే ఇన్ ఫుట్ సబ్సిడీ ప్రకటన చేశామని మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వార్త

మిక్కిలి ధనగాని, గొప్ప విద్య కాని, గొప్ప అధికారం కాని పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

-ప్లినీ

# బహిరంగ అవినీతినైనా పట్టించుకోండి!

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్నిచట్టాలు చేస్తున్నా, మరెన్ని చర్యలు తీసుకుంటున్నాఏదో ఒక రూపంలో అవినీతి పెరుగుతూనే ఉంది తప్ప తగ్గడం లేదు. అలాగే ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు చేపట్టే కొద్దీ అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసిపయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగులు వేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. దేశంలో అవినీతిని అదుపు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తిలేదని ఇటు ఆయా రాష్ట్ర పాలకులు, అటు కేంద్రపెద్దలు ప్రకటనలమీద ప్రకటనలుగుప్పిస్తున్నా అవన్నీ ఆచరణకు వచ్చేసరికి మాటలకే పరిమితమవుతున్నాయేమోననిపిస్తున్నది. ప్రధానంగా అవినీతి రెండు, మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాలను బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు వ్యక్తిగత గుణగణాలు గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి, తాహతును బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావలసిందే. అంతేకానీ ఇది ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యులతోనో రుజువు చేయడం సామాన్యులకు సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు వెల్లడించరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరుకలిసి ఖండిస్తారు. అందువల్ల ఈ అవినీతిని బయటపెట్టడానికి, అరికట్టడానికి కొంత శ్రమ చేయాల్సివస్తుంది. అలాంటి అవినీతిని కూడా కొన్ని సందర్భాల్లో మన దర్యాప్తు సంస్థలు అహర్నిశలు కృషి చేసి వలపన్ని వ్యూహాత్మకంగా వెలికి తీయగలుగుతున్నారు. అయితే ఏమేరకు శిక్షలు వేస్తున్నారనేది మరొకప్రశ్న. ఇక మరొకరకం అవినీతి బాహాటంగా ప్రజలందరిముందు వికృతరూపం ధరించి నాట్యంచేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో పాలించిన నేతలు కొందరు ఇలాంటి బహిరంగ అవినీతిని పట్టించుకోకుండా అప్రతిష్ట పాలైన సంగతి అందరికి తెలిసిందే. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఆ తర్వాత ఏర్పడే పరిణామాలు పాలకులను చుట్టుముట్టక తప్పవు. ప్రజలకు ప్రత్యక్షంగా సంబంధం ఉన్న విభాగాల్లో జరుగుతున్న అవినీతి ప్రభుత్వాలను అప్రతిష్టపాలు చేస్తున్నది. మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్ తదితర శాఖల్లో బాహాటంగా జరుగుతున్న అవినీతి గురించి తెలియని వారుండరు. లక్షలాది రూపాయలు లంచాలు తీసుకుంటూ పట్టుబడుతూ ఆదాయానికి మించిన కోట్లాది రూపాయలు కూడబెట్టుకుంటున్న అధికశాతం అధికారులు ఈ విభాగాలకు చెందినవారే. ముఖ్యంగా ట్రాఫిక్ విభాగంలో కొందరు అధికారులధాటికి ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు ఎగువమధ్యతరగతి వాహనదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఎవరెవరు ఎంతెంత మామూళ్లు తీసుకుంటున్నారో బహిరంగంగానే చర్చజరుగుతున్నది. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతే అసలు సమస్య. కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. కష్టపడకుండా వీలైనంత త్వరగా లక్ష్మీపుత్రులుకావాలనే దురాశఉన్నతస్థాయిలో కూడా పెరగడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగిన ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైతం డబ్బు ఆశలోపడి మరేవిషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవమర్యాదల గురించి ఆలోచించడంలేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఇలాంటి ఆలోచనలే కొందరు అధికారులను మరికొందరు కిందిస్థాయిఉద్యోగులను అడ్డమైన గడ్డితినేందుకు ప్రోత్సహిస్తున్నది. ఫలితంగా సామాన్యుల కష్టాలు పెరిగిపోతున్నాయి. దిగజారిపోతున్న ఈ మానవతా విలువల పరిస్థితులపట్ల నిజాయితీపరులైన అధికారుల ఆవేదన మౌనరోదనగానే మిగిలిపోతున్నది. అవినీతిని అరికట్టేందుకు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవినీతి నిరోధకశాఖ అంటూ విభాగాలు పెంచుకుంటూపోతున్నారే తప్పఅక్కడ సమర్థులు, అంకితభావం కలిగిన అధికారులను నియమించడంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ప్రభుత్వంచేపట్టే సంక్షేమ కార్యక్రమాల్లో జరుగుతున్న అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈపథకం ప్రవేశపెట్టినా అవినీతిపరులకు కల్పతరువుగా మారిపోతున్నది. ఏదోరూపంలో హస్తలాఘవం ప్రదర్శించి కమిషన్‌లు అందుకుంటున్నారు. ఈ పథకం ఆ పథకం అనికాదు. చివరకు దళితులకు అందిస్తున్న పథకాల్లో కూడా వాటాలు పెట్టుకుంటున్నారు. దళారుల పాత్ర పెరిగేకొద్దీ అవినీతి విజృంభించిపోతున్నది. రాజకీయ అండ ఉంటే ఎంతటి అవినీతికిపాల్పడినా తమకు ఇబ్బందులు ఉండవనే ధైర్యం ఈలంచగొండి అధికారుల్లో రానురాను పెరిగిపోతున్నది. తెలుగు రాష్ట్రాలు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పుకున్నా ప్రస్తుతం ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నది. ఉద్యోగులకు నెలజీతాలు సకాలంలో చెల్లించేందుకు ఇబ్బందిపడాల్సివస్తున్నది. ఇప్పటికే లక్షలాది కోట్లు అప్పు చేశారు. ఇంకా చేస్తున్నారు. వడ్డీరూపంలో యేటా వేలాది కోట్లరూపాయలు చెల్లిస్తున్నారు. ఇలా వడ్డీకి అప్పులు తెచ్చుకుంటూ ఆ నిధులను అవినీతిపరుల పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. తెచ్చిన, తెస్తున్న కోట్లాదిరూపాయలు వడ్డీతో సహా ప్రతి పైసా ప్రజలే చెల్లించాలనే వాస్తవాన్ని పాలకులు విస్మరించకూడదు. అంతేకాదు అవినీతిని అదుపు చేయకుండా ఎన్ని అప్పులు చేసినా పన్నులరూపేణా ప్రజల నుండి ముక్కుపిండి ఎన్నివేల కోట్ల రూపాయలు వసూలు చేసినా ఆశించిన ఫలితాలు చేకూరవు.



వ్యక్తులను బట్టి సమాజం తీరు ఉంటుంది. ముందు వ్యక్తి మంచి ఆలోచనలకు, మంచి అలవాట్లకు మారాలి. అప్పుడే సమాజం బాగుంటుంది.

స్వామి వివేకానంద



వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి, చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.


డబ్ల్యు ఎమర్సన్

# ఉచితాలు వద్దు, స్వయం సమృద్ధే మేలు

**రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచి తాలను నియంత్రించడానికి, పర్యవేక్షించడానికి అవసరమైతే పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడానికి, జరిమానాలు విధించడానికి, మోడల్ ప్రవర్తనా నియమావళిని, ఉచితాలపై కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినప్పుడు ధిక్కార చర్య తీసుకోవడానికి సంఘానికి మరిన్ని విశేష అధికారాలు కల్పించాలి. ఉచిత సంస్కృతి వలన ప్రతి రాజకీయ పార్టీ ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో లబ్ధిపొందే అవకాశం ఉండడంతో పార్లమెంటులో దీనిపై చర్చకు అవకాశం లేదు. కనుక న్యాయవ్యవస్థ జోక్యం అవసరం. ఉచితాల కారణంగా ఆర్థిక వ్యవస్థ ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావాన్ని పరిశీలించి వాటిని నియంత్రించేందుకు నీతిఆయోగ్, ఆర్థిక కమిషన్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర వాటాదారులు సభ్యులుగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది.**

**యేచన్ చంద్రశేఖర్**

ఉచితాలు, సంక్షేమ పథకాల మధ్య వ్యత్యాసాన్ని నిర్దిష్టంగా నిర్వచించడం అంత సులభం కాదు. కానీ లబ్ధిదారులు, సమాజంపై వాట దీర్ఘకాలిక ప్రభావం ఆధారంగా వాటి ని వర్గీకరించవచ్చు. సంక్షేమపథకాలు ప్రజలు, సమాజంపై సానుకూల ప్రభావాన్ని కలిగిస్తే మరోవైపు ఉచితాలు లబ్ధిదారులలో సహజంగా శ్రమించే తత్వాన్ని తగ్గించి వారిని సోమరిపో తులుగాను పరాన్నజీవులుగాను మార్చే ప్రమాదం ఉంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ 2022 నాటి తన నివేదికలో 'ఉచితాలు అంటే ఉచితంగా అందించ బడే ప్రజా సంక్షేమ చర్యలు' అని నిర్వచించింది. ఉచితాలు తంచుగా స్వల్పకాలిక ఉపశమనంపై దృష్టిసారిస్తాయి. ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఓటర్లకు ఎరగావేసే ఉచితాలు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించే బదులు ప్రజలను తప్పుదోవ పట్టించి దేశ, రాష్ట్రాభివృద్ధికి శరాఘాతాలుగా మారతాయి. సంక్షేమ పథకాలు అనేవి ప్రజలజీవన ప్రమాణాలు మెరుగుపరచి, వనరుల లభ్యతను విరివిగా అందుబాటులోకి తీసుకువచ్చి వాటిని విచక్షణాత్మకంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజలను ఉద్ధరించడానికి ఉద్దేశించిన సమగ్ర కార్యక్రమాలు. ఉచితాలు వినియోగదారులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా ఇవ్వబడే వస్తువులు, సేవలు. కాగా సంక్షేమ పథకాలు నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా ఎంపిక చేయబడిన పౌరులకు ప్రయోజనం చేకూర్చి, వారి జీవన ప్రమాణాలను పెంచి, వనరులను పొందే అవకాశాన్ని మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన ప్రణాళికలు. ఉచితాలు సాధారణంగా స్వల్పకాలంలో సమాజంలో ఆర్థిక స్థాయి ఆధారంగా ఒక వర్గానికి చెందిన ప్రజలకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో రూపొందించబడతాయి. అవి తరచుగా ఓటర్లను ఆకర్షించడానికి లేదా ప్రజాకర్షక వాగ్దానాలతో వారికి లంచంఇవ్వడానికి ఒక మార్గంగా పరిగణించబడతాయి. ఇందుకు ఉదాహరణగా ఉచిత ల్యాప్ టాప్‌లు, టీవీలు, సైకిళ్లు, స్కూటీలు, తులం బంగారం, ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు, ఉచిత రవాణా సదు పాయం, మొదలైన వాటిని పేర్కొనవచ్చు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండు పర్యాయాలు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఎలాగైనా అధికార పీఠం దక్కించుకునేందుకు ఆరు గ్యారంటీల" పేరుతో పథక రచన చేసి ఓటర్ల నమ్మకం చూరగొని అధికారంలోకి వచ్చింది. ఇటీవల ఇండియా టుడే వారి కాంక్లేవ్ 2025లో భాగంగా జర్నలిస్ట్ రాజదీప్ సర్దేశాయ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌ను మీరు ఒక గొప్ప భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇందుకు భారీగా పెట్టుబడులు నిధులు అవసరమవుతాయి. 2024లో ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతులు, రైతు కూలీలను ఆదుకుంటామని, ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు." ఇప్పటికే రాష్ట్రం ఒక పక్క రూ. 3.75లక్షల కోట్ల ఋణభారంతో సతమతమవుతుండగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎలా చేపడతారు అని అడిగారు. రాజదీప్ ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ ఋణభారం రూ.3.75 లక్షల కోట్లుకాదని రు.7లక్షల కోట్లు అని, ప్రతి నెల రాష్ట్ర ఆదాయం రూ.18500 కోట్లు కాగా అందులో రూ.6500 కోట్లు జీతభత్యాలు, పింఛన్లకు రూ. 6500 కోట్లు ఋణాలపై కిస్తు వడ్డీ కింద చెల్లిస్తుండడంతో, సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.5500 కోట్లు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే మరి ఆరు గ్యారంటీలు ఏ విధంగా అమలుపరుస్తారని అడగ్గా, ముఖ్యమంత్రి పదవి చేపట్టేవరకు తాను కూడా రాష్ట్ర ఋణభారం కేవలం రు.3.75 లక్షల కోట్లు మాత్రమే అనుకున్నానని, ఆరు గ్యారంటీల అమలుకు మార్కెట్ నుండి ఋణాలు సేకరిస్తామని అన్నారు. మరి ఆయన పేర్కొన్నట్లు ఇప్పటికే



ఉన్న ఋణభారంతోపాటు ఇప్పుడు చేయబోయే కొత్తరుణాల భారం రాష్ట్ర ప్రజలపై కాక ఎవరిపై పడుతుంది. దురదృష్టవశాత్తూ ఉచితాలకు అలవాటుపడిన (అలవాటుచేయబడిన) సామాన్య ప్రజలకు ఈ విషయాలు ఏవీకూడా అర్థం కావు. ఉచితాలు ప్రజల పట్ల ప్రభుత్వం ప్రతిస్పందన జవాబుదారీతనాన్ని ప్రదర్శిస్తాయి. కనుక అవి వారిలో విశ్వాసం సంతృప్తిని పెంచి ప్రజాస్వామ్య పటిష్టతకు దోహదమవుతాయి. సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ అధ్యయనం ప్రకారం ల్యాప్‌టాప్‌లు, సైకిళ్లు, నగదు బదిలీలు వంటి ఉచితాలు ఉత్తరప్రదేశ్, తమిళనాడులలో ఓటర్లసంఖ్య, రాజకీయ అవగాహన ప్రభుత్వ పనితీరుపట్ల సంతృప్తిపై సానుకూల ప్రభావాన్ని చూపాయి. ఉచితాలు ప్రత్యేకించి తక్కువ అభివృద్ధి చెందిన ప్రాంతాలలో శ్రామికశక్తి ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధిని ప్రేరేపించగలవు. బీహార్, పశ్చిమ బెంగాల్‌లోని పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపకంతో వారి నమోదు పెరిగిందని, డ్రాపౌట్ రేట్లు తగ్గాయని, అభ్యాస ఫలితాలు మెరుగయ్యాయని నీతి ఆయోగ్ నివేదిక పేర్కొంది. విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, వయోజనులకు ఆరోగ్య బీమా వంటి ఉచితాలు పేదలు దుర్బల వర్గాల అక్షరాస్యత, ఆరోగ్యం జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ కింద అందించే ఆహార సబ్సిడీల ద్వారా 2011-12లో భారతదేశంలో పేదరిక నిష్పత్తి 7శాతం తగ్గిందని ప్రపంచ బ్యాంకు అధ్యయనం వెల్లడించింది. రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన (ఆర్ఎస్బివై) వంటి ఉచితాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చిందని నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ సర్వే వెల్లడించింది. సంపద వనరులను మరింత సమానంగా పునఃపంపిణీచేయడం ద్వారా ఆదాయ అసమానతలు పేదరికాన్ని తగ్గించవచ్చు. ఋణమాఫీలు రైతుల రుణభారాన్ని తగ్గించడంతో పాటు వారి రుణ అర్హతను మెరుగుపరిచాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక విశ్లేషించింది. ఉచితాలపై ఆధారపడడం వలన లబ్ధిదారులలో కష్టించేతత్త్వం లోపించి వారు శాశ్వతంగా పరాన్నజీవులుగా మారే ప్రమాదముంది. స్వయంసమృద్ధి కోసం కృషి చేయడం అటుంచి వారు భవిష్యత్తులో మరిన్ని ఉచితాలను ఆశించవచ్చు. ఉచితాలకు అలవాటు పడిన వారు సంపాదనపట్ల నిర్లిప్తత ప్రదర్శించడంతో పన్నుల రూపేణా సంక్రమించే ఆదాయం క్షీణించడంతో పాటు అధిక ఆదాయం సంపాదించే వారు సైతం ఇతరుల కోసం తాము కష్టించి పనిచేసి ప్రభుత్వాలకు ఎందుకు పన్నులు చెల్లించాలి అని నిరుత్సాహపడనూవచ్చు. ఉచితాల పుణ్యమాని ఉభయ తెలుగు రాష్ట్రాలలో వృత్తి పనివారి కొరత తీవ్రంగా ఏర్పడుతోంది. ఉచితాలకు అలవాటు పడి తెలుగు రాష్ట్రాల వృత్తి పనివారు క్రమేణా తమ వృత్తులకు దూరమవుతుండడంతో వ్యవసాయ కూలీలతో సహ భవన నిర్మాణ కార్మికులు, ప్లంబర్స్, వడ్రంగులు, ఎలెక్ట్రిషియన్స్, టైల్స్, గ్రానైట్, ఇంటీరియర్ డిజైనింగ్, హోటల్స్, ఆసుపత్రులు, ఇలా ప్రతి రంగంలో ఎక్కడచూసినా మనకు ఇతర రాష్ట్రాల పనివారు దర్శనమిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రెండు తెలుగు రాష్ట్రాలు ఇతర రాష్ట్రాల పనివారిపై పూర్తిగా ఆధారపడాల్సిరావడమే కాకుండా వారి డిమాండ్లకు తలొగ్గి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి వారిసేవలు పొందాల్సివస్తుంది. పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఉచిత పథకాలకు మళ్లించే ముందు ఆర్థిక కోణాన్ని పరిగణనలోకి తీసుకుని వారిలో వ్యతిరేకత ప్రబలకుండా సంక్షేమం, ఉచితాల మధ్య ఒక స్పష్టమైన విభజన రేఖను గీయాలి. నిర్దిష్ట లక్ష్య సాధన కోసం అందించే సబ్సిడీలు సమర్థనీయమే. రాజకీయ పార్టీలు ఉచితాల కోసం తాము అనుసరించబోయే స్పష్టమైన ఆర్థిక ప్రణాళికలను వాటిని ప్రకటించే ముందే ఓటర్లకు, ఎన్నికల సంఘానికి వెల్లడించాలి. రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచితాలను నియంత్రించడానికి, పర్యవేక్షించడానికి అవసరమైతే పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దుచేయడానికి, జరిమానాలు విధించడానికి, మోడల్ ప్రవర్తనా నియమావళిని, ఉచితాలపై కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినప్పుడు ధిక్కార చర్య తీసుకోవడానికి సంఘానికి మరిన్ని విశేష అధికారాలు కల్పించాలి. ఉచిత సంస్కృతి వలన ప్రతి రాజకీయ పార్టీ ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో లబ్ధిపొందే అవకాశం ఉండడంతో పార్లమెంటులో దీనిపై చర్చకు అవకాశం లేదు. కనుక న్యాయ వ్యవస్థ జోక్యం అవసరం. ఉచితాల కారణంగా ఆర్థిక వ్యవస్థ ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావాన్ని పరిశీలించి వాటిని నియంత్రించేందుకు నీతి ఆయోగ్, ఆర్థిక కమిషన్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర వాటాదారులు సభ్యులుగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. ●

# భారత్, చైనా బంధం సాధ్యమేనా?

**కనుమ ఎల్లారెడ్డి**

అగ్రరాజ్యం పోకడలు నచ్చని చైనా భారత్‌తో చేయి కలపటం, ఇరు దేశాలు కలిస్తే ప్రపంచంలో ఏ శక్తి మమ్మును అడ్డుకోలేదని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ పేర్కొనడం ముదవహం. రెండు దేశాలు ప్రస్తుత పరిస్థితులలో చేతులు కలపటం ఎంతో అవసరమని చైనాగ్రహించింది. అందుకే భారత్‌ను దగ్గరకు చేర్చుకుంటుందని భోగట్టా. తమ మధ్య కొన్ని ఉద్రిక్తతలున్నా అవి చర్చలద్వారా పరిష్కరించుకుంటామని చైనా పేర్కొంది. నియంతృత్వ పోకడలను ఏ మాత్రం సహించమని, దేశాల మధ్య చక్కని సమన్వయం కోరుతున్నామని, దౌర్జన్య రాజకీయాలను ఏ మాత్రంసహించమని పరోక్షంగా అమెరికాను ఉద్దేశించి పేర్కొన్నారు. చైనా వార్షిక పార్లమెంట్ సమావేశాలలో వాంగ్ ఈ భారత్‌తో చేయి కలిపిసుస్థిర అభివృద్ధికి తోడ్పాటు నిస్తామని పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధే భారత్, చైనాల లక్ష్యమని చెప్పారు. అయితే భారత్ ఎంత వరకు ఈ విషయంలో సహకరిస్తుందో చెప్పటం కష్టం. ఎందుకంటే చైనా అవకాశరాజకీయాలు చేస్తుంది. భారత్‌ను ఊరిస్తుంది అని తెలుసు. గతంలో చైనా, భారత్‌పట్ల అనుసరించిన విధానాలే ఇందుకు నిదర్శనం. పంచశీల ఒప్పందానికి తూట్లు పొడిచి చైనా దాడి చేయటం భారత్‌ను కలవర పరచింది. ఇప్పుడు చైనా అమెరికాను అడ్డుకోవటానికి దక్షిణ ఆసియాలో భారత్‌తో కలసి పనిచేయటానికి, అమెరికా ఆధిపత్యాన్ని నిరోధించటానికి భారత్‌ను మంచి చేసుకుంటుందని నిపుణుల అభిప్రాయం. అయితే చైనా మాత్రం భారత్ సహకారం అవసరమని డ్రాగన్, ఏనుగు రెండుకలిస్తే అమెరికాను అడ్డుకోవచ్చని భారత్‌ను పొగడుతోందని, చైనాపట్ల భారత్ అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు. ఒకమాట ఇస్తే దానికి కట్టుబడి ఉండే మనస్తత్వం భారత్‌ది. చైనా అలా కాదు పరిస్థితులకు అనుగుణంగా మారుతూ ఉంటుంది. ఆసియాలో చైనా తరువాత భారత్ బలమైన దేశమని చైనాకు తెలుసు. వాంగ్ మాట్లాడుతూ చైనా, భారత్ సంబంధాలలోకొన్ని వైరుధ్యాలు వున్నప్పటికి ఈ ఏడాది ఇరు దేశాల సంబంధాలు 75ఏళ్లు కావస్తున్నదని, మా మధ్యచర్చలు ఫలవంతం అవుతాయని వాంగ్ పేర్కొన్నారు. రెండు దేశాలు ప్రాచీన నాగరికతను కలిగివున్నాయని, ఈ నేపథ్యంలో సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటామని వాంగ్ పేర్కొనడం గమనార్హం. సుస్థిర అభివృద్ధికి భారత్‌తో కలసి పనిచేస్తామని చైనా వాస్తవికతకు అద్దంపట్టాలి. ఇటీవల అమెరికా వివిధ దేశాలపై విధించిన సుంకాలు ప్రయోజనకరం కాదని, దేశాల మధ్య ఈరకమైన ధోరణి అమెరికా నిరంకుశ విధానానికి నిదర్శనమని, ఏదేశ ప్రయోజనాలు ఆదేశానికి ఉంటాయని, అంతర్జాతీయ సహకారానికి కట్టుబడి ఉండాలి కాని సుంకాలు విధించటం చేటు తెస్తాయని వ్యాఖ్యానించారు. ఏమైతేనేం చైనా, భారత్‌తో సామరస్య పూర్వకంగా మెలగి, రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలని పరిష్కరించుకుని చైనా మాటమీద నిలబడి తన విశ్వసనీయతను చాటుకోవాలి. ●

# ప్రజావాక్కు



## బెట్టింగ్ మాఫియాను పూర్తిగా అరికట్టాలి

గతంలో పట్టణాల్లో మాత్రమే అక్కడక్కడా కనిపించే ఈ బెట్టింగ్ మార్కెట్ నేడు పల్లెటూర్లో కూడా విస్తరిస్తుంది. ప్రస్తుతం చాలా మంది సంపాదనలో 50 శాతానికి పైగా బెట్టింగ్ పైనే పెడుతున్నారు. దీంతో అమాయక ప్రజలు బెట్టింగ్ మాఫియా ఉచ్చులో చిక్కుకుని తమ దగ్గర ఉన్న డబ్బుని ఈబెట్టింగ్ రూపంలో డబ్బు పోవడంతో తర్వాత తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. బెట్టింగ్ రాయుళ్లు బెస్ట్ టైమ్‌గా భావించే ఈ ఐపీఎల్‌లో కోట్ల రూపాయల బెట్టింగ్ జరిగే అవకాశాలు ఉండవచ్చని దిన పత్రికల్లో వార్తలువస్తున్నాయి కాబట్టిబెట్టింగ్ మాఫియాలను గుర్తించి వాటిని నిర్వహించే వారిపైన కఠిన చర్యలు వెంటనే ప్రతీ రాష్ట్రంలో ఆయా పోలీసు శాఖ తీసుకుంటే ఈ బెట్టింగ్ మాఫియాను పూర్తిగా అరికట్టవచ్చు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## సామరస్యంతో మెలగాలి

రెండు యుద్ధాల మధ్య ఉండే విరామం మాత్రమే శాంతి అని అప్పుడెప్పుడో ఓ సీనియర్ మిలటరీ ఆఫీసర్ చక్కగా సెలవిచ్చాడు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, రష్యా ఉక్రెయిన్‌ల మధ్య సయోధ్య కుదుర్చడానికి పుతిన్ జెలెన్‌స్కీలతో మంతనాలు చేస్తూండగా ఈ రెండు దేశాల మధ్య యుద్ధం మాత్రం ఆగట్లేదు. అలాగే ఇజ్రాయిల్ గాజా మీద బాంబుల వర్షాన్నికురిపిస్తూనే ఉంది. వేల మంది అమాయక ప్రాణాలుఈ మారణహోమంలోఆహుతి అయిపోతున్నాయి. ఈ యుద్ధాలవలన అనేక రంగాలలో పెంచుకున్న దేశాభివృద్ధి సర్వనాశనం అయిపోతున్నది. భూగోళం లోని అన్ని దేశాలను ఏలుతున్నవారు సామరస్యంతో, పరస్పర చర్చలతో పరిస్థితులను చక్కదిద్దుకోకపోతే ఇన్నాళ్ళ సంస్కృతి, సంప్రదాయం, మానవత్వం మంట గలసి పోయినట్టే.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఆన్‌లైన్ షాపింగ్ జాగ్రత్త

ఇప్పుడు అంతా ఆన్లైనే. నిత్యావసరాల నుండి భోజనం, టిఫిన్అన్ని ఆన్లైన్‌లో ఆర్డర్‌కు ప్రజలు అలవాటుపడ్డారు. కొందరు సైబర్ నేరగాళ్లు కస్టమర్స్‌కి ఫోన్ చేసి, లేదా మెయిల్ ద్వారా మీరు కొనుగోలు చేసిన వస్తువులపైనా భారీ డిస్కౌంట్ పొందారని, అందుకు మేము పంపే లింక్ క్లిక్ చేయమని ఎరవేస్తారు. ఎవరూ క్లిక్ చేయకూడదు.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

## సమస్యకు పరిష్కారం ఎప్పుడు?

ఇజ్రాయిల్ పాలస్తీనా మధ్య ఘర్షణలు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. అయితే ఇటీవల గాజాలో చోటుచేసుకున్న వైమానిక దాడులు మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. గత 24 గంటల్లో 62మంది పౌరులు మరణించారని గాజా అధికారులు వెల్లడించారు. వీరిలో చిన్నారులు కూడాఉన్నారని తెలుస్తోంది. దక్షిణగాజాలోనిఖాన్ యూనిస్‌వద్ద ఉన్న పునరావాస కేంద్రంపై జరిగినదాడిలో పెద్దసంఖ్యలో శరణార్థులుప్రాణాలు కోల్పోయారు. ఈఘటన అంతర్జాతీయ సమాజాన్ని కదిలించేలా ఉంది. 2007లో హమాస్ గాజాపాలనను చేపట్టినప్పటి నుంచి ఇజ్రాయిల్ కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నది. గాజాలో నివసించే ప్రజలు విద్యుత్, తాగునీరు, ఆరోగ్య సేవలు వంటి ప్రాథమిక సౌకర్యాలకు కూడానోచుకోలేని పరిస్థితినెలకొంది. ఇది మానవీయ సంక్షోభానికి దారితీసాయి. ఇజ్రాయిల్, హమాస్ మధ్య ఘర్షణ ప్రతి కొన్నిసంవత్సరాలకు ఒకసారి ఉధృతమవుతుంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## నిరసన ప్రాథమిక హక్కు

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిరసన తెలపకుండా జీవో జారీ చేయడంవిచారకరం. నిరసనతెలపడం పౌరుల ప్రాథమిక హక్కు. అది స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు ప్రతీక అని పాలకులు మరిచారు. గతప్రభుత్వం అనుసరించిన ఒత్తిడిపూర్వక విధానాల మూలంగానే ఇప్పటి ప్రభుత్వాన్ని ప్రజలు విద్యార్థులు ఎన్నుకున్నారని గత ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలతో పాటు ప్రజాస్వామ్య పునరుద్ధరణ లక్ష్యంగా ప్రభుత్వం ఎడో హామీని ఇచ్చింది అని ప్రభుత్వం మరిచినట్టుంది. రెండు దశలుగాసాగినమలి దశపోరాటంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం సజీవ సాక్షి అని ప్రభుత్వం మరిచిపోయింది.

-భారత అవినాష్, జనగామ

## గోతులమయంగా మారిన రేగొండ రోడ్డు


హన్మకొండ జిల్లా పరకాలనుండి రేగొండకి వెళ్లే రహదారి గోతుల మయంగా మారి నిత్యం ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతూ వున్నారు. ముఖ్యంగా చెన్నాపూర్‌నుండి భారీ గోతులు వున్నాయి. రాత్రి వేళ అనేక వాహనాలు చీకటిలో రోడ్డు ఏర్పడక ఎగిరి పల్టీలు కొట్టిన సందర్భాలున్నాయి. ఈ రహదారి గుండా నిత్యం వివిధ ప్రాంతాలకు వాహనాలు ప్రయాణిస్తాయి. అధికారులు స్పందించి ఈ రోడ్డును మరమ్మత్తు చేయాలి.

-ఎం.నాగరాజు, మంథని

# ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న సెల్‌ఫోన్లు

**డాక్టర్ మోటె చిరంజీవి**

సెల్ ఫోన్ మన జీవితంలో ఒక భాగమైపోయింది. ఎంతలా అంటే లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకొనే వరకు మనతోనే ఉంటుంది. మళ్లీ పడుకున్న తర్వాత మన పక్కనే ఉంటుంది. క్షణానికి ఒక్కసారైనా బుల్లి సెల్ ఫోన్‌ను చూడందే నిద్రపట్టదు. ఇది పెద్దవారి నుంచి చిన్న పిల్లల వరకు అందరికీ ఇదే రుగ్మతలా మారిపోయింది. మనకు తెలియకుండానే దానికి బానిస అవుతున్నాం. ఇది వ్యసనంగా మారి మనల్లే కాకుండా మన పిల్లలను సైతం నాశనం చేస్తోంది. మనం ఏంచేస్తామో మన పిల్లలు కూడా అదే రకంగా చేస్తారు. కాబట్టి మనం నిత్యం ఫోన్ చూస్తూ ఉంటే వారూ కూడా అదే పనిచేస్తున్నారు. అతిగా ఫోన్ వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటిచూపు మందగించడమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో సృజనాత్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువవాడితే అంత మంచిదని, 8ఏళ్లలోపు పిల్లలకు ఫోన్లుఇవ్వకపోవడం బెటర్ అని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. షాపింగ్ నుంచి బ్యాంకింగ్ సేవల వరకు అన్నీ మనం కూర్చున్నచోట నుంచే సెల్‌ఫోన్‌తోనే జరుగుతున్నాయి. వీటి వాడకంవల్ల పనులన్నీ ఈజీగా అయిపోయినట్టుగా అనిపించినా మీకు తెలియకుండానే మీరు సోమరులుగా మారిపోతారు. అలాగే సెల్‌ఫోన్లకు బానిసలు అవుతారు. కరోనా కంటే ముందు పిల్లలకు మొబైల్ ఫోన్లను ఇచ్చేవారేకాదు. కానీ కరోనా సమయంలో ఆన్లైన్ క్లాసుల వల్లస్కూల్, కాలేజీ పిల్లలు మొబైల్ ఫోన్లకు బాగా అలవాటుపడ్డారు. నేటి సాంకేతిక యుగంలో చిన్న పిల్లల నుంచి ముదుసలి వరకూసెల్ వలయంలో చిక్కుకుపోయారు. ఫోన్ అందరినీ కట్టుబాని సలుగా మార్చుకుంది. ఉదయం నుంచి రాత్రి నిద్రపోయేవరకూ తనపై ఆధారపడేలా మలుచుకుంది. యువతీ యువకులు, విద్యార్థులైతే అరచేతిలో స్మార్ట్‌ఫోన్లను పెట్టుకొని పొద్దస్తమానం వాటితోనే కాలక్షేపం చేస్తున్నారు. గంటల కొద్దీ చాటింగ్‌చేస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారు. సోషల్ మీడియాకు బానిసలైపోతున్నారు. ప్రత్యక్ష ఫ్రెండ్స్‌కంటే ఆన్‌లైన్ మిత్రులేఎక్కువగా ఉంటున్నారు. అతిగా ఫోన్‌వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటిచూపు మందగించడమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో సృజనాత్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువ వాడితే అంతమంచిదని వైద్యనిపుణులు సూచిస్తు చిన్నప్పుడు అన్నం తినకపోతే జోలపాటలు, ఉగ్గుపాటలు, పాడటం మానేసి సెల్‌ఫోన్‌లో వీడియోలు చూపిస్తూ ఇప్పటి ఆధునికతరం అమ్మలు తినిపిస్తున్నారు. ఎదుగుతున్న పిల్లల మీద స్మార్ట్‌ఫోన్లు చాలా ఎఫెక్ట్ చూపిస్తాయి. వాళ్లమనసులు, శరీరాలు, మొబైల్ ఫోన్స్, టాబ్స్ లాంటి గాడ్జెట్‌ల నుంచి వచ్చే రేడియేషన్‌వల్ల చాలాఎఫెక్ట్ అవుతాయి. వాళ్లకు హాని కలిగిస్తాయి. సెల్‌ఫోన్లతో పాటు ఇతర వైర్లెస్ పరికరాల



నుంచి వచ్చే మైక్రో వేవ్ రేడియేషన్ చాలాహానికరం. దీని ద్వారా పెద్దలకంటే పిల్లల్లో చాలా ఎక్కువగా ప్రభావం ఉంటుంది. సెల్‌ఫోన్ అలవాటు ఎంతలా ఉందంటే మూడు పూటల తినడానికి స్తోమత లేనివారు కూడా 90శాతం సెల్‌ఫోన్ వినియోగి స్తుండగా, వారిలో 60శాతం మంది స్మార్ట్‌ఫోన్‌ను వినియో గిస్తున్నారని స్వయంగా లెక్కలు చెపుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ వాడటం మొదలు పెట్టినప్పటి నుంచి కనిపించే స్నేహితులు కన్నా, ఆన్‌లైన్ మిత్రులు వందల సంఖ్యలో పుట్టుకొస్తున్నారు. ముఖ్యంగా ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ మరీ ఎక్కవ వుతున్నారు. అమ్మాయిలను టార్గెట్ చేసే అబ్బాయిలు, అబ్బాయిలను టార్గెట్ చేసే అమ్మాయిలు ఇందులోనే ఎక్కువే. మోసపోవడం, హత్యలు చేయడం, ఆత్మహత్యలకు దారితీ స్తుండటం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. సెల్ చూడకం టూ తండ్రి మందలించాడనో, తల్లిమందలించిందనో, అన్న మందలించిదనో ఉండడం మందలించడంతో క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అవసరానికి ఉపయోగిస్తే బాగుంటుంది కానీ అస్తమానం ఉపయోగిస్తే మాత్రం ఇబ్బందులు, నష్టాలకు గురికాకమానరు. సెల్‌ఫోన్ ఉంటే వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్, స్నాప్‌చాట్, గూగుల్, యూట్యూబ్ అంటూ సోషల్ మీడియా ఛానల్స్ చూస్తాం. ఇప్పుడు ఆ సామాజిక మాధ్యమాలే మోసాలు, ఆర్థిక సమస్యల్లో కూరుకుపోనిస్తున్నాయి. యూత్‌ఆన్‌లైన్‌లో ఆటలు ఆడుతూ బ్యాంకు ఖాతాల్లోఉన్న డబ్బులను ఖాళీచేసి తల్లి దండ్రులకు క్షోభను కలిగిస్తున్నారు. విద్యావంతులైన వారు సైతం ఇలాంటి మోసాలబారిన తరుచూపడుతున్నారు. ఈ మధ్యకాలంలో ఇలాంటి సైబర్‌దాడులు అధికంఅయిపోయ్యాయి. గంజాయి, డ్రగ్స్, మద్యం ఇవే కాదు డిజిటల్ రూపంలోనూ వ్యసనం యువతను వెంటాడుతోంది. వారు మొబైల్ వదలడం లేదు. చిన్న పిల్లలు అయితే సెల్‌ఫోన్ ఇస్తేనేతింటాం, చెప్పింది చేస్తాం అంటూ మారంచేస్తున్నారు. పేరెంట్స్ కూడా వారిని బుజ్జగించే క్రమంలో పిల్లలచేతుల్లో సెల్‌ఫోన్ పెట్టేస్తున్నారు. దీంతో ఆడుతూ, పాడుతూ టైం గడపాల్సిన బాల్యం, స్మార్ట్‌ఫోన్ చెరలో బందీఅవుతోంది. చాలా మంది చిన్నపిల్లలు ఏడుపు ఆపడానికి సెలఫోన్లను అలవాటు చేస్తారు. కానీ ఈసెల్‌ఫోన్ల నుంచి వెలువడే విద్యు దయస్కాంత వికిరణం పిల్లల ఆరోగ్యానికి చాలా డేంజర్ అని వైద్య అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లలకు ఫోన్లను ఇచ్చి అన్నం తినిపించే వారు కూడా చాలామందే ఉన్నారు. కానీ ఇలాంటి సమయంలో తల్లులుచాలా జాగ్రత్తగా ఉండాలి. సెల్‌ఫోన్ నుంచివెలువడే అతినీలలోహిత కిరణాలు మనుషు లకు చాలా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. సెల్ ఫోన్ నుంచి వెలువడే యూవీకిరణాలు పిల్లల కళ్లను దెబ్బ తీస్తాయి. దీనివల్ల నిద్రలేమి, మెదడు పనితీరు తగ్గడం, జ్ఞానం, కొన్ని సార్లు పిల్లల ప్రవర్తనను కూడా ప్రభావితం చేస్తుందని నిపు ణులు చెబుతున్నారు. సెల్‌ఫోన్‌ను ఎక్కువగా చూసే పిల్లల్లో మాట్లాడటంలో ఆలస్యం, మానసిక వైకల్యం, గందరగోళం, ఆలోచనా లోపం, శారీరక శ్రమ తగ్గడం వల్ల ఊబకాయం, ఎముకల ఆరోగ్యం దెబ్బతినడం వంటి సమస్యలు వస్తాయి. మనదేశంలో స్మార్ట్ ఫోన్ అందుబాటులో ఉన్నపిల్లల్లో దాదాపు 93శాతం మంది మొబైల్ గేమ్స్ ఆడడానికి ఇష్టపడుతున్నారు. వాళ్లలో చాలా మందికి అవుట్డోర్ గేమ్స్ ఆడటం ఇష్టం లేదని సౌరాష్ట్ర యూనివర్సిటీ చేసిన ఒక సర్వేతెలిపింది. దీనిప్రకారం 54శాతం మంది పిల్లలకు వాళ్ల తల్లులే ఫోన్‌వాడడం అల వాటు చేస్తున్నారని, ఇలా మొబైల్ అలవాటు చేసే వాళ్ల దాదాపు 30శాతంమంది మాత్రమే ఉద్యోగాలు చేసే వాళ్ల ఉన్నారు. మిగతా 70 శాతం మంది ఇంట్లోనే ఉంటున్నారని తెలిపింది. ●

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)



అచ్చెన్నాయుడిని పుట్టిన రోజు సందర్భంగా సత్కరిస్తున్న చంద్రబాబు

## మంత్రి అచ్చెన్నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా పరిష్కారంలో నిబద్దత,అంకిత భావంతో సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు నిదర్శనమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు.ఎవ్వరెన్ని ఇబ్బందులు పెట్టినా,నమ్మిన సిద్దాంతాలకు కట్టుబడి ఉన్నారన్నారు.ఆయన ఆదర్శవంతమైన నేత అన్నారు.టీడీపీ పట్ల ఆయన ఎంతో గురుతర బాధ్యతతో వ్యవహరించారన్నారు.సచివాలయంలో మంత్రి అచ్చెన్ననాయుడు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.కేక్ కట్ చేసి అచ్చెన్నాయుడుకు సీఎం చంద్రబాబు ఆప్యాయంగా తిన్పించారు.మంత్రి . అచ్చెన్నాయుడుకు సీఎస్ కె.విజయానంద్, మంత్రులు. సవిత,కొల్లు రవీంద్ర, సత్య ప్రసాద్, ఆనం రామనారాయణ రెడ్డి,నాదెండ్ల మనోహార్,కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్,రాం ప్రసాద్‌రెడ్డి, నారాలోకేష్,డోలా వీరాంజనేయులు,గుమ్మడి సంధ్యారాణి,కొలను పార్థసారధి,వంగలపూడి అనిత,బిసి జనార్ధనరెడ్డి,నిమ్మల రామానాయుడు,వాసంశెట్టి సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు.

## 31 లోపు ఆస్తి పన్ను బకాయిలు చెల్లించండి, వడ్డీలో 50 శాతం రాయితీని పొందండి

### -పురపాలక శాఖ అడిషనల్ డైరక్టర్ అనురాధ,

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆస్థి పన్ను బకాయిలు ఈ నెల 31 లోపు చెల్లించాలని, గడువు లోపు ఒకే సారి ఏకమొత్తంలో చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు పురపాలక శాఖ అడిషినల్ డైరక్టర్ సి. అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని పుంపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో ఇంటి పన్ను, ఖాళీ స్థలాలపై పన్నులు సకాలంలో అనగా మొదటి అర్థ సంవత్సరానికి జూన్, రెండవ అర్థసంవత్సరానికి డిసెంబర్ లోపు పన్ను చెల్లించని వారు 2శాతం వడ్డీ తో చెల్లించాల్సి ఉంటుందన్నారు. అయితే పన్ను చెల్లింపుదారుల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు, పురపాలక సంఘాలలో పేరుకుపోయిన పన్ను బకాయిల వసూళ్లు మెరుగుపరుచుటకు, ఆస్థి పన్ను, ఖాళీ స్థలంపై పన్నులు ఈ నెల 31 లోపు ఏకమొత్తంలో ఒకే సారి చెల్లించిన వారికి వడ్డీపై 50 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. కావున పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పిఠాపురంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు మంజూరయ్యాయి. నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు లభించాయి. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌వేదికగా వివరించారు.ఈ వంతెన నిర్మాణానికి తాను వాగ్దానం చేసానన్నారు.ఇప్పుడు నిధులు మంజూరు కావడం,పరిపాలనా అనుమతులు ఇవ్వడంతో తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో తాను ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చానని గుర్తు చేశారు. ఉప్పాడ -సామర్లకోట రహదారిలో రైల్వే క్రాసింగ్ కారణంగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ చెప్పారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే వాహన రాకపోకలు సులభతరం అవుతాయని... ప్రజల ప్రయాణ సమయం సులభతరం అవుతుందని అన్నారు. కేంద్ర రహదారి మౌలిక వసతుల నిధి ఖిసేతు బంధన్‌ఖ్ పథకంలో భాగంగా ఈ నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు. వంతెన నిర్మాణం త్వరగా పూర్తికావాలని ఆశిస్తున్నానని తెలిపారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంపిపి స్థానాలకు నేడు ఎన్నికలు

**అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ కారణాల వల్ల ఖాళీగా పడిన ఐదు ఎంపిపి స్థానాలకు నాలుగు వైస్ ఎంపిపి స్థానాలకు గురువారం ఎన్నికలు జరుగుతున్నాయి. ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లో భారీగా పోలీసులు మోహరించారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల పోలీసు, రెవెన్యూ అధికారులు ఇందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. చనిపోవడం, రాజీనామా చేయడం, తదితరకారణాల వల్ల ఖాళీపడిన ఎంపిపి, వైస్ ఎంపిపి స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రొద్దం, గాండ్లపెంట, రామగిరి, కణేకల్లు, కంబదూరు, ఎంపిపి స్తానాలకు ఉరవకొండ, పెద్దపప్పూరు, యల్లనూరు, రాయదుర్గంలలో ఉప ఎంపిపి స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ మండలాల్లో ఇప్పటి వరకు వైసిపి వరే ఎంపిపిలుగా వైస్ ఎంపిపిలుగా ఉన్నారు. గురువారం జరిగే ఉప ఎన్నికల్లో ఎంపిపి, వైస్ ఎంపిపి స్థానాలకు సంబంధించి ఎన్నికల ఫలితాలు మారుతాయా, లేక ఆ పార్టీవారే కొనసాగుతారా అన్నది చర్చనీయాంశంగా మారింది. అధికార తెలుగుదేశం పార్టీ వారు బలప్రయోగం చేసి వైసిపి వారిని ఎక్కడైనా తమవైపు తిప్పుకునే ప్రయత్నాలు ఉన్నాయా, లేదా అన్నది తెలియాల్సి ఉంది. రాప్తాడు నియోకవర్గం రామగిరి మండలానికి సంబంధించి ఎంపిపి స్థానానికి గురువారం ఎన్నిక జరగనుంది. ఈ

### భారీ పోలీసు బందోబస్తుతో ఏర్పాట్లు

### రామగిరిలో ఉద్రిక్త పరిస్థితులు

పరిస్థితుల్లో బుధవారం రామగిరి మండల కేంద్రంలో టిడిపి, వైసిపి వర్గీయులు ఒకరిపై మరొకరు రాళ్లదాడులకు దిగారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితులను అదుపులోకి తీసుకురావాల్సి వచ్చింది. రామగిరి ఎంపిపి ఎన్నిక గురువారం జరగనుండటంతో వైసిపి వర్గీయులు బుధవారం మధ్యాహ్నం విప్ పత్రాలు అందించేందుకు మండల కేంద్రానికి వచ్చారు. అదే సమయానికి టిడిపి వర్గీయులు కూడా అక్కడకు రావడంతో ఒకరికొకరు మాటమాట పెరిగి గొడవకు దిగారు. వైసిపి వర్గీయులు వచ్చిన వాహనాన్ని టిడిపి వర్గీయులు ధ్వంసం చేశారు. టిడిపి వర్గానికి చెందిన యాదగిరి బొలేరాను వైసిపి వర్గీయులు ధ్వంసం చేశారు. దీనిపై ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. వైసిపి వర్గీయులు తక్కువగా ఉండటంతో, తెలుగుదేశం నాయకులు గుంపులుగా రావడంతో పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సిఐ శ్రీధర్, రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ గొడవను సర్దుమనిచే ప్రయత్నం చేశారు. వెంటనే డిఎస్పీ హేమంత్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని ఇరు వర్గీకులను అక్కడి నుంచి పంపించేశారు. అయితే తాము అధికారంలో ఉన్నా ఇంకా ప్రతిపక్షంలో ఉన్నట్లు తామపై దాడులకు దిగుతున్నారని, టిడిపి వర్గీయులు ఆరోపించగా తమపై దాడి చేసి తామే దౌర్జన్యం చేశ్వామంటూ టిడిపి వర్గాలు మాపై నింధలు వేసి కేసుల్లో ఇరికించేందుకు యత్నిస్తున్నారని వైసిపి వర్గీయులు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన విషయం తెలుసుకున్న ఎస్పి రత్న వెంటనే రామగిరికి చేరుకుని అక్కడి పరిస్థితులను సమీక్షించారు.

గురువారం జరగనున్న ఎన్నికకు అక్కడ అధికారులతోనూ పోలీసులతో సమీక్ష నిర్వహించారు. దాదాపు 300 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. రామగిరి మండల పరిషత్ కార్యాలయం పోలీసుల ఆధీనంలోకి వెళ్లింది. నేడు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. సంఘటనపై కూడా ఇరు వర్గీయుల ఫిర్యాదులను స్వీకరించి సమాచారాన్ని సేకరించి విచారణ జరిపి చర్యలు చేపడుతామని తెలిపారు.

## బ్యాంకింగ్ మోసాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధితులకు ఆర్థికంగా చేయూత నివ్వాలి

### రాజ్యసభలో వైఎస్సార్సీ ఎంపి మేడా రఘునాథ్ రెడ్డి

**రాజంపేట అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త** దేశంలో బ్యాంకింగ్ రంగంలో పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్నాయని రాజ్యసభలో వైసీపీ ఎంపి మేడా రఘునాథరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.202425 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో దేశంలో జరిగిన వేలకోట్ల బ్యాంకింగ్ మోసాలకు గురించి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ మోసాల నుంచి బాధితులు గట్టెక్కాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఆర్థికంగా చేతునిచ్చి ఆదుకోవడమే ప్రత్యామ్నాయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బుధవారం బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు 2024 పై రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బ్యాంకింగ్ రంగం సంవత్సరాలుగా నక్షత్రాల రేటుతో వృద్ధి చెందుతోందన్నారు. అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా ఈ బిల్లును స్వీకరించడానికి ఈ బిల్లును స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. భారతదేశంలో బ్యాంకింగ్ మోసాల కేసులు 202425 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగంలో 27 పెరిగి 18,461 కేసులకు చేరుకున్నాయి. అంతేకాక గమును దు సంవత్సరం ఇదే కాలంలో 14,480 కేసులు నమోదయ్యాయి. 20 2425 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో పాల్గొన్న మొత్తం మొత్తం దాదాపు ఎనిమిది రెట్లు పెరిగి 21, 367 కోట్లకు చేరిందని వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్లో జరిగిన అగ్రిగోల్డ్ కుంభకోణం గురించి ఈ కుంభకోణంలో ఇక్కడ వైసిపి అధినేత సీఎంగా జగన్ మోహన్ రెడ్డి బాధితులను ఆదుకోవడానికి ప్రత్యక్ష రాష్ట్ర జోక్యాన్ని నిర్ధారించే అపూర్వమైన చర్య తీసుకుందన్నారు. 10.40 లక్షల మంది బాధితులకు 667 కోట్లు విడుదల తీసి ఆదుకున్నట్టు తెలిపారు.



## మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు ఓలుపల్లి మోహనరంగాకు రిమాండ్

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం టీడీపీ కార్యాలయంపై 2023 ఫిబ్రవరి 20న జరిగిన దాడి కేసులో విజయవాడ కోర్టు ఏప్రిల్ 9 వరకు రిమాండ్ విధించింది.రాజమహేంద్రవరం పోలీసులు మంగళవారం స్థానికంగా అతన్ని అదుపులోకి తీసుకొని గన్నవరం, సీఐడీ పోలీసులకు అప్పగించారు. నిందితుడిని తొలుత గన్నవరానికి తర్వాత విజయవాడ సీఐడీ కార్యాల యానిక హాజరు పరిచారు.నేడు విజయవాడలోని సీఐడీ కోర్టులో పోలీసులుహాజరు పరిచారు.ఈ కేసు లో నిందితుడు తన న్యాయవాది ద్వారా ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించాడు. విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు అతనికి బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది.దీంతో ఏ1గా ఉన్న రంగా అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. వంశీపై నేరారోపణ కేసుల్లో రంగా కీలకంగా వ్యవహరించారనేది పోలీసుల అభియోగం.ఈ క్రమంలో ఆయన పట్టుబడ్డారు.టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో రంగా పాత్రపై సిఐడి పోలీసులు విచారణ చేపట్టారు.

# ఎమ్మెల్యే గ్రీవెన్స్‌లో భూసమస్యల గోల: నిర్దేశిత కాలపరిమితిలో పరిష్కారం

**శ్రీకాళహస్తి,మార్చి 26 ప్రభాతవార్త** ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పంచాయతీరాజ్ అతిథి గృహంలో 'గ్రీవెన్స్‌డే'ను నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ప్రజలు తమ భూ సమస్యను పరిష్కరించాలంటే మొర బెట్టుకున్నారు. అయితే ప్రభుత్వ లక్ష్యం ప్రతి సమస్యను నిర్దేశిత కాల పరిమితిలో పరిష్కారిస్తామని సమస్యల్లేని నియోజకవర్గంగా తీర్చి దిద్దుటకు అధికారులు సహాకరించాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కోరారు. వచ్చి భూ సమస్యను వివరించిన వారికి ఎంఎల్ఏ గత వైకాపా పాలనలో మీ భూములకు ఎసరు పెట్టారని దాంతోనేడు కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని తమపై నమ్మకంతో కొల్లలు ఆర్జీలతో పాటు బాధితులు బయటకు వచ్చి మొరబెట్టుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రతి బుధవారం ఆయా ప్రాంతాల్లోని ఎంఎల్ఏలు గ్రీవెన్స్ డేను నిర్వహించుటకు ఆదేశించారని ఈ నేపథ్యంలో తాను ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ఎంఎల్ఏ వివరించారు.ఈ దర్బార్‌లో కొల్లలుగా భూ సమస్యలు వచ్చాయని వివరించారు. కొందరు ఇంటి స్థలాలను కబ్జా చేసారని కొందరు మీడియా వారు అప్పటి అధికార పార్టీ ముసుగులో పదుల సంఖ్యలో ఆక్రమించుకున్నారని వివరించారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో భూ సమస్యలు కొల్లలుగా ఉన్నాయన్నారు. ఈ ంరెండు మండలాలు శ్రీకాళ హస్తి పట్టణానికి సమీపంలో ఉండటంతో ప్రభుత్వ భూములతో పాటు ప్రజల భూములను కూడా కబ్జాచేసారని ఎంఎల్ఏ వివరించారు. ఇక మీదట ప్రతి సోమవారం ఆర్‌డిఓ సారథ్యంలో గ్రీవెన్స్ డేను నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంఎల్ఏ వివరించారు. వచ్చేనెల 15న నియోజకవర్గంలో 9 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధికి సంబంధించి 'శ్వేత పత్రం'విడుదల చేస్తామని ఎంఎల్ఏ ప్రకటించారు. అలాగే రాబోవు ఏడాది చేపట్టబోయే ప్రగతికి సంబందించి కూడా ప్రణాళికలు విడుదల చేస్తామని సుధీర్‌రెడ్డి వివరించారు. మే మాసంలో గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హాయాంలో ఆపివేసిన టిడ్కో ఇళ్ళను పూర్తి చేసి దానితో గ్రీవెన్స్‌డేలో సమస్యలు వింటున్న ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి.పాటు కొత్త పెన్షన్లను కూడా అందిస్తామని వివరించారు. గత పాలకుల హాయంలో ఇళ్ళు,స్థలాలు పొందిన వారు ఒక సారి వెరిఫికేషన్ చేసుకొని తరువాత ఇళ్ళు నిర్మించుకోవాలని ఎంఎల్ఏ పిలుపు నిచ్చారు.



'గ్రీవె న్స్‌డే'లో సమస్యలు వింటున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

# భారతదేశం గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

### - సిఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి

**కుప్పం, మార్చి 26 ప్రభాతవార్త** సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణలు, పరిశోధనలు, ఆర్థిక పరంగా భారతదేశం గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆకాంక్షించారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా గుడుపల్లె మండలంలోని అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులను ఉద్దేశించి ఆసక్తికర ప్రసంగం చేశారు. భారతదేశ భవిష్యత్తు యువతేనని యువత దేశం గర్వపడేలా ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. విద్య అనేది ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని భావించిన సిఎం చంద్రబాబునాయుడు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తారన్నారు. ఆర్థికం, విద్య, పరిశోధనలతో దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన భావించారన్నారు. ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ అందుబాటులో వచ్చిందని సెల్‌ఫోన్లు, వివిధ రకాల గాడ్జెట్‌లు ఉన్నాయని అయితే వీటిని యువత మంచికి మాత్రమే వినియోగించాలని ఓ తల్లిగా తాను చెబుతున్నానని సూచించారు. తన మనవడు దేవాన్ష్ కూడా టెక్నాలజీని ఎంతమేర వాడాలో అంతమేర మాత్రమే వాడుతాడని పేర్కొన్నారు. ఎఐ, ఓటిటి వంటి టెక్నాలజీని ఎంతవాడాలో అంతే వినియోగించాలన్నారు. ప్రపంచం జనాభాలో రెండో స్థానంలో ఉన్న భారతదేశం టెక్నాలజీ రంగంలో 53వ ర్యాంకులో ఉందన్నారు. 2023లో సైన్స్ మరియు టెక్నాలజీలో పేటెంట్లు పొందడంలో ఆరోస్థానంలో ఉందన్నారు. యువత అంకితభావంతో నూతన ఆలోచనలతో ముందుకుసాగాలని సూచించారు.

# తిరుమల సమాచారం

## అన్నమాచార్యవిగ్రహానికి వంశీకుల అభిషేకం

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమాచార్య వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం తిరుమలలోని అన్నమయ్యవిగ్రహానికి ఆయన వంశీకులు అభిషేకం నిర్వహించారు. ఉదయం అన్నమయ్య విగ్రహానికి విశేష అభిషేకాలు జరిపించి, పూజలు చేశారు. అన్నమాచార్య వంశస్థులు తాళ్ళపాక రాఘవ అన్నమాచార్యులు. తాళ్ళపాక భరద్వాజ్, తాళ్ళపాక హయగ్రీవ నారాయణాచార్యులు, కంచి రాజేశ్, పడితి ప్రేమ్‌కుమార్,భజనమండలి సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.



## వేడుకగా అన్నమయ్యసం కీర్తనలు

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి :** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై 32వేల సంకీర్తనలు రచించి, ఆలపించిన తొలి తెలుగువాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమాచార్యుల జీవితం పరమపావనమని, స్వామివారి కీర్తిని దశదిశలావ్యాప్తిచేసిన ఆయన సేవలు అజరామరమని అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు తెలిపారు. అన్నమయ్య వర్ధంతి వేడుకలను బుధవారం సాయంత్రం నారాయణగిరి ఉద్యానవనాల్లో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇక్కడ శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి ఊంజల్‌సేవ నిర్వహించారు. అన్నమాచార్య గోష్ఠిగానం చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. తిరిగి అక్కడ నుండి స్వామివారు ఆలయంకు చేరుకున్నారు.

## టిటిడి ట్రస్టులకు భారీగా పెరిగిన విరాళాలు

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి :** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సేవాభావంతో కూడా విద్య,వైద్య రంగాల్లో విశేష సేవలందిస్తున్న విషయం విదితమే. ఇందు కోసం టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు భారీగా విరాళాలందజేస్తుండటం తెలిసిందే. గత తొమ్మిదిరోజుల్లో వివిధ ట్రస్టులకు 26.85కోట్లరూపాయలు విరాళాలందాయి. ఇందులో అత్యధికంగా శ్రీవారి ఆలయ నిర్మాణట్రస్ట్‌కు 11.67కోట్లు, ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు 6.14కోట్లు, బాలాజీ ఆరోగ్యవరప్రసాదిని ట్రస్ట్‌కు 4.88కోట్లు విరాళాలు అందినట్లు టిటిడి సమాచారం. తాజాగా బుధవారం దాత టిటిడి విద్యాదానట్రస్ట్‌కు 1.01కోట్ల రూపాయలు డిడిలను అందజేశారు. రాజమహేంద్రవరంకు చెందిన తిరుమల విద్యాసంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు 1.01కోట్ల రూపాయలు విరాళాలను టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: శ్రీ నర్రా దేవి ప్రసాద్ చౌదరి, తండ్రి: ఎన్. నరసింహారావు, డోర్ నెం.4-123/8, ద్వారకా నగర్, బి డి కాలనీ, తంగెళ్ళమూడి గ్రామం, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా - 534005.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.23-05-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.22-05-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.36,99,521/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల తొంభై తొమ్మిది వేల ఐదు వందల ఇరవై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.23.05.2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.01.08.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.07-08-2023న (ఈనాడు : ఏలూరు జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు హన్స్ ఇండియా: విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.23-05-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు
పశ్చిమగోదావరి జిల్లా, వట్లూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పెదపాడు మండలం, వట్లూరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సౌభాగ్యలక్ష్మి గుడి రోడ్డు ఎదురుగా, డోర్ నెం. 4-93తో, ఎల్‌పి నెం.382/1986, ఆర్.ఎస్.నెం.191/5, 191/6, 191/7, 190/2 & 190/3 లోని ప్లాట్ నెం.7 & 12 లతో మొత్తం 704.96 చ॥గ॥లు (353 చ॥గ॥లు + 351 చ॥గ॥లు) స్థల విస్తీర్ణంలో 32 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో "చలసాని రెసిడెన్సీ అపార్ట్‌మెంట్" క్రింది అంతస్తు నందు 980 చ॥అ॥లు (కామన్ ఏరియా & కార్ పార్కింగ్ ఏరియాతో సహా) విస్తీర్ణంతో గల ఆర్‌సిసి రూఫ్డ్ నివాస డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నెం.జి-02 యావత్తు ఆస్తి శ్రీ నర్రా దేవి ప్రసాద్ చౌదరి, తండ్రి : నరసింహారావు గారికి చెందినది. (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.5465/2018, తేది.16.05.2018 ప్రకారం). అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు : 33 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం.13 యొక్క మిగిలిన స్థలం కొంతమేర మరియు పి. చంద్రమోహన్ భవనం ఫ్లాట్ నెం.08 కొంతమేర, పడమర: 40 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ఓపెన్ స్పేస్. ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు : కామన్ కారిడార్, ఫ్లాట్ నెం.జి-03 మరియు లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.జి-03, ఉత్తరం : కామన్ కారిడార్, ఓపెన్ టు స్కై.

తేది: 28-10-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: మెస్సర్స్ విశ్వనాథ్ సీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ తమ్మన విశ్వనాథ రావు, డి.నెం.2/1/39, 2వ అంతస్తు, రూమ్ నెం.2, రామ్స్ ప్లాజా, జె.పి.రోడ్డు, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534202. వేరొక చిరునామా: డి.నెం.6-147, తోటవారి వీధి, రాయలం రూరల్, రాయలం రోడ్డు దగ్గర, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534202. శ్రీ తమ్మన విశ్వనాథ రావు, మేనేజింగ్ డైరెక్టర్: మెస్సర్స్ విశ్వనాథ్ సీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, తండ్రి: శ్రీ టి.రామలింగేశ్వర రావు, ఫ్లాట్ నెం.106, యస్‌యల్‌వి టవర్స్ అపార్ట్‌మెంట్స్, వినాయక గుడి దగ్గర, మెయిన్ రోడ్డు, రాయలం గ్రామం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా -534208. శ్రీ తుల నారాయణ రావు, డైరెక్టర్: మెస్సర్స్ విశ్వనాథ్ సీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.13-200, సంధ్యాల వారి వీధి, అత్తిలి (గ్రామం మరియు మండలం), పశ్చిమ గోదావరి జిల్లా-534134. శ్రీ తమ్మన విశ్వనాథ రావు, తండ్రి: శ్రీ టి.రామలింగేశ్వర రావు, ఫ్లాట్ నెం.106, యస్‌యల్‌వి టవర్స్ అపార్ట్‌మెంట్స్, వినాయక గుడి దగ్గర, మెయిన్ రోడ్డు, రాయలం గ్రామం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా -534208. శ్రీ తుల నారాయణ రావు, డి.నెం.13-200, సంధ్యాల వారి వీధి, అత్తిలి (గ్రామం మరియు మండలం), పశ్చిమ గోదావరి జిల్లా-534134. శ్రీమతి వోలేటి విజయ కుమారి, భర్త: వి.వెంకట సుబ్రమణ్యం, డి.నెం.20-105,జడ్.పి.హైస్కూల్ దగ్గర, ఆకివీడు గ్రామం మరియు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235. శ్రీ వోలేటి మోహన్ నాగ వెంకట తేజ, తండ్రి: వి.వెంకట సుబ్రమణ్యం, డి.నెం.20-105, జడ్.పి.హైస్కూల్ దగ్గర, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534235.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.04-04-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.31-03-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.4,39,42,059.83 పై (అక్షరాల నాలుగు కోట్ల ముప్పై తొమ్మిది లక్షల నలభై రెండు వేల యాభై తొమ్మిది రూపాయల ఎనభై మూడు పైసలు మాత్రమే) + తేది.01.04.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా అస్తి నెం.1 & 2లను తేది.15.09.2022న & ఆస్తి నెం.3 & 4లను తేది.14.09.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.18-09-2022న (సాక్షి : గుంటూరు & పశ్చిమ గోదావరి జిల్లా ఎడిషన్స్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విజయవాడ & తాడేపల్లిగూడెం ఎడిషన్స్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.04-04-2022న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు
ఆస్తి నెం-1: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం యస్ఆర్ఓ, ఆకివీడు గ్రామం, సమీప డోర్ నెం. 20-105, ఆర్‌యస్ నెం.307/3లోని 435.60 చ॥గ॥లు లేదా 364 చ॥మీ॥ల నివాస ఖాళీ స్థలం శ్రీ వోలేటి మోహన్ నాగ వెంకట తేజ, తండ్రి: వి.వెంకట సుబ్రమణ్యం గారి పేరున గల ఆస్తి. (డాక్యుమెంట్ నెం.3494/2010, తేది.22-11-2010 ప్రకారం). హద్దులు: తూర్పు: శ్రీ సామంతుల సుబ్బారావు మరియు ఇతరులకు చెందిన స్థలం-72".6' అ॥లు, పడమర: శ్రీ వోలేటి వెంకట సుబ్రమణ్యం గారి స్థలం మరియు భవనం-72".6' అ॥లు, ఉత్తరం: యల్లబండి వెంకటేశ్వర రావు గారి స్థలం-69".9 అ॥లు, దక్షిణం: పంచాయితీ రోడ్డు-69".9' అ॥లు.
ఆస్తి నెం-2: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం యస్ఆర్ఓ, ఆకివీడు గ్రామం, ఆర్‌యస్ నెం.307/3బిలోని 194 చ॥గ॥లు లేదా 162 చ॥మీ॥ల స్థలం మరియు అందు నిర్మించిన ఇల్లు శ్రీమతి వోలేటి విజయ కుమారి, భర్త: వి.వి.సుబ్రమణ్యం గారి పేరున గల ఆస్తి. (డాక్యుమెంట్ నెం.2735/2010, తేది.30-08-2010 ప్రకారం). హద్దులు: తూర్పు: శ్రీ వోలేటి వెంకట నారాయణ గారికి చెందిన స్థలం-118 లింక్స్, పడమర: ఇందుకూరి నారాయణ రాజు గారికి చెందిన స్థలం-34 లింక్స్, ఉత్తరం: యల్లబండి వెంకటేశ్వర రావు గారికి చెందిన స్థలం-118 లింక్స్, దక్షిణం: పంచాయితీ రోడ్డు-34 లింక్స్.
ఆస్తి నెం-3: ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, తాడికొండ యస్ఆర్ఓ, తాడికొండ మండలం, కాతేరు గ్రామం, సర్వే నెం.148/1లోని మొత్తం 2780 చ॥గ॥ల విస్తీర్ణంలో 39.41 చ॥గ॥ల అవిభాజ్యపు, అనిర్దేశపు వాటాతో భవ్య ఫార్చ్యూన్ డైమండ్ అపార్ట్‌మెంట్ నందు రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.306 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు కార్ పార్కింగ్‌తో సహా గల ఆస్తి మెస్సర్స్ విశ్వనాథ్ సీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి పేరున కలదు. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.2717/2021, తేది.16-08-2021 ప్రకారం). స్థలమునకు హద్దులు: తూర్పు: కొల్లి సాంబశివ రావు ఇతరులకు అమ్మిన ఆస్తి, పడమర: శ్రీ వాసిరెడ్డి జయరామయ్య ఇతరులకు అమ్మిన ఆస్తి, ఉత్తరం: శ్రీ వాసిరెడ్డి జయరామయ్య మరియు వెలగ కుంటుంబంకు చెందిన ఆస్తి, దక్షిణం: డి.నెం.1లోని కొప్పురావూరు గ్రామం పొలిమేర డొంక. ఫ్లాట్‌నకు హద్దులు: తూర్పు: కామన్ కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.
ఆస్తి నెం-4: ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, తాడికొండ యస్ఆర్ఓ, తాడికొండ మండలం, కాతేరు గ్రామం, సర్వే నెం.148/1లోని మొత్తం 2780 చ॥గ॥ల విస్తీర్ణంలో 39.41 చ॥గ॥ల అవిభాజ్యపు, అనిర్దేశపు వాటాతో గల భవ్య ఫార్చ్యూన్ డైమండ్ అపార్ట్‌మెంట్ నందు రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.310 మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు కార్ పార్కింగ్‌తో సహా గల ఆస్తి మెస్సర్స్ విశ్వనాథ్ సీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి పేరున కలదు. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.2718/2021, తేది.16-08-2021 ప్రకారం). స్థలమునకు హద్దులు: తూర్పు: కొల్లి సాంబశివ రావు ఇతరులకు అమ్మిన ఆస్తి, పడమర: శ్రీ వాసిరెడ్డి జయరామయ్య ఇతరులకు అమ్మిన ఆస్తి, ఉత్తరం: శ్రీ వాసిరెడ్డి జయరామయ్య మరియు వెలగ కుంటుంబంకు చెందిన ఆస్తి, దక్షిణం: డి.నెం.1లోని కొప్పురావూరు గ్రామం పొలిమేర డొంక. ఫ్లాట్‌నకు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.

తేది: 06-08-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# 4వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉంది

**పామాయిల్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం**
**తలసరి ఆదాయం రూ.4లక్షలకుపైగా సాధాన లక్ష్యం**
**కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రికి వివరించిన**
**ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**



**ఏలూరు, మార్చి , 26 : ప్రభాతవార్త :** ఏలూరు జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి 4 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సిద్ధంగా ఉందని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. జిల్లా కలెక్టర్ల సదస్సు రెండవ రోజున ముఖ్యమంత్రికి ఏలూరు జిల్లా ప్రగతి గురించి ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాలో పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు స్థాపించడానికి ముందుకొచ్చే వారికోసం భూములు సిద్ధంగా ఉన్నాయన్నారు. వ్యవసాయ రంగంలో, పర్యాటక రంగంలో ఏలూరు జిల్లాను అభివృద్ధి చేయడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లా జిడిపి ని 15 శాతం లక్ష్యంగా నిర్ణయించామని, దీనిలో వ్యవసాయం నుండి 67 శాతం, పారిశ్రామికంగా 8 శాతం, 25 శాతం సేవారంగాలలో అభివృద్ధి ద్వారా సాదించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్వా, ఉద్యానవనాలు పంటల నుండి అభివృద్ధికి మంచి అవకాశాలున్నాయన్నారు. జిల్లాలో పామాయిల్ విస్తృతంగా సాగుచేయడానికి ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. ద్వారాకా తిరుమల ఆలయంతో పాటు జిల్లాలోని మిగిలిన ఆలయాలు, పొరుగు జిల్లాల్లోని దేవీపట్నం గండిపోచమ్మ ఆలయం, పాపికొండలు తదితర ప్రాంతాలన్నీ ఉదయం నుంచి సాయంత్రం లోపు చూసి వచ్చేలా ప్రణాళికలు రూపొందించి పర్యాటకులను ఆకర్షిస్తున్నామన్నారు. తలసరి ఆదాయం రూ.4 లక్షలు సాధన లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నామన్నారు. జిల్లాలో మామాడి రైతులు ఎక్కువగా ఉన్నారని, వారికి తగిన ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు.

# పోలవరం ప్రాజెక్టులో నేడు చంద్రబాబు





**ఏలూరు ప్రభాతవార్త పోలవరం :** పోలవరం ప్రాజెక్టులో అత్యంత కీలకమైన డయాఫ్రం వాల్ జగన్ ప్రభుత్వ అశ్రద్ధ వల్ల దెబ్బతిన్నదని కొత్తగా నిర్మించేందుకు 990 కోట్ల రూపాయలు తిరిగి వెచ్చించాల్సి వచ్చిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టులో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన పోలవరంలో ఉన్నందున మంత్రి రామానాయుడు ప్రాజెక్టులో వివిధ పనులను సమీక్షించారు. ఏలూరు జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి ఎస్పీ తదితరు ఉన్నతాధికారులు కూడా ప్రాజెక్టులోనే ఉన్నారు. గతంలో చంద్రబాబు 18 నెలలు కష్టపడి డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే, జగన్ విధ్వంసం చేశారన్నారు. జగన్ నిర్వాహకం వల్ల కొత్తగా 990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మించాల్సి వస్తోంది. గత ఐదేళ్ల పోలవరం ఆలస్యం కావడం వల్ల రాష్ట్రం ఆర్థికంగా 50 వేల కోట్ల రూపాయలు నష్టపోయాం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చంద్రబాబు కేంద్రాన్ని ఒప్పించి 12,157 కోట్ల రూపాయలు నిధులు సాధించారు. చంద్రబాబు కృషితోనే పోలవరం ప్రాజెక్ట్ కు, నేటికి రూ. 5052 కోట్ల నిధులు అడ్వాన్స్ గా రావడం జరిగింది. నాడు జగన్ ప్రభుత్వం కేంద్రం విడుదల చేసిన పోలవరం రియంబర్స్మెంట్ నిధులను సైతం దారిమళ్లించి ప్రాజెక్ట్ ను విధ్వంసం చేసింది. నేడు డబుల్ ఇంజన్ సర్కార్ ఫలితాలు, పోలవరం పనుల ప్రగతిలో కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ నిపుణుల కమిటీ,, , లను ఎప్పటికప్పుడు సమన్వయపరచుకుంటూ 2027 డిసెంబర్ కు ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పూర్తి చేసేలా, డిజైన్స్ కు అనుమతులు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు



# ఎరువుగా గుర్రపుడెక్క ఆకు ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సహం



**భీమవరం మార్చి 26 ప్రభాతవార్త :** సాగు నీటి కాలవల్లో విస్తారంగా పెరిగే గుర్రపుడెక్క ఆకును ఎరువుగా మార్చి సద్వినియోగం చేసుకునే దిశగా కృషి చేస్తున్నామని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ దిశగా ముందుకొచ్చే సంస్థలకు ప్రోత్సహించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలెక్టర్ల సదస్సులో ఆమె తమ జిల్లా ప్రగతి గురించి వివరించారు. పశ్చి మ గోదావరి జిల్లాలో సాగునీటి కాలువల్లో గుర్రపుడెక్క ఆకు విపరీతంగా పెరుగుతుందని, ఇది సాగునీటి ప్రవాహానికి కూడా ఇబ్బందికరంగా ఉంటుందని, అయితే ఈ గుర్రపు డెక్క ఆకును ఎరువుగా మార్చే దాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా అటు

# మండల పార్టీ అధ్యక్షుడిగా జానీ కి అవకాశం కల్పించాలి



కైకలూరు మార్చి 26(ప్రభాతవార్త) :తెలుగుదేశం పార్టీలో త్వరలో జరగబోయే సంస్తాగత నియమాకాల్లో టౌన్ అధ్యక్షుడిగా వున్న మహమ్మద్ జానీ ని కైకలూరు మండలపార్టీ అధ్యక్షుని గా అవకాశం కల్పించాలని తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యలందరిని సోషల్ మీడియా ద్వారా బుధవారం కోరారు. అలాగే గడిచిన 20 సంవత్సరాలనుండి పార్టీలో క్రియాశీలకంగా నిజాయితితో నిబద్ధతతో పార్టీ అదేశాలను తూచతప్పకుండా పార్టీకోసం పనిచెస్తున్నారు.పార్టీలో ప్రస్తుతం పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతున్నాని అది మీ అందరికి తెలిసిన విషయమే అన్నారు. అలాగే తాను కోరుకునే మండలపార్టీ అధ్యక్ష పదవికి తాను అర్హుడని ధీమా వ్యక్తం చేశారు. ఎందుకంటే ఇప్పటివరకు నామినేట్ పదవి ఏది కూడా తనకు రాలేదు కాబట్టి మండల పార్టీ అధ్యక్షుడుగా సమర్ధవంతంగా పనిచేయగలనని మీరందరూ అనుకుంటే తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ తనకు మద్దతు ఇవ్వగలరని జానీ కోరారు.

## పోలవరంలో 20 లీటర్ల సారా స్వాధీనం - 1200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

**చాట్రాయి, మార్చి 26, ప్రభాతవార్త :** చాట్రాయి మండలం పోలవరం గ్రామములో బుధవారం జరిపిన దాడులలో 1200 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 20 లీటర్ల నాటు సారాయిని స్వాదిన పరచుకొన్నట్లు ఏలూరు జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్ండెంట్ జి పాండురంగారావు చెప్పారు. పోలవరం గ్రామమునకు చెందిన పజ్జూరి బాల కృష్ణ, పోలగని దుర్గా రావు ఇద్దరిని అదుపులోనికి తీసుకోని వీరికి బెల్లం సప్లై చేస్తున్న సుగ్గల రవి కుమార్ పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడులలో ఈ.యస్.టి.ఆఫ్. సబ్ ఇన్స్పెక్టర్ కే.యండి. ఆరిఫ్, సిబ్బంది, వీఆర్ఏ యాకోబ్,



పోలవరం సచివాలయ మహిళ కానిస్టేబుల్ కమల కుమారి పాల్గొన్నారు.

# బిల్డింగ్ పై నుండి పడి ప్రమాదం



**వేలేరుపాడు, ప్రభాతవార్త :** వేలేరుపాడు మండలం కమ్మరిగూడెం నివాసి మిడియం.చినబాబు 19 సం. మంగళవారం రాత్రి 1గం సమయం లో పిట్ట గోడ లేని బిల్డింగ్ పైన నిద్రిస్తున్న తను నిద్ధరలో దొర్లి పై నుండి కిందకు పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. తెల్లవారుజమున నాలుగు గంటల సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఫోన్ చేయడంతో హుటా హుటిన 108 వాహనంలో ఆస్పత్రికి తీసుకువచ్చి ప్రాథమిక చికిత్స చేసారు. నడుం భాగం నుండి కాళ్ళ వరకు స్పర్శ లేని కారణంగా జంగారెడ్డిగూడెం హాస్పిటల్ కి, అక్కడ నుండి విజయవాడ హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగింది. పేసెంట్ కుటుంబ సభ్యులు పేదవారు కావడంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఎవరైనా సహాయం చేయదలసిన వారు పేసెంట్ సోదరుడు నవీన్ ఫోన్ పే నంబర్ (9676635247) కి ఫోన్ పే ద్వారా ఆర్థిక సహాయం చేయగలరని కుటుంబ సభ్యులు కోరుచున్నారు.

# అడవిలా మారిన ప్రధాన మురికి కాలువ

**మొగల్తూరు మార్చి 26 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన మొగల్తూరు. కేపీ పాలెం నార్త్ పంచాయతీ పరిధిలో రాజుగారి ఒడ్డు వద్ద మూడవ బ్రాంచ్ మురికి కాలువ అడవుల తయారైంది బుధవారం ప్రజలు మాట్లాడుతూ ఈ కాలువ వేములదీవి కేపీ పాలెం నార్త్ ముత్యాలపల్లి మోడీ కొత్త కాయల తిప్ప పలు గ్రామాలన కలుపుకుంటూ గొల్లపాలెం వద్ద కలుస్తుంది ఈ కాలువ నీఅనుసరించి కొన్ని వేల ఆక్వా సాగు చేస్తున్నారు మరియు వ్యవసాయ భూమి చేస్తున్నారు ఈ కాలువ అడవిల మారడంతో చేపల వేట పై ఆధారపడ్డ కొన్ని వేల అగ్నికుల క్షత్రియ కుటుంబాలు జీవనోపాధి లేక రోడ్డున పడ్డాయి దేనిని ప్రభుత్వం వెంటనే స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి



కాలువ మరమ్మతులు చేయించి ఉపాధి కోల్పోయిన అగ్నికుల క్షత్రియ కుటుంబాల ను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు


# అమ్మా ...... ఇది మన నగరం తీరు !

- నాలుగేళ్ళు గడిచినా ఒక్క పని కాలేదు.
- పట్టణమంతా పందులు , కుక్కలు , ఆవులు.
- అన్నీ మాటలే తప్ప పని శూన్యం.
- కౌన్సిల్‌లో కౌన్సిలర్ల కంఠ శోష.





**ప్రభాతవార్త నరసాపురం.:** పట్టణంలో పారిశుద్య పరిస్థితి దయనీయంగా ఉంది. వీధుల్లో చెత్త గుట్టలుగా పేరుకుని ఉంది. ఆరు ట్రాక్టర్లలో మూడు ట్రాక్టర్లే పనిచేస్తున్నాయి. 23, 24, 27 వార్డుల సచివాలయంలో మహిళా ఉద్యోగులు ఎక్కువ. వారికి కనీసం బాత్రూమ్‌లు లేవు. వీధుల నిండా కుక్కలు, పందులు ఆవులు. వాటిని నివారించడానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయనవసరంలేదు . కానీ ఏ పని జరగడంలేదు. ఒకే ఒక్క రోడ్డు అడిగినా ఈ నాలుగేళ్ళలో మీరు అది చేయలేదు.. చివరకు నా సొంత డబ్బుతో వేసుకోవాలేమో . శానిటరీ అధికారి నుంచి ప్రమోషన్‌పై మున్సిపల్ కమీషనర్ ఇక్కడకి వచ్చానని చెప్పారు. పట్టణ పారిశుద్యం ఘోరాతిఘోరంగా ఉంది. ఎక్కడ పది నిమిషాలు నిలబడలేము. దోమలు పీక్కుతింటున్నాయి. అమ్మా ... మన నగరం పరిస్థితి ఇదీ . అంటూ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొత్తపల్లి భుజంగరాయుడు (నాని) జీరో అవర్‌లో తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. ఆయనే కాదు చాలా మంది కౌన్సిలర్లు తమ వార్డు దుస్థితిని చెబుతూ తీవ్ర ఆవేదన వెలుబుచ్చారు. జిల్లెళ్ళ దిలీప్ మాట్లాడుతూ వైయస్ఆర్ నగర్‌లో 720 ఇళ్ళు ఉన్నాయని వారం రోజుల నుండి చెత్త తీయడంలేదని మున్సిపల్ సిబ్బంది వెళ్ళి రుస్తుంబాదలోని పంచాయితీలో గల హెండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్ వద్ద పనిచేయడం విడ్డూరంగా ఉందన్నారు. రెండు స్థలాలకు పెన్సింగ్ వేయడానికి రూ.7 లక్షలు నిధులు కేటాయించడం సరికాదని సిరి లేఅవుట్‌లో గల స్థలానికి పెన్సింగ్ వేసి రక్షించు కోకపోతే నష్టపోతామని హెచ్చరించారు. 6వ వార్డు కౌన్సిలర్ పతివాడ పద్మ మాట్లాడుతూ గడపగడపకు కార్యాక్రమంలో భాగంగా రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం కాంట్రాక్టర్‌కు ఈరోజుకు ఒక్క రూపాయి చెల్లించలేదని కాంట్రాక్టర్ పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. జనరల్ ఫండ్స్ నిధుల ద్వారా అతనిని ఆదుకోవాలని కోరారు. 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి మాట్లాడుతూ వార్డులో మంచినీటి సమస్య రాకుండా వేసవి నీటి ఎద్దడిని ప్రణాళికబద్దంగా ఎదుర్కోవాలన్నారు. 30వ వార్డు కౌన్సిలర్ శ్యామల వార్డు సమస్యలను వివరిస్తూ అమృతా స్కీమ్‌లో నిర్మించిన చెరువు పనులు పూర్తి చేయలేకపోవడం వల్ల ఆడుకునే పిల్లలు ప్రాణాంతక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. వార్డులో రైల్వే స్తలం సమస్య అలాగే ఉ ందన్నారు. 29వ వార్డు కౌన్సిలర్ డ్రెయిన్ సమస్యను వివరించారు. కౌన్సిలర్ కావలి రామసీత మాట్లాడుతూ ఓఎన్‌జిసి వద్ద గల హైవే ఆనుకుని ఉన్న రోడ్డు సమస్యను ఈరోజు వరకు పరిష్కరించలేదని అన్నీ మాటలే తప్ప పని శూన్యం అన్నారు. కల్వర్టు పని ఈరోజుకు పూర్తిచేయలేదని మండిపడ్డారు. అజెండాలోని అంశాలపై తొలుత కౌన్సిలర్లు కోటిపల్లి సురేష్, వన్నెంరెడ్డి శ్రీనివాస్, కొత్తపల్లి నానీ , వైస్ చైర్యన్ నాగినీ ఎం. కృష్ణవేణి తదితరులు మాట్లాడారు. సభ్యుల ప్రశ్నలకు బర్రె శ్రీ వెంకట రమణ బదులిప్పించారు. కమీషనర్ అంజయ్య , డి.ఇ, ఎ..ఇ, ఆర్ఐ సభ్యుల ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.



## ఉప ముఖ్యమంత్రి మొగల్తూరు షెడ్యూలులేదు అధికారులుమాత్రం వస్తారు



**ప్రభాతవార్త నరసాపురం:** 28 న పవన్ పెషీ అధికారులు మాత్రమే మొగల్తూరు వస్తున్నారని ఎమ్మెల్యే నాయకర్ స్పష్టం చేశారుఈనెల 28న మొగల్తూరులో చేపట్టాల్సిన అభివృద్ధి, మౌలిక వసతులు పై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెషీ అధికారులు వచ్చి వినతులు స్వీకరిస్తారని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తెలిపారు. గ్రామస్థులు నుండి వినతులు స్వీకరించి వాటిని దశల వారీగా పరిష్కరిస్తారని అయన వివరించారు. పవన్ మొగల్తూరు వస్తున్నారనే ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

## రంజాన్ మాసం సందర్భంగా బుల్లి మస్తాన్ దాతృత్వం

# వెయ్యి మందికి నిత్యవసరాలు పంపిణీ

**ప్రభాతవార్త నరసాపురం:** వైసిపి అధికార ప్రతినిధి స్థానిక సీనియర్ నాయకుడు షేక్ బులు మస్తాన్ అన్సారి తదితరు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా దాతృత్వాన్ని చాటారు. వెయ్యి మందికి పైగా పేద మధ్యతరగతి కుటుంబాలకు బియ్యం పప్పులు వస్తువులు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పప్పుల రామారావు తదితరులు పాల్గొని పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా బుల్లి మస్తాన్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష



చేస్తూ ఉన్నదాంట్లో పేదలు పలువురికి దాన ధర్మాలు చేయడం గొప్ప దైవకార్యం అన్నారు. మాధురి రెస్టారెంట్ నిర్వాహకులు అన్సారి ఆయన సోదరులు పాల్గొన్నారు. మహిళలకు కిట్స్ పంపిణీ చేశారు. రాష్ట్ర నాయకులు ఎంఎ షరీఫ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరిమిల్లి



**అత్తిలి -మార్చి26 ( అత్తిలి వార్త ):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతసామరస్యాన్ని కాపాడుతూ అన్ని వర్గాల ప్రజల అవసరాలు తీర్చే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. అత్తిలి ముస్లిం జమాత్ మసీదులో బుధవారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడ్జెట్‌లో రూ. 5,434 కోట్లు ముస్లిం సోదరుల అబివృద్ధికి కేటాయించినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో రద్దు చేసిన ఎన్నో పథకాలను తిరిగి అమల్లోకి తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత బడ్జెట్ కంటే రూ. వెయ్యి కోట్లు అదనంగా కూటమి ప్రభుత్వం కేటాయింపులు చేశారంటే ముస్లింల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి తెలుస్తోందన్నారు. త్వరలో ఇమాంలకు గౌరవ వేతనం రూ. 15 వేలు అందజేయడానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేశారని చెప్పారు. ముస్లింల పిల్లలు విదేశాల్లో చదువుకునేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేశారనీ, విదేశీ విద్యకు రూ. 25 కోట్లు, ఇమాంలు, మౌంజాల వేతనాలకు రూ. 90 కోట్లు, హజ్ యాత్రకు రూ. 14 కోట్లు కేటాయించగా గుంటూరులో హజ్ హౌస్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న మసీదులు, ఈద్గాలు, షాదీఖానాల మరమ్మతుల కోసం నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మైనార్టీ సబ్‌ప్లాన్ ద్వారా పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. 2014 నుంచి 2019 వరకు తాను అధికారంలో ఉండగా తణుకు నియోజకవర్గంలోని మసీదులు, షాదీఖానాల అభవృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణరావు , షేక్ ఏడుకొండలు మహమ్మద్ హబిబుద్దీన్ , పోలిశెట్టి చంటి , ఆల్తి సత్యనారాయణ , బోడపాటి సూర్యచంద్రరావు , కొరిపల్లి హరి తదితరులు పాల్గొన్నారు .మసీదు పెద్దలు ఎమ్మెల్యే రాధా కృష్ణ ను సత్కరించారు. కూటమి నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# టిడిపి మండల పార్టీ అధ్యక్షుడిగా జానీ ని ప్రకటించాలి

కైకలూరు **మార్చి 25 (ప్రభాతవార్త) :** తెలుగుదేశం పార్టీలో త్వరలో జరగబోయే సంస్తాగత నియమాకాల్లో టౌన్ అధ్యక్షుడిగా వున్న మహమ్మద్ జానీ ని కైకలూరు మండలపార్టీ అధ్యక్షుని గా అవకాశం కల్పించాలని తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యలందరిని సోషల్ మీడియా ద్వారా మంగళవారం కోరారు. అలాగే గడిచిన 20 సంవత్సరాలనుండి పార్టీలో క్రియాశీలకంగా నిజాయితితో నిబద్ధతతో పార్టీ అదేశాలను తూచతప్పకుండా పార్టీకోసం పనిచెస్తున్నారు.పార్టీలో ప్రస్తుతం పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతున్నాని అది మీ అందరికి తెలిసిన విషయమే అన్నారు. అలాగే తాను కోరుకునే మండలపార్టీ అధ్యక్ష పదవికి తాను అర్హుడని ధీమా వ్యక్తం చేశారు. ఎందుకంటే ఇప్పటివరకు నామినేట్ పదవి ఏది కూడా తనకు రాలేదు కాబట్టి మండల పార్టీ అధ్యక్షుడుగా సమర్ధవంతంగా పనిచేయగలనని మీరందరూ అనుకుంటే తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ తనకు మద్దతు ఇవ్వగలరని జానీ కోరారు.

# కూటమి ప్రభుత్వంలో మొగల్తూరు గ్రామం అభివృద్ధి

మొగల్తూరు మార్చి 26 (ప్రభాతవార్త) మండల కేంద్రమైన మొగల్తూరు. కూటమి ప్రభుత్వం సహకారంతో మొగల్తూరు గ్రామం మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఏర్పడ్డాయని రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపెల్లి సుబ్బారాయుడు అన్నారు బుధవారం సాయంత్రం మొగల్తూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సహకారంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో మొగల్తూరు గ్రామం త్వరలో మరింత అభివృద్ధి చెందుతుందని దానికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు సమన్వయంతో తయారుచేసి ఈనెల 28న పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వచ్చి ప్రత్యేక అధికారులు డిపిఆర్ అందిస్తారని ఆయన తెలిపారు పవన్ కళ్యాణ్ మొగల్తూరు గ్రామం అభివృద్ధిపై



దృష్టి సారించడంతో మొగల్తూరు గ్రామ ప్రజలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు మొగల్తూరు గ్రామ ప్రజల తరఫున పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ ఉపసర్పంచ్ బోనం నరసింహారావు ఎంపీడీవో త్రిశూలపాని మొగల్తూరు నీటి సంఘం అధ్యక్షులు ముక్కు పుల్లయ్య నాయుడు ప్రభుత్వ శాఖ అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జిల్లా కోఆర్డినేటర్ కీర్తి కిరణ్

కాళ్ళ మార్చి26, (ప్రభాతవార్త) :ఎన్టీఆర్ వైద్య సేవలు ప్రతివారు సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి కిరణ్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంను సందర్శించి పి.ఎం.జె.ఎ.వై. కార్డులు పంపిణీ గురించి సమీక్షించారు. ఎన్టీఆర్ వైద్య సేవలు ఏఏ హాస్పిటల్లో ఏఏ వైద్య సేవలు అందిస్తున్నారు వివరాలను ఎఫ్. పి. సి. క్యాంపులో ప్రదర్శించాలని సూచించారు.

## రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు

తణుకు, మార్చి 26(ప్రభాత వార్త): రైతులంటే గౌరవం లేదు... సొసైటీలో మీకు పనేంటి అంటున్నారని... సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా సభ్యులు వేరే సొసైటీకు వెళ్లిపోతున్నారంటూ తణుకు మండలం పైడిపర్రు సొసైటీ పరిధిలోని రైతులు సంబంధిత అధికారులపై ధ్వజమెత్తారు. బుధవారం పైడిపర్రు సొసైటీ సర్వసభ్య సమావేశంలో రైతులు మండిపడ్డారు. సొసైటీ ప్రత్యేక అధికారి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎంఎం రెహమాన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పైడిపర్రు సహకారం సంఘం అధికారి, సిబ్బంది తీరు రైతుల ఆగ్రహానికి గురి చేసింది. రైతులంటే పట్టింపులేనితనం, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ధ్వజమెత్తారు. ఈ నేపధ్యంలో సోసైటీ ఇంచార్జి కార్యదర్శి యుగంధంరావును మార్పు చేసి నూతన కార్యదర్శిని



నియమించాలని సమావేశంలో రైతులందరూ తీర్మానం చేశారు

## నూతన కౌలు రైతుల చట్టం తీసుకురావాలి

లింగపాలెం చింతలపూడి మార్చ్ 26 ప్రభాతవార్త.... నూతన కౌలు రైతుల చట్టం తీసుకురావాలి కౌలు రైతు సంఘం ఏలూరు జిల్లా సమితి డిమాండ్. నూతన కౌలు రైతులు చట్టం తీసుకురావాలని రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా చింతలపూడి మండలం మల్లాయగూడెం రేచర్ల రైతు భరోసా కేంద్రాల్లో కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దంతా కృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 9 మాసాలు కావస్తున్న కవులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా ఉందని ఇప్పటికే రెండు పంటలు పూర్తయి మరలా జూన్ కి సీజన్ ప్రారంభమవుతున్న ఇప్పటికే కౌలు రైతులు చట్టం పట్ల కూటమి ప్రభుత్వానికి శ్రద్ధ లేదని కౌలు రైతులను గుర్తించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారో అర్థం కావడం లేదని మే నెలలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఇస్తానంటున్నా రైతు భరోసా



కౌలు రైతులకు ఎగ్గొట్టే విధంగానే రాష్ట్ర ప్రభుత్వ విధానం ఉందని తక్షణం గ్రామాల్లో కౌలు రైతులను గుర్తించి రైతు అంగీకారం లేకుండా గుర్తింపు కార్డు ఇచ్చి వీరికి రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం రైతులకు ఇచ్చే సబ్సిడీలు అన్నీ కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### త్వరలో హ్యూమన్ రైట్స్ మండల కార్యవర్గం ఏర్పాటు జిల్లా అధ్యక్షుడు కుమార్ వెల్లడి



మొగల్తూరు మార్చి 26(ప్రభాతవార్త) మండల కేంద్రమైన మొగల్తూరు. పశ్చిమగోదావరి జిల్లా ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎం వై జె కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం పాత కాలువ నందు షారోను చర్చి వద్ద జరిగింది జిల్లా అధ్యక్షుడు కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు పశ్చిమగోదావరి జిల్లాలో నరసాపురం మొగల్తూరు ఎలమంచిలి మండలాలకు చెందిన అధ్యక్షులను నియమించడం జరిగిందని త్వరలో పశ్చిమగోదావరి జిల్లాలో గల అన్ని మండలాల్లోనూ మండల శాఖ కార్యవర్గాలను చేయనున్నట్లు ఆయన వెల్లడించారు అన్ని మండలాల్లోనూ కార్యవర్గాలు ఏర్పాటు చేసి హ్యూమన్ రైట్స్ ముఖ్య ఉద్దేశాలను ఆచరణలోనికి తీసుకువచ్చేందుకు తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు

## ఘనంగా కబడ్డిదినోత్సవము


నూజివీడు, మార్చ్ 26 ప్రభాతవార్త: శ్రీ అన్నే రామ కృష్ణయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లి లో బుధవారం కబడ్డి దినోత్సవము నిర్వహించడమైనది. 6 గ్రూప్ లు గా విభజించి ఆటలకు సంభందించి క్విజ్ పోటీలు నిర్వ హించడమైనది. ప్రథమ, ద్వితీయ బహుమతులు అందించడంజరిగినది. బహుమతులను జీవశాస్త్రఉపాధ్యాయుని మనోహరము, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ లక్ష్మి అందించడం జరిగినది. ప్రథమబహుమతి మేఘన, శివ చరణ్,వినయ్, గీతిక.ద్వితీయ బహుమతి హర్ష,జగదీష్,రాకేష్, అరవింద. ఇన్ చార్జ్ ఉపాధ్యాయుడు రవీంద్ర మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మార్చి 24 న




కబడ్డిదినోత్సవము జరుపు కుంటామని, భారత దేశంలో ప్రజలు కబడ్డి ఆటను ఎక్కువుగా ఆదరిస్తారని తెలిపారు.

## పోలేరమ్మని దర్శించుకున్న ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు

కాళ్ళ మార్చి 26(ప్రభాతవార్త) : కోరిన కోర్కెలు తీర్చే గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారి జాతరలో భాగంగా కలశాభిషేకాలు నిర్వహించటం అభినందనీయమని ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ మంతెన రామరాజు అన్నారు. మండలంలోని కాళ్ళకూరులో పోలేరమ్మ జాతర కలశాభిషేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బుధవారం అమ్మవారికి కళాశాభిషేకం వేద మంత్రాలతో, మేళ తాళాలతో నిర్వహించారు.



## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి

ఏలూరు టౌన్ , మార్చి 26,ప్రభాత వార్త :పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై సమగ్ర విచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు పి జీవన్ కుమార్ డిమాండ్ చేశారు. ఏలూరులోని సత్రంపాడులో గల గెత్సేమనే సెంట్రల్ చర్చిలో పాస్టర్ అసోసియేషన్ వారు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జీవన్ కుమార్ మాట్లాడుతూ యావత్ భారతదేశనికి దిగ్భ్రాంతికి గురిచేసిన ప్రవీణ్ ప్రగడాల మృతి చాలా బాధాకరమని అన్నారు. విజయవాడ నుంచి రాజమండ్రి వెళ్లే మార్గంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల హైవేపై రక్తపు మడుగులో మృతి చెంది ఉన్నారు. గత నెల రోజుల క్రితం ఆయన సోషల్ మీడియా వేదికగా తనకు ప్రాణహాని ఉందని చెప్పడం, చెప్పిన నెలరోజులకే ఆయన మృతి చెందడం అనుమానాలకు తావిస్తుందని అన్నారు. అదేవిధంగా ఆయన హెల్మెట్ పెట్టుకొని



ఉన్నా సరే మొఖంపై బలమైన గాయం ఎలా తగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ప్రొటెక్షన్ బిల్లును తీసుకురావాలని కోరుతున్నామన్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతి పై సమగ్ర విచారణ జరిపించి వారి కుటుంబాలకు తగిన న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

## సీనియర్ జర్నలిస్టు వాసాకు మాతృ వియోగం



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : సీనియర్ జర్నలిస్ట్ ఐజేయు జాతీయ కౌన్సిల్ మెంబర్ వాసా సత్యనారాయణ మాతృమూర్తి కోటి నాగమ్మ (88) బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆమె మృతి చెందారు. ఆమె మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే జంగారెడ్డిగూడెం పట్టణ, మండలంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు,మీడియా ప్రతినిధులు, సేవా సంఘాల నాయకులు ,అధికారులు ఆమె మృతి దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పలువురు సంతాపం ప్రకటించారు.

## ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయాలు వినియోగించండి

భీమవరం మార్చి 26 ప్రభాతవార్త : ప్లాస్టిక్ ను నిషేదించాలని, వాటికి ప్రత్యామ్నాయంగా జిల్లా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని వాటినే వినియోగించుకోవాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక భీమవరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో బార్డోలి స్కూల్ విద్యార్థులతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ గంధం శ్రీదేవి, ఉపాధ్యాయులు ఉమా శంకర్, కే జ్యోతి మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధంపై నేటి విద్యార్థులు యువత దృష్టి సారించాలని, ప్లాస్టిక్ వాడకంతో ఎన్నో అనర్థాలున్నాయన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా ఎన్నో వస్తువులు



వచ్చాయని, గుడ్డ సంచులనే వాడాలని కోరారు. అనంతరం బ్యాంక్ కాలనీలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు.

## కొల్లేటికోటలో శ్రీ పెద్దింటి అమ్మవారి హుండీ లెక్కింపు

కైకలూరు,మార్చి 26(ప్రభాతవార్త) :మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానం నందు బుధవారం తనిఖీ అధికారి దేవాదాయ ధర్మాదాయ శాఖ గుడివాడ వారి పర్యవేక్షణలో హుండీలు తెరచి లెక్కించారు. సదరు దేవాలయ సిబ్బంది సేవా సమితి వారిచే హుండీలు తెరచి లెక్కించగా 43 రోజులకు గాను రూ:15,25,615 ఆదాయం వచ్చినదని తెలిపారు. అలాగే గోకర్ణపురము గ్రామంలో వేంచేసియున్న గోకర్ణేశ్వర స్వామి వారి దేవస్థానము నందు హుండీలను తెరచి లెక్కించగా 11 నెలల 8 రోజులకు గాను రూ:26,519 ఆదాయం వచ్చినదని ఆలయ కార్య నిర్వహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు.



## టీడీపీ లోకి చేరిన వార్డ్ సభ్యులు



అత్తిలి – మార్చి 26 ( ప్రభాత వార్త ):అత్తిలి మండలం కె.సముద్రపుగట్టు గ్రామానికి చెందిన ఇద్దరు వార్డు సభ్యులు బుధవారం తెలుగుదేశం పార్టీ లోచేరారు. . గ్రామానికి చెందిన ఒకటో వార్డు సభ్యులు మల్లుల వరలక్ష్మి, పదో వార్డు సభ్యులు వీరమల్ల నాగవేణిలు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సమక్షంలో పార్టీ లో చేరారు. . వీరికి పార్టీ కండువాలు కప్పిన ఎమ్మెల్యే రాధాకృష్ణ సాదరంగా ఆహ్వానించారు. గత ప్రభుత్వ విధానాలతో విసిగిపోయి ఎమ్మెల్యే రాధాకృష్ణ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వారు వెల్లడించారు.గ్రామ టీడీపీ అధ్యక్షుడు మెంతు రాజకుమార్ , గుడాల కాంతారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

### నవోదయాకు జల్లికాకినాడ విద్యార్థులు ఎంపిక





అత్తిలి – మార్చి 26 ( ప్రభాత వార్త ): గణపవరం మండలం జల్లికాకినాడ నెంబర్ 2 పాఠశాల కు చెందిన ఇరువురు విద్యార్థులు ఎస్. మధు జి . రాజీవ్ లు నవోదయ విద్యాలయాకు ఎంపికయ్యారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు ఎల్ . నాగలక్ష్మి ,బి. స్వరాజ్యలక్ష్మి ఇతర ఉపాధ్యాయులను మండల విద్యాధికారి జి. బాలయ్య అభినందించారు.

## 28 న విద్యుత్ వినియోగదారుల సమావేశం .

అత్తిలి – మార్చి 26 ( ప్రభాత వార్త ): అత్తిలి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదికను ఈ నెల 28 న ఉదయం ఏర్పాటుచేసినట్లు తణుకు విద్యుత్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు. సిజిఆర్ ఎఫ్ చైర్మన్ డాక్టర్ బి. సత్యనారాయణ సాంకేతిక సభ్యులు బి. సురేఖారాణి ఆర్థిక సమస్యలపై షేక్ బాబర్ తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరిస్తారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### సారా రహిత ఆంధ్రప్రదేశ్ సాధించాలి



చాట్రాయి, మార్చ్ 26, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలోని నరసింహారావు పాలెం చనుబండ, గుడిపాడు, పర్వతపురం, చిన్నంపేట గ్రామాలలో నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ కోసం ప్రభుత్వం నూతనముగా ప్రవేశ పెట్టిన నవోదయం 2.0 అనే కార్యక్రమము ను ఏలూరు జిల్లా అసిస్టెంట్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సి హెచ్ అజయ్ కుమార్ సింగ్ అద్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో సర్పంచ్ అధ్యక్షతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి ఈ కమిటీల ద్వారా గ్రామాలలో ఎవరైనా నాటు సారాయి తయారు చేసిన, అమ్మిన రవాణా చేసిన, వారి వివరాలు తెలియజేస్తామని చెప్పారు. నరసింహారావు పాలెం,చనుబండ, C.గుడిపాడు, పర్వతపురం, చిన్నంపేట గ్రామాలను నాటు సారాయి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ఈ గ్రామ కమిటీల లక్ష్యంగా నిర్ణయించినట్లుగా ఏలూరు జిల్లా అసిస్టెంట్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సి హెచ్ అజయ్ కుమార్ సింగ్ తెలిపారు. అనంతరం నరసింహారావు పాలెం చనుబండ, %జ%.గుడిపాడు, పర్వతపురం, చిన్నంపేట గ్రామాలలో నాటు సారాయి రహిత ప్రచార రథం ద్వారా గ్రామాలలో ప్రచారం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్రం పరీక్ష ప్రశాంతం

పోడూరు, మార్చి–26, ప్రభాతవార్త: పెనుగొండ మండలంలో 10 భౌతిక శాస్త్రం పరీక్ష బుధవారం ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్షకు మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలకు 1085 విద్యార్థులకు గాను, 1969 విద్యార్థుల పరీక్ష రాశారు. 16 మంది విద్యార్థులు హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

## ఎమ్మెల్యే రోషన్ కుమార్ తో ఎస్సీ కార్పొరేషన్ ఈ డి ముక్కంటి భేటీ

జంగారెడ్డిగూడెం,ప్రభాత వార్త: ఇటీవల ఏలూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నియమితులైన ఎం.ముక్కంటి బుధవారం చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ సమర్థ వంతంగా పనిచేసి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలన్నారు.



### వడ్డీ రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: ఆస్తి,ఖాళీ స్థలాల పన్ను బకాయిలు ఉన్నవారు. ఈ నెల 31వ తేదీ లోగా పన్నులు చెల్లించి 50 శాతం వడ్డీ రాయితీని పొందవచ్చునని జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం కమిషనర్ కె.వి.రమణ తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని పట్టణంలోని పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఢిల్లీ వెళ్లిన ఐటిడిఏ పిఓ

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: కె.ఆర్ పురం ఐటిడిఏ పిఓ రాములు నాయక్ మంగళవారం ఢిల్లీ వెళ్ళారు. అక్కడ జాతీయ ఎస్ సి కమిషన్ లో జరుగుతున్న సమావేశంలో పాల్గొంటారని, ఏజెన్సీలోని సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై నివేదికలను అందజేసేందుకు ఆయన వెళ్లినట్లు ఐటిడిఏ వర్గాలు తెలిపాయి.

# 108 గంటల పంచాంగ పుస్తకాలతో

## బాలత్రిపుర సుందరి దేవికి అలంకరణ

భీమవరం మార్చి 26 ప్రభాతవార్త :ఉగాది పండుగను పురస్కరించుకుని భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారికి 108 గంటల పంచాంగ పుస్తకాలతో ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్వర్యంలో ఎపి రాష్ట్ర పురోహిత గౌరవాధ్యక్షులు యమిజాల లక్ష్మి నరసింహ మూర్తి ల అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 108 గంటల పంచాంగ పుస్తకాలతో పూజ చేసి భక్తులకు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, బాల త్రిపుర సుందరి మహిళ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## పెండింగ్ పనుల వేగవంతానికి చర్యలు చేపట్టండి.

**ఏలూరు, మార్చి 26,ప్రభాత వార్త :**
ఆంధ్రప్రదేశ్ లో నేషనల్ హైవేకి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు చేపట్టాలని రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి వినయ్ కుమార్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఈ మేరకు దిల్లీలోని కార్యాలయంలో అదనపు కార్యదర్శి వినయ్ కుమార్ ను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు. నేషనల్ హైవేకి సంబంధించి పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు, నిధులు మంజూరు చేయాల్సిన అభివృద్ధి పనులు, కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్న ప్రతిపాదనలపై అదనపు కార్యదర్శి వినయ్ కుమార్ తో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకుంటూ జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించి నిధుల మంజూరులో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ పుట్టా మహేష్



కుమార్ విన్నవించారు.

## చింతపాడుకు తపన ఫౌండేషన్ ద్వారా మంచినీటి ట్యాంకర్

మండవల్లి మార్చి 26(ప్రభాతవార్త) :ఏలూరు జిల్లాలో నీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత ట్యాంకర్లు ఏర్పాటు చేసి తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి సీతారామాంజనేయ చౌదరి చేస్తున్న సేవలు అభినందనీయమని బిజెపి నాయకులు గుమ్మడి చైతన్య అన్నారు. బుధవారం మండవల్లి మండలం చింతపాడు పరిసర ప్రాంతాల్లో నీటి ఎద్దడి ప్రాంతాల్లో ఉచిత త్రాగునీరు అందించేందుకు స్థానికుల విజ్ఞప్తి మేరకు తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి స్పందించి అందజేసిన తపన ఫౌండేషన్ మంచినీటి ట్యాంకర్ ను చింతపాడు గ్రామంలో బిజెపి నాయకులు గుమ్మడి చైతన్య చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మడి చైతన్య మాట్లాడుతూ 2008 నుండి తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి సీతారామాంజనేయ చౌదరి తాగునీరు, విద్య కు అధిక ప్రాధాన్యం ఇచ్చి చేస్తున్నటువంటి సేవా చేస్తున్నారని గారపాటి చౌదరి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా




అధ్యక్షులు కీర్తి వెంకట రాంప్రసాద్ , సర్పంచ్ ఘంటసాల మహావిష్ణు, రుద్రరాజు సత్యనారాయణ రాజు, ముంగర ఏడుకొండలు పుల్లపురు గ్రామం పెద్ద కాట్రగడ్డ శంకర్రావు, కొవ్వాడలంక గ్రామ పెద్ద ఘంటసాల రాములు, ఘంటసాల వెంకట నాగరాజు, సైదు ఆనంద్ బాబు,బండి దివాకర్, తానంకి నాగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## కందుల సౌజన్యకు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం గోల్డ్ మెడలు

లింగపాలెం మార్చ్ 26 ప్రభాతవార్త.... జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఏలూరు జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి కందుల కేశవరావు కుమార్తె కందుల సౌజన్య 2021 2023 విద్యా సంవత్సరాలలో ఎంబీఏ కోర్సును పూర్తి చేసి, అత్యున్నత గ్రేడ్ పాయింట్స్ సాధించడం వలన మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వారు అత్యున్నత ప్రోత్సాహ పురస్కారమైన గోల్డ్ మెడలను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ తరుపున కందుల సౌజన్యకు వారి కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు.



## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా జరిగే ధర్నాలో పాల్గొనండి.

లింగపాలెం చింతలపూడి మార్చ్ 26 ప్రభాతవార్త ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఈనెల తరఫున విజయవాడలో నిర్వహించే ధర్నాకు ముస్లిం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు సందర్భంగా చింతలపూడిలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ఉన్న ముస్లింల మనోభావాలను దెబ్బతీసేలా బిల్లును ముస్లింల ఆర్థిక మూలాలు దెబ్బతింటాయని అన్నారు. చేయడానికే కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు ప్రవేశపెట్టిందని ,జమాతే ఇస్లామీ హింద్ తెలియజేస్తున్నాయని అన్నారు



ముస్లింల హక్కులను కాల రాయడానికి 29వ తేదీన ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు సమాజం యావత్తు తరలి రావాలని మొహమ్మద్ రఫీక్ పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లు వలన దేశంలో కేంద్రం ప్రవేశ పెట్టిందని, ఈ బిల్లు ద్వారా ముస్లింల పూర్వీకులు ఇచ్చిన ఆస్తులను హరింప ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు .కేంద్ర ప్రభుత్వం బిల్లు సవరణలు చేయడం కాకుండా పూర్తి బిల్లును ఉపసంహరించుకోవాలని జమతే ఇస్లామి హింద్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ముస్లింలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు మతపరమైన హక్కులు ఉన్నాయని వాటిని ఈ బిల్లు ద్వారా రూపుమాపడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు . ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు ఈనెల 27వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం అందించే ఇఫ్తార్ విందును ముస్లిం సమాజం బహిష్కరించాలని కోరారు.

### ఫాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి - బ్రదర్ గుత్తుల సాల్మన్ దొర

పెనుమంట్ర, మార్చి–26, ప్రభాతవార్త:తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం మండలం కొంతమూరు, దివాన్ చెరువు వెళ్ళే ఫోర్త్ బ్రిడ్జి పెట్రోల్ బంక్ సమీపంలో విగత జీవిగా వెలుగు చూసిన క్రైస్తవ ఆరాధకులు, ప్రముఖ క్రైస్తవ ఆధ్యాత్మిక ప్రసంగికులు ప్రగడాల ప్రవీణ్ అనుమానాస్పద మృతిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని క్రైస్తవ సంక్షేమ సంఘం బ్రదర్ గుత్తుల సాల్మన్ దొర బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ మృతిపై క్రైస్తవులకు, అభిమానులకు, ప్రజల్లో అనేక అనుమానాలున్నాయన్నారు. సత్య క్రైస్తవ ప్రచార కారణంతో మృతికి కారణం అయ్యారనే సందేహాలు వ్యక్తమవు తున్నాయన్నారు.హిందూ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధ మున్నగు సర్వమత వర్ణ వర్గ ప్రజలతో మమేకమై నిలిచిన స్వచ్ఛ భారత దేశంలో కుల,మత పరమైన దూషణలు, దాడులు, హత్యలు రాజ్యాంగ ప్రగతికి దోహదం కావని ఆవేదన వ్యక్తం చేశారు.



## విద్యార్థులకు వసతులు కల్పించడానికి దాతలు ముందుకు రావాలి

లింగపాలెం చింతలపూడి మార్చ్ 26 ప్రభాతవార్త.... ముక్కంపాడు గ్రామంలో విద్యార్థులకు వసతులు కల్పించటనికి దాతలు ముందుకు రావాలి అని ముక్కంపాడు ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ నాయక్ అన్నారు. చింతలపూడి మండలం ప్రగడవరం ముక్కంపాడు గ్రామంలో వేసవి కాలంలో అంగన్వాడీ, పాఠశాల విద్యార్థుల కు ఫ్యాన్ లేక ఇబ్బందులు తెలుసుకొని చింతలపూడి మానవతా స్వచ్ఛంద సంస్థ సహాయ సహకారాలాతో ఫ్యాన్ లు బహుహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కి దాతలు



అందరూ సహకరిస్తే మంచి ఫలితాలు వస్తాయి అని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ వెంకమ్మ, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రతి సమస్యను పరిష్కరించాలి

### ఎంపీపీ పోచమ్మ

జీలుగుమిల్లి, మార్చి–26, ప్రభాతవార్త: అధికారులు ప్రతి సమస్యను వచ్చే సర్వసభ్య సమావేశానికల్లా పరిష్కరించాలని జీలుగుమిల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు కోర్స పోచమ్మ, జడ్పిటిసి వసంతరావు అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా పోచమ్మ, వసంతరావు మాట్లాడుతూ మండలంలో ఎక్కడపడితే అక్కడ బెల్టు దుకాణాలు ఉన్నాయని, వాటిని అరికట్టాలని ఎక్సైజ్ అధికారికి సూచించారు. ఇందుకు ఆమె బెల్టు దుకాణాలకు సంబంధించి సమాచారం ఇస్తే చర్యలు చేపడతామని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా మండలంలో కొత్తగా వేసిన సీసీ రహదారులకు గ్రావెల్ ప్యాకింగ్ చేయట్లేదని, ఇందువల్ల వాహనాలు ఎదురైనప్పుడు రహదారి అంచులు విరిగిపోయి చివరకు రహదారి పాడైపోతుందని, కనుక త్వరితగతిన గ్రావిల్ ప్యాక్ చేయాలని



పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఏఈ రామానుజంకు సూచించారు. ఇందుకు ఆయన సమాధానం ఇస్తూ సమస్య వాస్తవం అని, ప్రతి సిసి రహదారికి గ్రావిల్ ప్యాక్ చేస్తామని హామీ ఇచ్చారు. ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారి మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న సచివాలయ నిర్మాణాలను పూర్తి చేసినందుకు చర్యలు చేపడతామన్నారు.

# హీరోయిన్లపై తగ్గని వివక్ష.. ఇండస్ట్రీలో ఆడేసుకుంటారు'




బాలీవుడ్, టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో చేస్తున్న తమన్నా తన కెరియర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. కాస్త రూటు మార్చి గ్లామర్ మెరుపులతో రచ్చచేస్తుంది. సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభంలోనే బోల్డ్ యాక్టింగ్‌తో అభిమానులతో పాటు నార్మల్ ఆడియన్స్ మతులు పోగొట్టింది. అప్పటివరకు టాలీవుడ్‌లో క్లీన్ హీరోయిన్‌గా మంచి పేరు తెచ్చుకున్న తమన్నా భాటియా బాలీవుడ్లో అడిగిపెట్టి సంచలనంగా మారింది. లస్ట్ స్టోరీస్ 2, జీకర్దా, వంటి సినిమాలు సిరీస్‌లతో ఆడియన్స్ మైండ్ పోగొట్టింది. తన రూమర్డ్ బాయ్ ఫ్రెండ్ విజయ్ వర్మతో ఈ హాట్ టాపిక్‌గా మారింది. ఇక తమన్నా మాట్లాడిన విషయానికి వస్తే, చిత్ర పరిశ్రమలో హీరోయిన్లపై వివక్ష కొనసాగుతుందని ఆమె అభిప్రాయ పడ్డట్టు తెలుస్తుంది. హీరోయిన్లకు వేతనాలు ఇచ్చే విషయంలో పలువురు ఆడేసుకుంటున్నారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. మన సినిమాలకు ప్రస్తుతం మంచి పేరు దక్కుతున్నప్పటికీ, హీరోలకు దీటుగా హీరోయిన్లు పనిచేస్తున్నప్పటికీ సరైన వేతనం అందట్లేదు అన్నారు. హీరోలకు సమానంగా హీరోయిన్లకు కూడా పారితోషికాలు ఇవ్వడంలో పలు సంస్థలు వివక్ష చూపిస్తున్నాయని అభిప్రాయపడింది. అంతేకాదు మిగిలిన విషయాలోనూ లింగ వివక్ష కొనసాగు తూనే ఉందని మండిపడింది. మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలని సూచించింది. ఇప్పటికైనా ఇండస్ట్రీలో హీరోయిన్లకు హీరోలతో సమాన వేతనాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరింది. హీరోలకు దీటుగా హీరోయిన్లకు క్రేజ్, మార్కెట్లో వారి సినిమాలకు డిమాండ్ ఉన్నప్పటికీ వేతన వ్యత్యాసంలో మాత్రం మార్పు రావడం లేదన్నారు. విమెన్ ఎంపవర్మెంట్ గురించి మాట్లాడుతున్న సందర్భంలో తమన్నా బాటియా ఇలాంటి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలు అన్ని రంగాల్లోనూ తమ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత తమపైనే ఉందని సూచించింది. అయితే తమన్నా వేతన వ్యత్యాసం పై మాత్రం అసంతృప్తిని వ్యక్తం చేసింది. అయితే తను టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీలో పనిచేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో తను ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసిందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఏదేమైనా ఇండస్ట్రీలో మాత్రం హీరోయిన్లకు వేతనాల్లో, గుర్తింపులో హీరోలకు ఇచ్చే స్థాయిలో మాత్రం ఉండడం లేదని తెలిపింది. చిత్ర పరిశ్రమలో కొనసాగుతున్న లింగ వివక్ష ద్వారా చాలామంది చాలా రకాలుగా అవకాశాలను కోల్పోతూ ఉన్నారని తన అభిప్రాయాన్ని తెలియజేసింది. ఇదిలా ఉంటే తమన్నా భాటియా రీసెంట్‌గా తన బాయ్ ఫ్రెండ్ విజయ్ వర్మతో బ్రేకప్ చేసుకుందని వార్తలు వచ్చాయి. కానీ హోలీ సెలబ్రేషన్స్‌లో వాళ్లు కలిసి కనిపించడంతో వారి రిలేషన్షిప్ పక్కా అని మరోసారి కన్ఫర్మ్ అయింది. తమన్నా భాటియా నెక్స్ట్ ఓదెల 2 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి రచ్చ డైరెక్టర్ సంపత్ నంది ప్రొడ్యూస్ చేస్తుండటం విశేషం. ఓదేల రైల్వేస్టేషన్‌కు ఇది సీక్వెల్. ఇప్పటికే టీజర్ కూడా విడుదలై మంచి రిజల్ట్‌ను అందుకుంది.

# నా కెరీర్లో కొత్త క్యారెక్టర్ 'రాబిన్‌హుడ్'

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుములదర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్‌తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీలీల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**రాబిన్‌హుడ్‌లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** ఇందులో నా పాత్ర పేరు నీరా వాసుదేవ్. ఫారిన్ నుంచి ఇండియా వచ్చిన అమ్మాయిగా కనిపిస్తాను. తను తన సొంత ప్రపంచంలో ఉంటుంది. ఈ ప్రపంచమంతా తన చుట్టూనే ఉంటుందని అనుకుంటుంది. ఈ క్యారెక్టర్ చాలా క్యూట్ అండ్ బబ్లీగా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది.


**మొదట ఈ సినిమాకి రష్మికని అనుకున్నారు కదా.. తర్వాత మీరు ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?** వరుస రిలీజ్ తర్వాత నా ఎడ్యుకేషన్ కోసం కొంత గ్యాప్ తీసుకోవాలని అనుకున్నాను. అలాంటి సమయంలో వెంకి కాల్ చేశారు. నిజానికి రష్మిక గారికి చాలా నచ్చిన క్యారెక్టర్ ఇది. డేట్స్ కుదరకపోవడం వల్ల చేయలేదు. పుష్ప షూటింగ్లో కలిసినప్పుడు ఆల్ ది బెస్ట్ చెప్పారు. నాకు కూడా చాలా నచ్చి చేశాను.

**నితిన్‌తో రెండోసారి కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?** నితిన్‌తో వర్క్ చేయడం చాలా కంఫర్టబుల్‌గా ఉంటుంది. చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఆయన ఫ్యామిలీ పర్సన్ లాగా ఉంటారు. సినిమాపై టీమంతా చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. మాకు చాలా టైం దొరికింది. ఈ సినిమాతో నితిన్ నాది హిట్ పెయిర్ అవుతుందనే నమ్మకం ఉంది.

**వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ ట్రాక్ గురించి?** వెన్నెల కిషోర్ రాజేంద్రప్రసాద్ ట్రాక్ షూట్ చేస్తున్నప్పుడే పడి పడి నవ్వాము. ఇందులో వెన్నెల కిషోర్ కామెడీని చాలా ఎంజాయ్ చేశాను. మా ఇద్దరి మధ్య వచ్చే సీన్స్ కూడా హిలేరియస్‌గా ఉంటా యి. మొన్న సినిమా చూసినప్పుడు కూడా విపరీతంగా ఎంజాయ్‌చేశాం. రాజేంద్ర ప్రసాద్ గురించి మనం చెప్పాల్సిన అవసరం లేదు. ఇందులో కామెడీ అదిరి పోతుంది.

**మైత్రి మూవీ మేకర్స్ గురించి?** నేను మైత్రి ఫ్యామిలీలో ఉన్నానని చెప్పుకోవడం చాలా గర్వంగా ఉంటుంది. వారి బ్యానర్‌లో నటించడం చాలా ఆనందంగా ఉంది. చాలా మంచి ప్రొడ్యూసర్స్. చాలా కంఫర్టబుల్‌గా చూసుకుంటారు ఇంట్లో సినిమా చేస్తే ఎలా ఉంటుందో అంత హ్యాపీగా ఉంటుంది.

**వరుసగా సినిమాలు చేస్తున్న మీరు.. ఒక ఏడాది గ్యాప్ ఇవ్వడానికి కారణం?** లాస్ట్ ఇయర్ నా నుంచి కంటిన్యూస్‌గా దాదాపు ప్రతి నెలకి ఒక రిలీజ్ ఉండేది. ఒక్కొక్క రోజుకి4, 5 షిఫ్టు పని చేశాను. అలా ప్లాన్ చేయడానికి కూడా కారణం నాఫైనల్ ఇయర్ ఉంది కాబట్టి. ఎడ్యుకేషన్‌లో ఫైనల్ ఇయర్‌లో ఉన్నాను కాబట్టి ఆ గ్యాప్‌ని ఫిల్ చేయడా నికి అలా ప్లాన్‌చేశాను. ఒక ఏడాది బ్రేక్ తీసుకుంటానని నాకు ముందు నుంచే అంచనా ఉంది.




# 'కన్నప్ప' మల్లు పాత్ర పోస్టర్ రిలీజ్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'కన్నప్ప' ఏప్రిల్ 25న థియేటర్లోకి రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా.మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మించగా.. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన కన్నప్ప పోస్టర్లు, టీజర్లు, పాటలు సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో కన్నప్ప టీం ప్రమోషన్స్‌ను మరింతగా పెంచేసింది. ఈ క్రమంలో మంగళవారం నాడు రఘు బాబు పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కన్నప్ప చిత్రంలో రఘు బాబు మల్లు అనే ఓ పాత్రను పోషించారు. ఈ కారెక్టర్‌ను రివీల్ చేస్తూ వదిలిన పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. రఘు బాబు ఈ పోస్టర్లో ఆగ్రహంగా కనిపిస్తున్నారు. చూస్తుంటే ఏదో యాక్షన్ సీన్‌కి రెడీ అవుతున్నట్టుగా కనిపిస్తోంది. ఇప్పటికే శివయ్యగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ అగర్వాల్‌ను, రుద్రుడిగా ప్రభాస్‌ను, మహదేవ శాస్త్రిగా మోహన్ బాబు పాత్రలకు సంబంధించిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ట్రైలర్‌ను రిలీజ్ చేసేందుకు కన్నప్ప టీం సంసిద్ధం అవుతోంది. ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ చేయబోతోన్నారు.



# 'మ్యాడ్ స్క్వేర్' ట్రైలర్ విడుదల



ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న మ్యాడ్ స్క్వేర్ చిత్ర ట్రైలర్ విడుదల తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం మ్యాడ్ స్క్వేర్. బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా వస్తున్న మ్యాడ్ స్క్వేర్‌పై ప్రకటనతోనే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ప్రచార చిత్రాలు, పాటలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ముఖ్యంగా టీజర్, అందులోని సంభాషణలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక ఇప్పుడు మ్యాడ్ స్క్వేర్‌పై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో మ్యాడ్ స్క్వేర్ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సినీ అభిమానుల సమక్షంలో ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ట్రైలర్ నవ్వులు పూయించింది. మొదటి భాగంతో పోలిస్తే రెట్టింపు వినోదాన్ని మ్యాడ్ స్క్వేర్‌లో చూడబోతున్నామని ట్రైలర్‌తో మరోసారి రుజువైంది. ట్రైలర్‌ను గమనిస్తే, మ్యాడ్ విజయానికి కారణమైన ప్రత్యేక శైలి హాస్యం, ప్రధాన పాత్రల అల్లరిని మ్యాడ్ స్క్వేర్‌లో కూడా చూడబోతున్నామని అర్థమవుతోంది. హాస్యాస్పదమైన సంభాషణలు మరియు విచిత్రమైన పరిస్థితులతో మ్యాడ్ స్క్వేర్ వినోదాన్ని తదుపరి స్థాయికి తీసు కెళ్తుంది. అలాగే తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన బలాలలో ఒకటిగా నిలిచింది. విడుదలైన నిమిషాల్లోనే ఈ ట్రైలర్ సామాజిక మాధ్య మాల్లో వైరల్‌గా మారింది. మ్యాడ్ స్క్వేర్ చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన లడ్డు గానీ పెళ్లి, స్వాతి రెడ్డి, వచ్చార్రోయ్ పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ప్రముఖ ఛాయాగ్రాహకుడు శామ్‌దత్ అద్భుత కెమెరా పనితనం, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ ప్రతిభ తోడై.. వెండితెరపై భారీ వినోదాన్ని అందించడానికి మ్యాడ్ స్క్వేర్ సిద్ధమైంది. మ్యాడ్ సినిమాతో థియేటర్లలో నవ్వుల వర్షం కురిపించిన దర్శకుడు కళ్యాణ్ శంకర్, సీక్వెల్‌తో మరోసారి నవ్వుల విందుని అందించబోతు న్నారు. ప్రధాన పాత్రలు పోషించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ త్రయం మొదటి భాగానికి మించిన అల్లరి చేయబోతున్నారు. మ్యాడ్ స్క్వేర్‌ను శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్య దేవర, సాయి సౌజన్య నిర్మిస్తు న్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రేక్షకులు ఊహించిన దానికంటే ఎక్కువ వినోదాన్ని మ్యాడ్ స్క్వేర్‌లో చూడబోతున్నారని చిత్ర బృందం తెలిపింది. భారీ అంచనాల నడుమ 2025,మార్చి 28న థియేటర్లలో అడుగు పెట్టనుంది.

# బ్లాక్ డ్రెస్‌లో వైష్ణవి క్లాసీ లుక్స్



టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతున్న తెలుగుమ్మాయిలలో వైష్ణవి చైతన్య ఒకరు. షార్ట్స్ ఫిల్మ్స్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ కథానాయికగా ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇప్పుడు వరుస చిత్రాలతో దూసుకుపోతుంది. ప్రస్తుతం వైష్ణవి చైతన్య ఇన్‌స్టాలో షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. బేబీ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది వైష్ణవి చైతన్య. అంతకు ముందు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించిన ఈ ముద్దుగుమ్మ.. హీరోయిన్‌గా తొలి సినిమాతోనే హిట్టు కొట్టింది. దీంతో ఇండస్ట్రీలో ఓ రేంజ్ క్రేజ్ వచ్చేసింది. బేబీ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది వైష్ణవి చైతన్య. అంతకు ముందు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించిన ఈ ముద్దు గుమ్మ.. హీరోయిన్‌గా తొలి సినిమాతోనే హిట్టు కొట్టింది. దీంతో ఇండస్ట్రీలో ఓరేంజ్ క్రేజ్ వచ్చేసింది. బేబీ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలో బిజీగా మారిపోయింది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ మూవీలో నటిస్తుంది. ఇందులో వైష్ణవి లుక్ ఆకట్టుకుంటుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన కిస్ సాంగ్ వైరలవుతుంది. బేబీ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలో బిజీగా మారిపోయింది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ మూవీలో నటి స్తుంది. ఇందులో వైష్ణవి లుక్ ఆకట్టుకుంటుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన కిస్ సాంగ్ వైరలవుతుంది. జాక్ మూవీలో వైష్ణవి డ్యూయల్ రోల్ చేయబోతున్నట్లు సమాచారం. రెండు క్యారెక్టర్స్ డిఫరెంట్‌గా ఉండనున్నాయని టాక్. ఇక ఎప్పటిలాగే ఈ సినిమాలో తెలంగాణ యాసలో అదరగొట్టనున్నట్లు తెలుస్తోంది. అటు సినిమాలతో బిజీగా ఉన్న వైష్ణవి.. ఇప్పుడు ఇటు సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా ఫోటోషూట్స్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన పిక్స్ మెస్మరైజ్ చేస్తున్నాయి. అటు సినిమాలతో బిజీగా ఉన్న వైష్ణవి.. ఇప్పుడు ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా ఫోటోషూట్స్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది.




# 'కోర్ట్' సక్సెస్ సెలబ్రేషన్స్



నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్స్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో యునానిమస్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. పది రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా 50 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసింది. ఈ నేపథ్యంలో టీం సెలబ్రేషన్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని చిత్ర యూనిట్‌కి షీల్డ్స్ బహుకరించి యూనిట్ అభినందించారు. చిత్ర యూనిట్ అంతా పాల్గొన్న ఈ వేడుక గ్రాండ్‌గా జరిగింది. ప్రస్తుతం కోర్ట్ సినిమా అన్ని చోట్ల సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది.

# స్టైలిష్ లుక్‌లో అంజలి..

టాలీవుడ్ ముద్దుగుమ్మ, తెలుగు అమ్మాయి అంజలి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు మూవీతో ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ప్రస్తుతం వరుస సినిమాలు, వెబ్ సిరీస్‌లతో ఫుల్ బిజీగా ఉన్న ఈ బ్యూటీ తాజాగా స్టైలిష్ లుక్‌లో దర్శనం ఇచ్చింది. తన గ్లామర్‌తో మతిపోగొడుతుంది. బ్యూటీ అంజలి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఫొటో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా ఈ బ్యూటీకి అంతగా ఫేమ్ రాలేదు. కానీ షాపింగ్ మాల్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. బ్యూటీ అంజలి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఫొటో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా ఈ బ్యూటీకి అంతగా ఫేమ్ రాలేదు. కానీ షాపింగ్ మాల్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటన తో అందరినీ ఆకట్టుకుంది. తర్వాత జర్నీ సినిమాతో తెలుగు అభిమానులకు మరింత దగ్గరైంది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత అంజలికి తెలుగులో అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో అచ్చం తెలుగు అమ్మాయిలా కనిపించి ప్రేక్షకుల మనసు దోచేసుకుంది. తర్వాత జర్నీ సినిమాతో తెలుగు అభిమానులకు మరింత దగ్గరైంది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత



అంజలికి తెలుగులో అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో అచ్చం తెలుగు అమ్మాయిలా కనిపించి ప్రేక్షకుల మనసు దోచేసుకుంది. ఏమో నాకు అన్ని అలానే తెలుస్తాయంటూ.. టాలీవుడ్ కుర్రకారును తన వైపుకు లాక్కుంది ఈ బ్యూటీ. ఈ సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా ఆఫర్స్ రావడంతో, ఎప్పుడూ సినిమాలు, సిరీస్‌లతో ఫుల్ బిజీ అయిపోయింది. రీసెంట్‌గా అంజలి రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ మూవీలో కీలక పాత్రలో కనిపించి తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా, స్టైలిష్ లుక్‌లో ఫొటోలకు ఫోజులిచ్చింది.


# ఏప్రిల్ 11న 'సోదరా'

వైవిధ్యమైన సినిమాలు, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న కథానాయకుడు సంపూర్ణేష్ బాబు.. ఈ సారి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న సోదరా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా ముఖ్యపాత్రలో నటిస్తున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం సోదరా. చిత్రీకరణ పూర్తిచేసుకుని, నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోన్న ఈ చిత్రం ఏప్రిల్ 11న ఈ వేసవిలో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి థియేటర్స్‌ల్లో విడుదల కాబోతుంది. మన్ మోహన్ మేనం పల్లి దర్శకత్వంలో క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ అన్నదమ్ముల బంధం ఎంత గొప్పదో మనందరికీ తెలుసు అలాంటి అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై మనకు ఆవిష్కరించబోతున్న చిత్రమే సోదరా. ఇంతకు ముందు ఈ చిత్రం నుండి విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ అలాగే నాలుగు పాటలకు మంచి స్పందన లభించాయి. తెలుగు చిత్రసీమలో ఎందరో సోదరులు ఉన్నారు అలాంటి సోదరులందరినీ బంధాన్ని అద్దం పట్టేలా చూపించడానికి ఈ సోదరా వస్తోంది. తప్పకుండా మా సోదరా చిత్రం ఈ వేసవికి ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, సంపూర్ణేష్ బాబు నుంచి ప్రేక్షకులు ఆశిస్తున్న ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. తప్పకుండా ఈ చిత్రం విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా, బాబా భాస్కర్, బాబు మోహన్, గెటప్ శీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ మరియు దర్శకత్వం: మోహన్ మేనంపల్లి, నిర్మాణ సంస్థ: క్యాన్స్ ఎంటర్టైన్మెంట్స్, ప్రొడ్యూసర్: చంద్ర చగంలా, సంగీతం: సునీల్ కశ్యప్, డిఓపి: జాన్, ఎడిటర్: శివశర్వాణి లిరిక్స్: సుద్దాల అశోక్ తేజ మరియు పూర్ణ చారి.



# కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య

## ఈ యేడాది ఇప్పటికే తొమ్మిదిమంది బలవన్మరణం



**కోటా(రాజస్థాన్), మార్చి 26:** ఉన్నత చదువు ఉద్యోగాలకోచింగ్‌కు ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్ కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఒత్తిడి కారణంగా గత కొంతకాలంగా విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు చేసుకుంటున్నారు. వసతిగృహాల్లోని ఫ్యాన్లకు ఉరివేసుకోవడం, విషం తాగడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. తాజాగా మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. బీహార్‌లోని నలందా జిల్లాకు చెందిన హర్షరాజ్ శంకర్(17) మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌కోచింగ్‌కోసం కోటాకు వచ్చాడు. అక్కడ జవహర్‌నగర్‌లోని హాస్టల్‌లో ఉంటూ గత ఏడాది ఏప్రిల్‌నుంచి కోచింగ్ తీసుకుంటున్నాడు. ఈక్రమంలో మంగళవారం ఆతడు తన హాస్టల్ రూమ్‌లో ఐరన్‌రాడ్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకన్నట్లు పోలీసులు తెలిపారు. హాస్టళ్లు, పీజీల్లో స్ప్రింగ్‌లో డెడ్‌ఫ్యాన్లను ఏర్పాటుచేసిన కారణంగా ఐరన్‌రాడ్‌కు ఉరేసుకున్నట్లు తెలిపారు. ఆతడి రూమ్‌లో ఎలాంటి సూసైడ్‌నోట్ లభించలేదని పోలీసులు తెలిపారు. బాడీని పోస్టుమార్టంనిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసుకుని విద్యార్థి మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ఆతడి గదిలో ఎలాంటి సూసైడ్‌నోట్ లభించ లేదని పోలీసులు తెలిపారు. బాడీని పోస్టుమా ర్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ ఘటనతో ఈ ఏడాది కోటాలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఇది తొమ్మిదోఘటన కావడం గమనార్హం. గత ఏడాది అయితే మొత్తం 17మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అంతకుముందు ఏడాది 2023లో ఏకంగా 30మందివరకూ ఆత్మహత్యలు చేసుకున్నారు. వరుస ఆత్మహత్యల కారణంగా కోటాకు వచ్చే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. చాలా హాస్టళ్లు ఖాళీ అవుతున్నాయి. 2024-25 విద్యాసం వత్సరానికి కోటా హాస్టళ్లకు వచ్చే విద్యార్థుల సంఖ్య రెండు లక్షలనుంచి 1.24 లక్షలకు పడి పోయింది. ప్రస్తుతం 40శాతం కంటే తక్కువ ఆక్యుపెన్సీ ఉంది దీనికారణంగా పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. ఈనేపథ్యంలో 2025-26 అకడమిక్ ఇయర్‌ను పరిగణనలోనికి తీసుకుని విద్యార్థుల ఆత్మహత్యలునివారిం చేందుకు కోటా అధికారులు ధృఢనిర్ణయాలు తీసుకున్నారు. ఈమేరకు కోటాకేర్స్ ప్రచారం కింద కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లకు కోటా జిల్లా యంత్రాంగం సరికొత్త మార్గదర్శకాలను విడు దలచేసింది. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, వాతావరణం కల్పించేందుకు కృషిచేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా హాస్టల్ గదుల్లో స్ప్రింగ్ తరహా సీలింగ్ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండేలా వసతి గృహాల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తామన్నారు.

# భారత్ నిఘా సంస్థ 'రా'పై అమెరికా ఆంక్షలు?



**వాషింగ్టన్, మార్చి 26:** భారత్‌కు చెందిన నిఘా సంస్థ రీసెర్చ్‌అండ్ అనాలసిస్ వింగ్ (రా)పై అమెరికా ఆంక్షల కత్తి వేలాడుతోంది. ఇటీవల 'ది యుఎస్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రిలిజియస్ ఫ్రీడమ్' సంస్థ 'రా'పై ఆంక్షలు విధించాలని అక్కడి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. సిక్కు వేర్పాటువాదుల హత్యకు కుట్ర పన్నినట్లు ఆరోపణలు రావడమే దీనికి కారణమని ఆంగ్ల వార్తా సంస్థ కథనంలో పేర్కొంది. ఈ కమిషన్ వార్షిక నివేదికను మంగళవారం విడుదల చేసింది. మైనారిటీలు దారుణ పరిస్థితులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొంది. మత స్వేచ్ఛ విషయంలో ఆందోళనకర దేశంగా భారత్‌ను ప్రకటించాలని సూచించింది. 2024లో కూడా భారత్‌లో మతపరమైన మైనారిటీలపై వేధిం పులు, దాడులు పెరుగుతున్నాయని అభిప్రాయపడింది. ఈ నివేదికపై భారత్ తక్షణమే స్పందించలేదు. అయితే ఈ సంస్థ ఇచ్చిన నివేదికను, సూచనలను ట్రంప్ కార్యవర్గం తప్పనిసరిగా పాటించాలన్న నిబంధన లేదు. వియత్నాంలోని కమ్యూనిస్ట్ పాలకులను కూడా ఈ కమిషన్ నివేదిక లక్ష్యంగా చేసుకొంది. మత వ్యవహా రాలను ఆ దేశం నియంత్రిస్తోందని పేర్కొంది. ఆ దేశాన్ని ఆందోళనకర జాబితాలో చేర్చాలని పేర్కొంది. చైనాను కట్టడి చేసే క్రమంలో అమెరికా పాలకులు భారత్, వియత్నాంతో కలిసి పని చేస్తున్న సంగతి తెలిసిందే. బీజింగ్‌ను కట్టడి చేయడానికి న్యూఢిల్లీన బలమైన శక్తి అని అమెరికా కొన్నేళ్లుగా భావిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ కార్యవర్గం భారత నిఘా సంస్థ 'రా'పై ఎటువంటి చర్చలు చేపట్టకపోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. 2023లో అమెరికా, కెనడాలో సిక్కు వేర్పాటు వాదులను భారత్ లక్ష్యంగా చేసుకొంటోందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్‌పై అమె రికా ఆరోపణలు మోపింది. ఖలిస్థానీ నేత గురు పత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర పన్నినట్లు దానిలో పేర్కొంది. మరోవైపు అమెరికాలో ఉంటూనే పన్నూ భారత ప్రభుత్వానికి బెదరింపు సందేశాలను విడుదల చేస్తుండటం విశేషం. సిఆర్పీ ఎఫ్ స్కూళ్లను, ఎయిర్ ఇండియా విమా నాలను, కుంభమేళాను లక్ష్యంగా చేసుకోవాలని ఖలిస్థానీలకు అతడు పలుమార్లు పిలుపు నిచ్చాడు.

# మాజీ సిఎంచుట్టూ బిగుస్తున్న సిబిఐ ఉచ్చు



**రాయ్‌పూర్, మార్చి 26:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ నేత భూపేశ్ బాఘెల్ చుట్టూ ఈడీ కేసులు ఉచ్చుబిగుస్తోంది. ఇప్పటికే మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో ఆయన ఇంట్లో ఈడీ అధికారులు సోదాలుచేపట్టిన విషయం తెలిసిందే. తాజాగా మహదేవ్ బెట్టింగ్‌యాప్ ముడుపులకేసులో సిబిఐ అధికారులు మాజీ సీఎం నివాసంలో దాడులు నిర్వహిస్తున్నారు. రాయ్‌పూర్, భిలాయ్‌లోని ఆయన నివాసాలతోపాటు బంధువులు అత్యంత సన్నిహితుల ఇళ్లల్లో సిబిఐ అధికారులు సోదాలునిర్వహిస్తున్నారు. మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లనుంచి మాజీ సీఎంకు రూ.508 కోట్ల ముడుపులు అందాయని ఆరోపణలు ఉన్న సంగతి తెలిసిందే. యాప్‌యజమానిగా భావిస్తున్న శుభమ్‌సోని నేరాన్ని అంగీకరించడంతో భాఘెల్ చిక్కుల్లోపడ్డారు. తనకు బాఘెల్‌కు ఉన్న సంబంధాలగురించి ఆయన వెల్లడించడమే కాక బాఘేల్‌కు వందలాది కోట్లరూపాయలను ముడుపులుగా ఇచ్చానని అంగీకరించారు. ఆయన ఆరోపణల ఆధారంగా ఈడీ ఇప్పటికే విచారణ చేపట్టింది. మరోవైపు మద్యం కుంభకోణంలో మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై భూపేశ్‌బాఘెల్ ఆయన కుమారుడు చైతన్య బాఘెల్ నివాసంలో ఈడీ అధికారులు ఇటీవలే దాడులు నిర్వహించారు. బిలాయ్‌లోని ఆయన నివాసంతోపాటు చైతన్య స్నేహితులు కుటుంబసభ్యులు ఇలా రాష్ట్రంలోని 14 ప్రాంతాల్లో ఏక కాలంలో దాడులునిర్వహించారు. ఈ సోదాల్లో రూ.30 లక్షల నగదు పలుపత్రాలు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను స్వాధీనంచేసుకున్నారు. ఈ వ్యవహారంలో చైతన్య బాఘేల్‌కు ఈడీ అదికారులు సమన్లుకూడా జారీచేసారు. కాగా మద్యం కుంభకోణం ద్వారా రాష్ట్రఖజానాకు భారీగా నష్టం వాటిల్లిందని మద్యం సిండికేట్‌కు రూ.21వేల కోట్లకు పైగా లాభం చేకూరిందని దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తోంది. ఈక్రమంలోనే చైతన్య బాఘెల్ నివాసంలో అధికారులు సోదాలు చేసారు.



# ప్రధాని ఆర్థిక సలహామండలి సభ్యునిగా ఎస్‌కె మిశ్రా

**న్యూఢిల్లీ, మార్చి 26:** ఎన్‌ఫోర్స్‌మెంట్ మాజీ చీఫ్ సంజయ్‌కుమార్ మిశ్రాను ప్రధాని ఆర్థిక సలహామండలి కార్యదర్శి హోదాలో పూర్తి కాలపు సభ్యునిగా ప్రభుత్వం నియమించింది. ప్రధాని ఆర్థిక సలహా మండలి అనేది ప్రభుత్వానికి ముఖ్యంగా ప్రధాని, ఆర్థిక సంబంధిత అంశాలపై సలహా ఇచ్చేందుకు ఏర్పాటైన స్వతంత్ర సంస్థ. ప్రస్తుతం ఈ మండలికి ఛైర్మన్‌గా సుమన్బ్‌ఎర్రీ, సభ్యులుగా సంజీవ్ సన్యాల్, డాక్టర్ షమికారవి, రాకేష్ మోహన్, డాక్టర్‌సజ్జద్ చినోయ్, డాక్టర్ నీలేశ్‌షా, ప్రొఫెసర్ టిటిరామ్మోహన్, డాక్టర్‌పూనమ్‌గుప్తాలున్నారు. సంజయ్‌కుమార్‌మిశ్రా 1984 బ్యాచ్‌ఐఆర్‌ఎస్ రిటైర్డ్ అధికారి. ఆర్థిక నిపుణుడిగా ఆయన పలు ఉన్నత స్థాయి కేసులను వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సంజయ్ కుమార్‌మిశ్రా 2018, నవంబరు 19న రెండు సంవత్సరాల పదవీకాలానికి ఈడీ చీఫ్‌గా నియమితులయ్యారు. దీనికి ముందు ఆయన ఢిల్లీలో ఆదాయపు పన్ను చీఫ్ కమిషనర్‌గా పనిచేసారు. 2020లో మిశ్రా పదవీకాలాన్ని మూడేళ్లకు పొడిగించారు. మిశ్రా హయాంలో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీవాద్రా భర్తరాబర్ట్ వాద్రాలపై ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. కర్ణాటక డిప్యూటిసిఎం డికె శివకుమార్, జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్ మహారాష్ట్ర మాజీ హోంమంత్రి అనిల్‌దేశ్‌ముఖ్, జమ్ము కాశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ నేషనల్ కాన్ఫరెన్స్ నేతలు ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లాపై మిశ్రా నేతృత్వంలో ఈడీ చర్యలు చేపట్టింది.

# ఉషకు తోడుగా గ్రీన్‌లాండ్ పర్యటనకు జెడి వాన్స్



**వాషింగ్టన్, మార్చి 26:** అమెరికా అధ్యక్ష కార్యవర్గంలోని కీలక అధికారులు, సెకండ్ లేడీ ఉషావాన్స్ తమ దేశంలో అనధికారిక పర్యటనకు రానుండటాన్ని గ్రీన్‌లాండ్ ఇటీవల తప్పు పట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం తన సతీమణి ఉషావాన్స్‌తో కలిసి గ్రీన్‌లాండ్ పర్యటనకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఓ విడియోను షేర్ చేస్తూ.. ప్రపంచ భద్రత ప్రమాదంలో ఉందని పేర్కొన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్‌లాండ్ ప్రజల భద్రతను పునరుజ్జీవింపజేయాలనుకుంటున్నారని, అందులో భాగంగానే అక్కడి పరిస్థితులను సమీక్షించడానికి వెళ్తున్నట్లు తెలిపారు.

గ్రీన్‌లాండ్ వాయువ్య తీరంలో ఉన్న స్పేస్‌ఫోర్స్ అవుట్‌పోస్టు, సైనిక స్థావరాలను సందర్శిస్తామన్నారు. ప్రపంచ దేశాల భద్రతను కాపాడటం ముఖ్యమని తాము భావిస్తున్నందున ఈ పర్యటనకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తామని అమెరికా అధ్యక్షుడు పదేపదే పేర్కొంటున్న సమయంలో వాన్స్ ఆహ్వానం లేకుండా ఆ దేశానికి వెళ్లడమే కాకుండా అమెరికా మద్దతు లేకుండా గ్రీన్‌లాండ్ మనుగడ సాగిం చడం కష్టమని విమర్శలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. గ్రీన్‌లాండ్‌లో జరిగే సంప్రదాయ డాగ్‌స్లెడ్ రేస్‌ను వీక్షించేందుకు ఉషావాన్స్ పర్య టించనున్నట్లు శ్వేతసౌధం ఇటీవల వెల్లడించింది అంతేకాదు.. ఉషతోపాటు ఆమె కుమారుడు, అమెరికా ప్రతినిధుల బృందం ఉంటుందని పేర్కొంది. గ్రీన్‌లాండ్ సంప్రదాయాలను ఆమె తెలుసుకుంటారని వెల్లడించింది. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు వాల్జ్ కూడా అక్కడ పర్యటించనున్నట్లు పేర్కొంది. దీనిపై గ్రీన్‌లాండ్, డెన్మార్క్ ప్రభుత్వాలు అసహనం వ్యక్తం చేశాయి. గ్రీన్‌లాండ్‌లో ప్రైవేట్ లేదా అధికారిక సందర్శనలకు తాము ఎటువంటి ఆహ్వానాలు ఇవ్వలేదని అధికారులు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇక డెన్మార్క్ ప్రధాని ఫ్రెడ్రిక్సన్ ఓ వార్తా సంస్థకు తన స్పం దన తెలియజేశారు. అమెరికా ప్రతినిధి బృందం పర్యటన అంశాన్ని కొంత తీవ్రంగానే తీసు కోవాల్సి ఉంటుందన్నారు.

# శ్రీరామనవమికి రామేశ్వరంలో ప్రధాని ప్రత్యేక పూజలు

## ఆరోజే పంబన్ కొత్త వంతెనకు ప్రారంభోత్సవం



**చెన్నై, మార్చి 26:** శ్రీరామనవమి సందర్భంగా వచ్చేనెల 6వ తేదీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ రామేశ్వరంలోని రామనాథ స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జిని కూడా అదేరోజు ప్రారంభిస్తారు. తమిళనాడులోని సముద్రతీరంలో ఉన్న చారిత్రక పంబన్‌బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆస్థానంలో అదేపేరుతో కొత్త పంబన్‌బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్‌తో ప్రజలను ప్రదేశాలను అనుసంధానిస్తూ వర్టికల్ లిఫ్ట్ విదానంలో భారత్‌లోనిర్మించిన తొలిరైల్వే వంతెన ఇదే కావడం గమనార్హం. వేగం భద్రత ఆవిష్కరణలకోసం రూపొందించిన బ్రిడ్జి ఇదేనని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల ఆఫోటోలను విడుదలచేసారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జికలుపుతుందని ఆయన తెలిపారు. ఈవంతెన మధ్యలో భారీ ఓడలు వచ్చినపుడు తెరుచుకునేలా ప్రత్యేక గేట్లుకూడా ఏర్పాటుచేసారు. కొత్తపంబన్‌బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచి పోతాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2019 నవంబరులో శంకు స్థాపనచేసారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారం భించారు. కొవిడ్ కారణంగా జాప్యం చోటు చేసుకుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

# భారత్-కెనడా సంబంధాల పునరుద్ధరణకు యత్నాలు



**ఒట్టావా, మార్చి 26:** రెండేళ్లుగా పతనమవుతూ వస్తున్న భారత్-కెనడా సంబంధాలకు మరమ్మతులు చేసేందుకు ఇరుదేశాలు యత్నిస్తున్నాయి. గతేడాది ఉపసంహరించుకొన్న దౌత్యవేత్తలను తిరిగి పంపేందుకు యత్నాలు మొదలుపెట్టినట్లు బ్లూమ్‌బెర్గ్ పత్రిక కథనం వెలువరించింది. దీనిలో భాగంగానే ఇటీవల భారత్ నిర్వహించిన ఇంటెలిజెన్స్ కాంక్లేవ్‌కు కెనడా నిఘా విభాగాధిపతి డేనియల్ రోజర్స్ హాజరయ్యారని తెలుస్తోంది. ఈ సదస్సును జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించారు. ఈ క్రమంలో కెనడాలోని అల్బెర్టాలో జరగనున్న జి-7 సదస్సు సందర్భంగా భారత ప్రధాని మోడీ, కెనడా నూతన ప్రధానితో భేటీ అయ్యే అవకాశాలున్నాయి. ఈ గ్రూపు సదస్సుకు భారత్ అబ్జర్వర్ హోదాలో హాజరుకానుంది. ఇక కెనడాలో మార్క్ కార్నీ అధికారం చేపట్టిన తర్వాత భారత్‌తోసంబంధాల పునరుద్ధరణపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరుదేశాలను లక్ష్యంగా చేసుకోవడంతో ఆ ప్రభావాన్ని తగ్గించేందుకు ఈ వ్యూహం ఎంచుకుంది. ఈ నెల 4న కెనడా ప్రధానిగా గెలవడానికి ముందు కార్నీ మాట్లా డుతూ 'ఏకరూప ఆలోచనా విధానం కలిగిన దేశాలతో కెనడా వాణిజ్య భాగస్వామ్యాలను విస్తరించాలని భావిస్తోంది. అదే సమయంలో భారత్‌తో సంబంధాన్ని పునరుద్ధరించేందుకు చాలా అవకాశాలున్నాయి' అని వ్యాఖ్యానించారు.

ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనక న్యూఢిల్లీ హస్తం ఉందని 2023 సెప్టెంబరులో కెనడా ప్రధాని ట్రూడో తీవ్ర ఆరోపణలు చేయడంతో ఇరుదేశాల మధ్య ఉద్రికత్తలు మొదలయ్యాయి. కాగా, భారత్ మాత్రం ఈ ఆరోపణలను కొట్టిపారేసింది. ఇక తాజాగా కెనడా ఎన్నికల్లో న్యూఢిల్లీ జోక్యం చేసుకోనుందని ఆ దేశ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమైంది. పరోక్షంగా కొందరు ఏజెంట్ల ద్వారా భారత్ ఆర్థికసాయం పంపిస్తోందంటూ పేర్కొన్న విషయం తెలిసిందే.

# అమెరికా ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళన

## భారత్, బ్రెజిల్‌ను మార్గదర్శిగా చూపిన ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 26:** అగ్రరాజ్యం అధ్యక్షుడుగా రెండోసారి బాధ్యతలుచేపట్టిన డొనాల్డ్‌ట్రంప్ తనదైన దూకుడుశైలితో ముందుకు పోతున్నారు. ఎన్ని అడ్డంకులు,సవాళ్లు ఎదురైనా తనదారి తాను మారనన్నన మంకు పట్టుతో ముందుకువెళుతున్న ట్రంప్ ఇపుడు తాజాగా అమెరికా ఎ న్నికల వ్యవస్థలో సమూల మార్పులను తెస్తున్నారు. ఇందుకు సంబంధించి భారత్‌లో ఉన్న ఎన్నికల ప్రక్రియ, వ్యవస్థలను ఆయన ఉదాహరణగాచూపిస్తున్నారు. ఓటు నమోదు కోసం పౌరసత్వం రుజువు చూపించాలని తప్పనిసరిచేసారు. కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్‌సంతకంచేసారు. కొత్తనియమాలపరంగా భారత్, బ్రెజిల్ వంటి దేశాలను ఆయన ఉదాహరణగా చూపించారు. ఆధునిక అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎన్నికల ప్రక్రియలో ఉన్న ప్రాథమిక, అవసరమైన నిబంధనలు అమలు చేయడంలో అమెరికా విఫలమైందని, ఉదాహరణకు భారత్‌బ్రెజిల్ వంటి దేశాలు ఓటరు గుర్తింపును బయోమెట్రిక్ డేటా బేస్‌తో అనుసంధానం చేస్తున్నాయని, కానీ అమెరికా మాత్రం పౌరసత్వం కోసం స్వీయ ధృవీకరణపై ఆధారపడుతోందని అన్నారు. జర్మనీ, కెనడా వంటి దేశాలు ఓట్లను లెక్కించేటపుడు పేపర్ బ్యాలెట్ల పద్ధతిని పాటిస్తున్నాయన్నారు. మన ఎన్నికల ప్రక్రియలో మాత్రం చాలా లోపాలున్నాయి. డెన్మార్క్, స్వీడన్ వంటి దేశాలు మెయిల్‌ఇన్ ఓటింగ్‌ను వ్యక్తిగతంగా ఓటువేయలేని వారికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. ఆదేశాలు పోస్ట్‌మార్క్ తేదీతో సంబంధంలేకుండా ఆలశ్యంగా వచ్చిన ఓట్లను లెక్కించవని అన్నారు. ట్రంప్ తీసుకొచ్చిన కొత్త ఆర్డర్లప్రకారం ఇకపై ఓటర్లు తప్పనిసరిగా తమ అమెరికా పౌరసత్వాన్ని గుర్తింపుగా చూపించాల్సి ఉంటుంది. అంటేయ ఉఎస్ పాస్‌పోర్టు లేదా జనన ధృవీకరణ పత్రాన్ని రుజువుగాచూపించాలి. దీనితోపాటు ఎన్నికల ప్రక్రియలో మరిన్ని కఠిన నిబంధనలను ట్రంప్ తీసుకుఒస్తున్నారు. ఎన్నికల సమయంలో అమెరికా పౌరులు కానీ వ్యక్తులు విరాళాలు ఇవ్వకుండా నిషేధం విధిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఎన్నికల రోజునాటికి వచ్చే మెయిల్‌ఓట్లను మాత్రమే లెక్కించాలని స్పష్టంచేసారు. ప్రస్తుతం అమెరికాలోచాలామంది అధికారులు ఎన్నికల రోజు తర్వాత వచ్చిన బ్యాలెట్ లేదా మెయిల్ ఓట్లను కూడా అంగీకరిస్తున్నారరని, ఎన్నికల సమగ్రతను కాపాడేందుకు ఓటింగ్ వ్యవస్థల కోసం దాని మార్గదర్శకాలను సవరించాలని ఎన్నికల సహాయ కమిషనర్‌ను ఆదేశించారు. ఇకపోతే 2020 ఎన్నికల్లో ఓటమి తర్వాతనే ఎన్నికల విధానంపై ట్రంప్‌అనేక సందేహాలు లేవనెత్తారు. ప్రస్తుతం ఆలోపాలు తొలగించేలా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను తెచ్చారు.



# ఆర్బీఐ ఎంపిసి సమీక్ష సమావేశాల షెడ్యూలు విడుదల

**ముంబయి, మార్చి 26:** కొత్త ఆర్థికసంవత్సరంలో భారతీయ రిజర్వుబ్యాంకు నిర్వహించే ద్రవ్యపరపతి విదానకమిటీ సమీక్షా సమావేశాల షెడ్యూలును బుధవారం వెల్లడించింది. వచ్చే ఏడాది మార్చిలోపు మొత్తం ఆరు సమీక్షా సమావేశాలు ఆర్బీఐ నిర్వహిస్తుంది. మొదటి ఎంపిసి సమావేశం ఈ ఏడాది ఏప్రిల్ ఏడు తొమ్మిది తేదీలమధ్య జరుగుతుంది. ఆర్బీఐ కొత్తగవర్నర్‌గా బాధ్యతలు తీసుకున్న సంజయ్‌మల్హోత్రా నేతృత్వంలో చివరిఎంపిసి సమావేశం గతనెల జరిగింద.ఇ ఈ సమావేశం ఐదేళ్లలో తొలిసారిగా కీలక రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.25శాతానికి సవరించింది. రెండో సమీక్షా సమావేశం జూన్ 4-6 తేదీలమధ్యజరుగుతుంద.ఇమూడో సమావేశం ఆగస్టు 5-7తేదీలు, నాలుగో సమావేశం సెప్టెంబరు 29-1అక్టోబరులమధ్య జరుగుతుంది. ఐదో సమీక్షా సమావేశం డిసెంబరు 3-5 తేదీలమధ్య జరిగితే ఆరో సమీక్షా సమావేశం వచ్చే ఏడాది ఫిబ్రవరి 4-6 తేదీలమధ్య జరుగుతుందని ప్రకటించింది. ఆర్బీఐ చట్టంప్రకారం ముగ్గురు ఎంపిసి సభ్యులుసెంట్రల్ బ్యాంకులోపనిచేస్తున్న అధికారులుంటారు. గవర్నర్, ద్రవ్యవిధానానికి బాధ్యత వహించే డిప్యూటి గవర్నర్, ఆర్బీఐ బోర్డు ఎంపికచేసిన మరో అధికారి ఉంటారు. మిగిలినముగ్గురినీ కేంద్రంనియమిస్తుంది. ప్రస్తుతం కమిటీలో ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతోపాటు ఆర్‌బిఐ ఈడీ డాక్టర్‌రాజీవ్ రంజన్, ఆర్‌బిఐ డిప్యూటి గవర్నర్ ఎం రాజేశ్వరరావు, డా.నగేష్‌కుమార్, సౌగత భట్టాచార్య, ప్రొఫెసర్ రామ్‌సింగ్‌లు సభ్యులుగా ఉన్న కమిటీ పనిచేస్తోంది.

# ఢిల్లీ సిఎం కాన్వాయ్‌కి తృటిలో తప్పిన ప్రమాదం

## ఫ్లైఓవర్‌పై కొంతదూరం నడిచి తనిఖీలు చేసిన సిఎం రేఖాగుప్తా





**న్యూఢిల్లీ, మార్చి 26:** ఢిల్లీముఖ్యమంత్రి కాన్వాయ్‌కు పశువులు అడ్డుగా వచ్చాయి. అకస్మాత్తుగా ఆవుల మంద రోడ్డుపైకి రావడంతో సీఎం కాన్వాయ్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. దీనితో కాన్వాయ్‌డ్రైవర్లు వెంటనే గుర్తించి అప్రమత్తం అయ్యారు. అత్యవసరంగా బ్రేకులువేసి సీఎం కాన్వాయ్‌ని నిలిపివేసారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈసంగటన జరిగింది.బుధవారం ఢిల్లీసీఎం రేఖా గుప్తా కాన్వాయ్ హైదర్‌పూర్ ఫ్లై ఓవర్‌పై వెళుతుండగా పశువులు అడ్డుగా వచ్చాయి. దీనితో సీఎం కాన్వాయ్ అత్యవసరంగా ఆగిపోయింది. కాగా ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తన వాహనం నుంచి కిందకు దిగారు. కాన్వాయ్‌కు అడ్డుగా వచ్చిన ఆవులను పరిశీలించారు. అధికారులతో కలిసి ఫ్లై ఓవర్‌పై కొంతదూరం నడిచారు. రోడ్డుపైకి పశువులు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తర్వాత తన నియోజకవర్గంపరిదిలోని ప్రాంతాలను సీఎం రేఖా గుప్తా సందర్శించారు. పలు వార్డులుపరిశీలించారు. సమస్యలపై ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. వారితో ముఖాముఖీ చేపట్టారు. అయితే సీఎం కాన్వాయ్‌కు పశువులు అడ్డుగా వచ్చిన విడియోక్లిప్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. అక్కడే ఉన్న మెట్రో పిల్లర్లను కూడా పరిశీలించిన సీఎం వాటిపై వేలాడుతున్న పోస్టర్లు హోర్డింగ్‌లపై ఆమె అధికారులను ప్రశ్నించారు. వాటిని తొలగించాలని ఆదేశించారు. ఇలాంటి బ్యానర్లు నగరం అందమైన ప్రకృతి దృశ్యాన్ని పాడుచేస్తాయని ఇలాంటి చర్యలను ప్రోత్సహించవద్దని అధికారులకు సూచనలు చేసారు.

# తప్పుదారి పట్టించే ప్రకటనలు సమాజానికి హానికరం

## ఫిర్యాదుల పరిష్కారానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి

## రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు



**న్యూఢిల్లీ, మార్చి 26:** తప్పుదారి పట్టించే ప్రకటనలు సమాజానికి తీవ్రహాని చేస్తాయని భారత సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయానికి సంబంధించి ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. రెండు నెలల్లోగా ఈ మేరకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ యాక్టు 1954 కింద నిషేధించిన ప్రకటనలకు సంబంధించి అభ్యంతరాలపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు అవసరమైన యంత్రాంగాన్ని రాష్ట్రాలు రూపొందించాలని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్‌భూయాన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. వీటిని రెండు నెలల్లో ఏర్పాటు చేయాలని, దీని గురించి ప్రచారం కూడా కల్పించాలని స్పష్టం చేసింది. 1954 చట్టంలోని నిబంధనల అమలుపై పోలీసులకు అవగాహన కల్పించాలని ఆదేశించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనల కట్టడికి సంబంధించిన గతంలో పలు సూచనలు చేసిన న్యాయస్థానం ప్రకటనలు జారీచేసే ముందు కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ రూల్ 1994 ప్రకారం స్వీయ ధృవీకరణ తీసుకోవాలని ఆదేశించింది. ఆధునిక వైద్యవిధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ పతంజలి ఆయుర్వేద సంస్థపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అసత్య, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని పేర్కొంటూ ఆ సంస్థను మందలించింది. అనంతరం పతంజలి ఆయుర్వేద సంస్థ కూడా సుప్రీం కోర్టుకు క్షమాపణలు తెలియజేసింది. ఈ నేపథ్యంలో ఇటువంటి ప్రకటనల కట్టడి చర్యల్లో భాగంగా సుప్రీం తాజా ఆదేశాలు జారీ చేసింది.

# ఐపిఎల్‌లో..ముగ్గురు మొనగాళ్లు


రోహిత్ శర్మ


సునీల్ నరైన్


షేన్ వాట్సన్

## సెంచరీతో పాటు, హ్యాట్రిక్ ఈ సీజనులో ఎవరికి దక్కేనో!

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, 18వ సీజన్ ఉత్కంఠ భరితంగా సాగుతోంది. అయితే గత ఐపిఎల్‌లో నమోదైన పాత రికార్డులకు ప్రమాదం పొంచి ఉన్నట్లే. ప్రతి సీజన్లో ఉన్న రికార్డులు బద్దలై కొత్త రికార్డులు పుట్టుకొస్తుండటం సర్వసాధారణం. కానీ, కొన్ని అరుదైన ఫీట్లను అందుకోవడం మాత్రం అంత తేలిక కాదు. హిట్‌మ్యాన్ పేరిట అరుదైన రికార్డ్ ఈ సీజనులో ఎవరికి సాధ్యమవుతుందనేది ఆసక్తికరమవుతోంది. అదేంటంటే ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో సెంచరీతో పాటు, హ్యాట్రిక్ సాధించిన రికార్డ్. ఈ అరుదైన ఘనత కేవలం ముగ్గురు ఆటగాళ్లకే దక్కింది.

మరి ఈ ముగ్గురు మొనగాళ్ల గురించి తెలుసుకుంటే ముంబయి ఇండియన్స్ స్టార్ బ్యాటర్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఐపిఎల్‌ల్లో రెండు సెంచరీలు, ఒక హ్యాట్రిక్ సాధించాడు. 2009లో రోహిత్ డెక్కన్ ఛార్జర్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఆ సీజన్లో ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వరుసగా మూడు వికెట్లు పడగొట్టాడు. ఆఫ్ స్పిన్‌తో రెండు ఓవర్లలో వరుస బంతుల్లో అభిషేక్ నాయర్, హర్భజన్ సింగ్, డుమినీని పెవిలియన్ చేర్చాడు. ఇక రోహిత్ 2012 సీజన్‌లో తొలి ఐపిఎల్ సెంచరీ బాదాడు. 2012లో కోల్‌కతా నైట్ రైడర్‌పై శతకం నమోదు చేశాడు. 109 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆ తర్వాత 2024లో చెన్నై సూపర్ కింగ్స్‌పై మరో అద్భుతమైన సెంచరీ (105 పరుగులు) బాదాడు. కాగా ఆల్ రౌండర్ సునీల్ నరైన్ ఐపిఎల్‌లో కీలక ప్లేయర్‌గా ఎదిగాడు. సుదీర్ఘ కాలంగా కోల్‌కతా జట్టుకు ఆడుతున్నాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున హ్యాట్రిక్ సాధించాడు. డేవిడ్ హస్సీ, అజార్ మహ్మద్, గుర్కీరత్ సింగ్ మాన్‌ను ఔట్ చేశాడు. అలాగే 2024లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 56 బంతుల్లోనే 109 పరుగులు చేశాడు. ఇక ఆల్ రౌండర్ షేన్ వాట్సన్ ఐపిఎల్‌లో నాలుగు సెంచరీలు, ఒక హ్యాట్రిక్ సాధించాడు. 2014 ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున సన్ రైజర్స్ హైదరాబాద్‌పై హ్యాట్రిక్ తీశాడు. శిఖర్ ధావన్, మోయిసెస్ హెన్రిక్స్, కరణ్ శర్మను వరుసగా ఔట్ చేశాడు.

ఇక 2013లో రాజస్థాన్ తరఫున చెన్నైపై తన తొలి సెంచరీ (101) కొట్టాడు. ఆ తర్వాత కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో 104 పరుగులు చేశాడు. మరో రెండు సెంచరీలు వరుసగా 2015, 2018 సీజన్లలో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల తరఫున సాధించాడు. మరి ఈ 18వ ఐపీఎల్ సీజనులో సెంచరీతో పాటు, హ్యాట్రిక్ ఎవరైనా సాధిస్తారా లేదా అనేది వేచి చూడాలి.

### ఆసియా కప్ క్వాలిఫయింగ్‌లో..
## బంగ్లాదేశ్‌తో భారత్ డ్రా



**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2027 క్వాలిఫయింగ్ టోర్నమెంట్ మూడో రౌండ్‌ను భారత జట్టు డ్రాతో ప్రారంభించింది. షిల్లాంగ్‌లో బంగ్లాదేశ్ జట్టుతో జరిగిన మ్యాచ్‌ను భారత్ 0-0తో డ్రాగా ముగించింది. నిర్ణీత 90 నిమిషాల్లో రెండు జట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి. తొలి అర్ధభాగంలో బంగ్లాదేశ్ దూకుడు ప్రదర్శించగా, రెండో అర్ధభాగంలో భారత్ జోరు కనబరిచింది. రెండు జట్లు గోల్స్ అవకాశాలు సృష్టించుకున్నా వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యాయి. 68వ నిమిషంలో శుభాష్ బోస్, 81వ నిమిషంలో భారత కెప్టెన్ సునీల్ ఛెత్రి బంగ్లాదేశ్ గోల్‌పోస్ట్ లక్ష్యంగా కొట్టిన షాట్లు బయటకు వెళ్లాయి. గ్రూప్ సి లో భారత్‌తో పాటు, బంగ్లాదేశ్, హాంకాంగ్, సింగపూర్ జట్లున్నాయి. భారత్ తమ తదుపరి మ్యాచ్‌ను జూన్ 10న సింగపూర్‌తో ఆడుతుంది. కాగా గ్రూప్ సి లో అగ్రస్థానంలో నిలిచిన జట్టు 2027 ఆసియా కప్ టోర్నీకి అర్హత సాధిస్తుంది.

# టి20లో పాక్‌కు ఘోర పరాభవం
## 1-4 తేడాతో సిరీస్ న్యూజిలాండ్ కైవసం



**న్యూఢిల్లీ:** టీ20 సిరీస్ కోసం న్యూజిలాండ్‌లో అడుగుపెట్టిన పాకిస్థాన్ జట్టుకు ఘోర పరాభావం మిగిలింది. స్టార్ బ్యాటర్లు మహమ్మద్ రిజ్వాన్, బాబర్ అజామ్ లేకుండా సిరీస్ ఆడిన పాకిస్థాన్‌కు మరోసారి ఘోర పరాభవం తప్పలేదు. ఐదు టి20 మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1 తేడాతో న్యూజిలాండ్ కైవసం చేసుకుంది. సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌లో బుధవారం చివరిదైన ఐదో టి20లో పాకిస్థాన్‌పై న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి రెండు టి20 మ్యాచ్‌ల్లో కివీస్ గెలవగా, మూడో టి20లో పాకిస్థాన్ గెలిచింది. నాలుగు, ఐదు టి20ల్లో న్యూజిలాండ్ గెలిచి సిరీస్‌ను దిగ్విజయంగా ముగించింది. ఈ ఐదో టి20లో పాకిస్థాన్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఘోరంగా విఫలమైంది. మొదట బ్యాటింగ్ చేసిన పాక్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలలో 9 వికెట్ల నష్టానికి కేవలం 128 పరుగులు చేసింది. కెప్టెన్ సల్మాన్ అఘా ఒక్కడే 51 పరుగులు చేసి రాణించాడు. షాదాబ్ ఖాన్ 28 పరుగులు చేసి పర్వాలేదనిపించగా, మిగిలిన వారు పేలవ ప్రదర్శనతో విఫలమయ్యారు. ఒక దశలో 52 పరుగులకే పాకిస్థాన్ సగం జట్టుకు కోల్పోయింది. సల్మాన్ బ్యాటింగ్‌తో పాక్ ఆ మాత్రం స్కోర్ అయినా చేయగలిగింది. ఇక 129 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ ఆడుతూ పాడుతూ ఛేజ్ చేసింది. పాక్ బౌలర్లను చితక్కొడుతూ కేవలం 10 ఓవర్లలోనే టార్గెట్ ఛేజ్ చేసింది. ఈ సీరీస్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ 38 బంతుల్లోనే 97 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లతో పాటు, ఏకంగా 10 సిక్సర్లు ఉన్నాయి. ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో షాదాబ్ ఖాన్ బౌలింగ్ లో నాలుగు సిక్సర్లు కొట్టి మ్యాచ్ ను ఫినిష్ చేశాడు. సీఫెర్ట్‌తో పాటు, అలెన్ (27) కూడా రాణించడంతో పాకిస్థాన్ పవర్ ప్లే లో 92 పరుగులు రాబట్టుకుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ 5 వికెట్లు తీసిన నీషంకు, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ టిమ్ సీఫెర్ట్ గెలుచుకున్నారు.



# ఐపిఎల్‌లో ముగిసిన తొలి రౌండ్
## అగ్రస్థానంలో సన్‌రైజర్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ఐపీఎల్ లీగ్ (ఐపిఎల్)-2025 అట్టహాసంగా మొదలైంది. ఇప్పటి వరకు గ్రూప్ దశలో అన్ని జట్లు ఒక్కో మ్యాచ్ ఆడాయి. 18వ సీజన్ ఈ నెల 22న డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌తో మొదలైంది. తొలి రౌండ్‌లో చివరి మ్యాచ్ ఈ నెల 25న గుజరాత్ టైటాన్స్‌కు పంజాబ్ కింగ్స్‌కు మధ్య జరిగింది. ఆర్‌సీబీ, పంజాబ్ కింగ్స్ 18వ ఎడిషన్‌ను గొప్పగా ప్రారంభించాయి. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ ఐపిఎల్ చరిత్రలో రెండో అత్యధిక స్కోర్ చేసింది. రాజస్థాన్ రాయల్స్‌పై 286 పరుగులు చేసి అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. రన్ రేట్ ఆధారంగా ప్రస్తుతం పాయింట్ల పట్టికలో పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని సన్‌రైజర్స్ టాప్ ప్లేస్‌లో నిలిచింది. అలాగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు సొంత మైదానంలోనే ఓడించింది. కోల్‌కతా 8 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ఆ తర్వాత బెంగుళూరు 16.2 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో మ్యాచ్‌ను గెలిచింది. రన్‌రేట్ ఆధారంగా పాయింట్ల పట్టికలో బెంగుళూరు రెండో స్థానంలో ఉంది. ఇక ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను పంజాబ్ కింగ్స్ 11 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. ఇది ఐపిఎల్‌లో పంజాబ్‌కు రెండో అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఆ తర్వాత గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 232 పరుగులు మాత్రమే చేసింది. దీంతో పాయింట్ల పట్టికలో పంజాబ్ మూడో స్థానంలో ఉంది. ఇక ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించింది. ఐపిఎల్‌లో వరుసగా ఆరుసార్లు విజేతగా నిలిచిన ముంబయి ఈ మ్యాచ్‌లో ముంబయి ఓటమి చెందడంతో పాయింట్ల పట్టికలో చెన్నై నాలుగో స్థానానికిచేరింది. కాగా లక్నో సూపర్ జెయింట్స్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ వికెట్ తేడాతో ఓడించింది. లక్నో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. ఢిల్లీ 19.3 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలిచింది. ఈ విజయంతో ఢిల్లీ పాయింట్ల ఐదోస్థానంలో నిలిచింది.

### రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
## కాంస్య పోరుకు రెజ్లర్ సునీల్



**న్యూఢిల్లీ:** ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత రెజ్లర్ సునీల్ కుమార్ కాంస్య పోరుకు అర్హత సాధించాడు. జోర్డాన్‌లోని అమ్మాన్ వేదికగా ప్రారంభమైన ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ ఈవెంట్‌లో తొలి రోజు గ్రీకో రోమన్ విభాగంలో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో భారత్ నుంచి సునీల్ కుమార్ ఒక్కడే సెమీస్ వరకూ వెళ్లగలిగాడు. 87 కిలోల విభాగంలో పోటీపడు తున్న సునీల్ మొదటి బౌట్‌లో 101తో తజకిస్థాన్ రెజ్లర్ అబ్దుల్ ఖేవ్‌ను చిత్తు చేశాడు. కానీ సెమీస్‌లో అతడు 1 3తో ఇరాన్‌కు చెందిన యాసిన్ యజ్ది చేతిలో పరాభవం పాలయ్యాడు. ఇక చైనాకు చెందిన జియాజిన్ హువాంగ్‌తో జరిగే కాంస్య పోరులో సునీల్ తలపడనున్నాడు. మిగిలినవారి విషయానికొస్తే ఉమేష్, నితిన్, ప్రేమ్ ఆరంభ బౌట్‌లోనే విఫలమయ్యారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.